తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM నిజామాబాద్ : fb.com/vaartha
PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 227 పేజీలు : 10+4 వెల : 6.50


# దార్శనికుని నేతృత్వంలో వైద్య రంగంలో విప్లవం

## 9 నూతన ప్రభుత్వ వైద్యకళాశాలలు ప్రారంభం

రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యభాగ్యాన్ని అందించే లక్ష్యంతో వైద్యవిద్యలో తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక ప్రగతిని సాధించింది. రాష్ట్రంలో భారీగా పెరిగిన మెడికల్ సీట్లలో 85శాతం సీట్లను స్థానిక విద్యార్థులకే కేటాయించడంతో నిన్నటివరకు అందని ద్రాక్షగా భావించిన వైద్యవిద్య నేడు తెలంగాణ విద్యార్థులకు అతి చేరువలోకి వచ్చింది. ఇవాళ దేశంలోకెల్లా అత్యధికంగా మెడికల్ సీట్లు కలిగిన రాష్ట్రం తెలంగాణ. గౌరవ ముఖ్యమంత్రి **శ్రీ కె. చంద్రశేఖర్ రావు** గారి సారథ్యంలో **జిల్లాకో ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కాలేజి ఏర్పాటు లక్ష్యంగా పురోగమిస్తున్నది. ఇందులో భాగంగా నేడు ఏకకాలంలో 9 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో బోధనా తరగతులను ప్రారంభించుకునే అపురూప ఘట్టాన్ని ఆవిష్కరిస్తున్నది.**




### దశాబ్ద కాలంలో నూతనంగా 21 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వం

**2024-25**
8 కొత్త కళాశాలలు
జోగులాంబ గద్వాల, నారాయణ్ పేట, ములుగు, వరంగల్-నర్సంపేట, మెదక్, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి.

**2023-24**
9 కొత్త కళాశాలలు
కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమరంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం.

**2022-23**
8 కొత్త కళాశాలలు
మంచిర్యాల, రామగుండం, జగిత్యాల, వనపర్తి, నాగర్ కర్నూలు, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి

**2017-18**
2 కొత్త కళాశాలలు
నల్గొండ, సూర్యాపేట

**2016-17**
2 కొత్త కళాశాలలు
మహబూబ్ నగర్, సిద్దిపేట

**2014**
5 కళాశాలలు
హైదరాబాద్ (2), వరంగల్, నిజామాబాద్, ఆదిలాబాద్

### దేశంలోనే అత్యధిక మెడికల్ సీట్లు : ప్రతి లక్ష మంది ప్రజలకు 22

**8** కొత్త కళాశాలలు 2024

**4** రెట్లు పెరిగిన వైద్య సీట్లు

**10,000** ప్రతి ఏడాది కొత్త డాక్టర్స్

### తెలంగాణ వైద్య విద్యలో గణనీయమైన పురోగతి

| | |
|---|---|
| 2014 | 2850 సీట్లు |
| 2023 | 8515 సీట్లు |



గౌరవనీయులైన
**శ్రీ టి.హరీష్ రావు గారు**
వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మరియు ఆర్థికశాఖా మంత్రి, తెలంగాణ ప్రభుత్వం



### ప్రారంభోత్సవం

గౌరవనీయ ముఖ్యమంత్రి వర్యులు **శ్రీ కె. చంద్రశేఖర్ రావు** గారు 15 సెప్టెంబరు 2023న 9 ప్రభుత్వ వైద్య కళాశాలలను జాతికి అంకితం చేస్తారు.

**వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ, తెలంగాణ ప్రభుత్వం.**

జారీ చేయువారు స్పెషల్ కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం.



ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన జవాన్లకు గురువారం జమ్మూలో నివాళులర్పిస్తున్న స్కూలు విద్యార్థులు

## 'ఆర్టీసీ' బిల్లుకు గవర్నర్ ఓకే

>> అడిగారు. అంతేకాకుండా వీటితో పాటు మరో 10 సిఫారసులు చేశారు. శాశ్వత ఉద్యోగులు మినహా మిగిలిన వారి విషయంలో చట్టపరంగా ఏ విధమైన చర్యలు తీసుకున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్పొరేషన్‌కు సంబంధించిన చర, స్థిరాస్తులు అలాగే కొనసాగుతాయా లేదా చెప్పాలని, అవి కొనసాగితే ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకుంటుందా అని అడిగారు. ఉద్యోగులను ప్రభుత్వంలో కలుపుకున్న తర్వాత వీరంతా కార్పొరేషన్‌లో డిప్యూటేషన్‌పై పని చేస్తారా... లేక వేరే ఏర్పాటు ఏమైనా ఉందా ఇలా పలు ప్రశ్నలను ప్రభుత్వానికి గవర్నర్ సంధించారు. వీటన్నింటిపై ప్రభుత్వం ఇచ్చిన వివరణతో సంతృప్తి చెందిన గవర్నర్ తాజాగా ఆర్టీసీ విలీన బిల్లుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీంతో 43,373 మంది కార్మికులు, ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్నారు.

# టిడిపి, జనసేన పొత్తుకు సై

>> వెళ్లాను.దేశ సమగ్రత, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మాట్లాడాను,అప్పుడు టీడీపీకి మద్దతు తెలపడానికి కూడా కారణం ఏపీ విభజన కష్టాల్లో ఉండని,చంద్రబాబు అనుభవాన్ని, శక్తి సామర్థ్యాలను నేను ఎప్పుడూ తక్కువ చేయలేదని,చంద్రబాబుతో గత ఎన్నికల సమయంలోనే నేను విభేదించింది కేవలం ప్రత్యేక హోదా విషయంలోనే.పాలసీ పరమైన విభేదాలతోనే విడిపోయామన్నారు. చంద్రబాబు వ్యక్తిగతాన్ని నను ఏనాడూ విమర్శించలేదని,ఒక బ్యాంక్ లో క్రెడిట్‌లో సిబ్బంది చేసిన తప్పుకు చైర్మన్‌ను కారణం చేస్తామని ప్రశ్నించారు.ఇలా అకారణంగా అరెస్టులు చేస్తే ఏ సీఎం కూడా ఫైళ్లపై సంతకాలు చేయరు.గతంలో కొన్ని రాష్ట్రాల్లో పాలసీ అమలు చేసారు. వాటిని మన రాష్ట్రంలోనూ ప్రాతిపదికనే అమలు చేసారు.తప్పులు జరిగితే సందర్భంలో వ్యక్తులను విచారించాలి.కోట్లాది రూపాయలు ఆదాయం వచ్చే సైబరాబాద్ నిర్మించిన వ్యక్తిని రూ.371 కోట్లు అక్రమాలు జరిగాయని అభియోగం మోపి జైల్లో పెట్టడం సమంజసం కాదన్నారు. అక్రమాలు జరిగితే ఈడీ కదా విచారించాలి.ప్రభుత్వం ఎందుకు ఇలా చేస్తోందని.ఈ కేసులు పెట్టిస్తున్న జగనే పెద్ద ఎత్తున ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని ఆరోపించారు.చంద్రబాబుతో గతంలో విభేదాలున్నది కేవలంవిధానపరంగానే.ఈ రోజు చంద్రబాబుపై అభియోగాలు మోపిన వ్యక్తి లాల్ బహదూర్ శాస్త్రిని లేక వాజ్‌పేయిలాంటి వారా అని ప్రశ్నించారు. జగన్‌పై ఈడీ అభియోగాలు మోపింది. విదేశాలకు పోవాలంటే కోర్టు అనుమతి కావాలి.జగన్ రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. అంతిమ భద్రతల గురించి ఎవరూ ప్రశ్నించకూడదా?ప్రజలకు సంబంధించి అందరితో పోరాడుతున్నా..నన్ను రాష్ట్ర సరిహద్దుల్లో ఆపేసారు.రోడ్డు మీద తిరగకుండా ఇంట్లోనే కూర్చోవాలని కండీషన్లు పెడుతున్నారని,అధికారులు కూడా ఆలోచించుకోవాలని పవన్ సూచించారు.వైసీపీ పాలన భరించలేకే వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వనని2021లో చెప్పా.వైసీపీ ప్రభుత్వం పరిపాలన సరిగా చేస్తే బాలకృష్ణ,లోకేష్‌ల మధ్య ఇలా నిలబడాల్సిన పనిలేదన్నారు.నేను ఇలా నిలబడేలా వైసీపీయే పరిస్థితులను క్రియేట్ చేసిందన్నారు.వివేకానందరెడ్డి హత్య జరిగితే అనికన వేళ్ళూ సీఎం ఇంటివైపే చూపించాయి,కానీ ఒక్కర్ని కూడా అరెస్టు చేయలేదు.వైసీపీ నేతలు అరాచకాలు, హత్యలు చేస్తుంటూ కేసులు పెట్టడంలేదు.ముంద్రా పోర్టులో రూ.21 వేల కోట్లు విలువైన 3 వేల కేజీల హెరాయిన్ దొరికితే దాని మూలాలు విజయవాడలోని ఈసీ ట్రేడింగ్ కంపెనీలో ఉన్నాయని తేలితే ఇక్కర్ని కూడా పట్టుకోలేదన్నారు.ఆ కేసును సాక్షి మీడియా ఎందుకు బయటకు తీసుకురావడంలేదు.అందరూ పొలిటికల్ గేమ్ ఆడితే రాష్ట్రం నాశనమైపోతుంది.అరాచకం ప్రబలుతుందన్నారు.వైసీపీ వాళ్ళు బూతులు తిడితే మావాళ్లు బయటకు వచ్చి నిరసన తెలిపితే మావాళ్లపై హత్యాయత్నం కేసులు పెట్టారన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఫైల్స్‌పై చంద్రబాబు సంతకం ఉందా?రుజువు చేసారా?అధికారులను ఎందుకు బాధ్యులను చేయలేదు? ఇది ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపేనని పవన్ విమర్శించారు.

**నేను ఈరోజు నిర్ణయం తీసుకున్నా...జనసేన,టీడీపీ వచ్చే ఎన్నికల్లో కలిసే వెళ్తాయి:**
ఈరోజు నేను నిర్ణయం తీసుకున్నాను.వచ్చే ఎన్నికల్లో జనసేన,టీడీపీ కలిసే పోటీచేస్తాయని,ఇది మా భవిష్యత్తు సంబంధించిన విషయం కాదని, రాష్ట్ర భవిష్యత్తు సంబంధించిన అంశమని జనసేనాని పవన్‌కల్యాణ్ ప్రకటించారు. బిల్‌గేట్స్ ,క్లింటన్ లాంటి వారు రాష్ట్రానికి తీసుకువచ్చి చంద్రబాబు అభివృద్ధి చేసారని,చంద్రబాబు నేరస్థుడు కాదని, జగనే ఆర్థిక నేరగాడని, కోనసీమ ప్రాంతానికి రెండువేల మంది క్రిమినల్స్‌ను పంపించారన్నారు.వైసీపీకి మద్దతుగా ఉండే క్రిమినల్స్‌ను కూడా హెచ్చరిస్తున్నా.మాగురించి చేరే ఆలోచన చేస్తే నాజీ ఆర్మీని యూదులు వెంటాడి ఏవిధంగా బోనులోకి లాక్కొచ్చారో వైసీపీ అరాచకాలకు మద్దతు తెలపేవారిని కూడా అలాగే లాక్కొస్తాం.రాయి వేసేటప్పుడు మీరు ఆలోచించుకోండి.ఏ ఒక్కరిని వదలం. జగన్ సొంత చెల్లెని,తల్లిని బయటకు పంపించారు.బాబాయ్‌ని చంపిన వ్యక్తిని వెనకేసుకు వచ్చారు. జగన్‌ను అధికారులు నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్టు ఉంటుందన్నారు.అడ్డగోలుగా పోలీసులు మాట్లాడితే మేము కూడా మాట్లాడాల్సి వస్తుందన్నారు. జగన్ నీకు ఇక ఆరునెలలే..జగన్ మద్దతుదారులు కూడా ఆలోచించుకోవాలి.నన్ను,చంద్రబాబు ఎంత ఆపినా మీకు ఇక ఆరునెలలే సమయం.మీకు యుద్ధమే కావాలంటే యుద్ధమే ఇస్తాం..సివిల్‌వార్ తప్పదు.జగన్‌ను నమ్ముకున్న వైసీపీ నేతలు ఆలోచించుకోవాలి.మా మద్దతు జగన్‌కు ఇవ్వాలా?వద్దా? ఆలోచించుకోవాలి.ఏ ఒక్కరిని వదలం.ఇసుక, మైనింగ్ బెల్టుషాపులతో సహ బయటకు తీసుకొస్తాం. జగన్ కనుక అద్భుతంగా పాలిస్తే హ్యాట్సాఫ్ చెప్పేవాడిని,కానీ ఆయన ప్రజాకంటక పాలిస్తున్నాడన్నారు.మాకు బీజేపీ సంపూర్ణ మద్దతుఉంది.చంద్రబాబు ఆరోగ్యం గురించి అడిగానని,మీకు ఈ పరిస్థితి రావడం బాధగా ఉందని,వ్యక్తిగతంగా నాకు మీతో ఏమీలేదని చంద్రబాబుతో నేరుగా చెప్పానన్నారు.అధికారులను కూడా చంద్రబాబు ఆరోగ్యం గురించి అడిగానన్నారు.రేపటినుండి జనసేన.టీడీపీ ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్తాయని,లోకేష్,బాలకృష్ణలు కూడా వారి కమిటీలను ఏర్పాటు చేస్తారని,కలిసి పోటీ చేసే అంశాన్ని బీజేపీకి తెలియజేస్తామన్నారు.

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:14/09/23

DAY - SINGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 593124
2nd Prize Rs.7000/- 86710
3rd Prize Rs.3500/-
21642 43405 43764 56645 66253
75907 77021 80040 88580 93693
4th Prize Rs.200/-
0082 0423 0623 1925 2611 4537 4794
5731 6218 9847
5th Prize Rs.100/-
0936 1429 1556 4910 7143 8563 9279
9299 9798 9857
6th Prize Rs.50/-
0035 1348 2446 3660 5163 6729 8581
0079 1379 2564 3679 5274 6894 8848
0179 1415 2683 4009 5295 6981 9360
0249 1562 2688 4063 5376 6995 9382
0300 1677 2728 4099 5459 7063 9394
0380 1704 2734 4460 5724 7067 9649
0518 1780 2933 4593 6086 7204 9655
0539 1791 2935 4643 6099 7662 9827
0568 1904 2981 4760 6142 7969 9837
0690 1956 3010 4808 6214 8057 9842
0742 1995 3325 4873 6330 8135
0879 2022 3390 4989 6353 8330
1204 2073 3435 5018 6502 8479
1231 2188 3485 5084 6675 8484
1347 2321 3584 5136 6695 8566

DAY - KUIL SERIES Dr No:204
1st Prize Rs.100000/- 774705
2nd Prize Rs.7000/- 96501
3rd Prize Rs.3500/-
00289 19100 38109 40647 43231
51961 66225 68619 83112 98347
4th Prize Rs.200/-
2143 2884 3359 3785 6936 7584 7968
8434 9629 9872
5th Prize Rs.100/-
0350 0612 2259 2842 3747 5848 6797
7382 7505 8967
6th Prize Rs.50/-
0051 1387 2886 4582 6143 7847 8734
0183 1476 3025 4634 6145 7867 8960
0224 1636 3105 4803 6178 8019 9328
0326 1834 3376 5086 6641 8032 9373
0434 1890 3770 5123 6832 8149 9379
0668 1980 3808 5370 7005 8179 9498
0697 2079 3842 5445 7062 8209 9663
0716 2174 3941 5511 7111 8266 9666
0728 2236 4106 5664 7151 8327 9728
0950 2249 4134 5682 7157 8493 9822
1218 2340 4136 5769 7456 8494
1254 2642 4224 5814 7608 8576
1273 2673 4331 5864 7635 8636
1326 2680 4504 6074 7673 8638
1348 2728 4505 6119 7731 8704

## ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:14/09/23

DAY - ROSA SERIES Dr No:204
1st Prize Rs.100000/- 818480
2nd Prize Rs.7000/- 06813
3rd Prize Rs.3500/-
00677 18428 22026 28572 50828
72653 90441 91610 99430 99619
4th Prize Rs.200/-
0446 0694 0714 3689 6143 6443 6693
7137 9094 9744
5th Prize Rs.100/-
0554 1617 2273 3468 4022 4592 6642
7864 8078 8427
6th Prize Rs.50/-
0073 1155 2805 4424 5648 7422 8873
0158 1343 2843 4723 5803 7431 8924
0195 1571 2859 4803 5947 7563 8929
0231 1574 3233 4825 5997 7613 9029
0305 1575 3240 5012 6045 7801 9105
0353 1641 3288 5082 6288 7920 9256
0382 1903 3339 5089 6323 8035 9320
0456 2086 3382 5110 6439 8114 9373
0521 2150 3703 5158 6578 8294 9543
0572 2229 3824 5284 6591 8344 9645
0593 2565 3920 5292 6682 8470
0740 2599 3979 5452 6907 8614
0748 2635 4119 5481 6958 8643
0857 2783 4277 5487 6968 8697
0962 2803 4289 5565 7342 8710

DAY - DEAR SERIES Dr No:204
1st Prize Rs.100000/- 435616
2nd Prize Rs.7000/- 68105
3rd Prize Rs.3500/-
13283 20263 24225 34486 59412
61871 76830 78857 92476 99755
4th Prize Rs.200/-
1025 3271 3483 4402 5197 5450 718
7663 8026 8103
5th Prize Rs.100/-
1205 2440 2997 4073 6041 7759 824
9030 9715 9794
6th Prize Rs.50/-
0058 1475 3289 4133 5568 6955 867
0162 1581 3306 4266 5588 7070 871
0166 1590 3386 4374 5653 7074 898
0174 1650 3396 4417 5872 7083 933
0202 1699 3424 4419 5889 7135 939
0611 2111 3428 4450 5946 7292 943
0825 2264 3538 4613 5954 7566 943
0938 2267 3576 4913 6139 7607 957
0954 2472 3593 4925 6422 7622 967
1190 2477 3647 4955 6432 7835 973
1223 2544 3684 5075 6481 7941
1353 2900 3791 5106 6504 8086
1411 2932 3802 5536 6595 8268
1450 2999 4018 5540 6845 8552
1455 3219 4026 5541 6871 8627

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:14/09/23

DAY - THANGAM SERIES Dr No:204
1st Prize Rs.100000/- 384852
2nd Prize Rs.7000/- 18058
3rd Prize Rs.3500/-
10771 18143 23750 28748 31752
48751 57996 68558 83345 94638
4th Prize Rs.200/-
0400 1476 3075 3772 4380 4419 5137
6199 6853 7530
5th Prize Rs.100/-
0722 1566 1844 4797 4950 5482 6679
6995 8154 9120
6th Prize Rs.50/-
0036 1318 2709 4731 5258 7556 8836
0133 1390 2725 4817 5532 7657 9011
0247 1405 2873 4844 5643 7808 9113
0345 1477 2985 4855 5998 7859 9186
0359 1707 3054 4857 6016 7889 9207
0387 1765 3230 4878 6047 7893 9547
0484 1966 3471 4929 6169 7947 9640
0785 2024 3486 4999 6184 8197 9836
0924 2134 3646 5002 6312 8293 9914
1005 2169 3790 5013 6383 8376 9917
1065 2171 3901 5114 6750 8497
1090 2260 4013 5182 6864 8607
1113 2322 4196 5234 7047 8620
1269 2669 4466 5249 7318 8746
1299 2688 4476 5253 7507 8781

DAY - VAIRAM SERIES Dr No:63
1st Prize Rs.50000/- 948631
2nd Prize Rs.7000/- 40929
3rd Prize Rs.3500/-
04140 04216 31196 34994 36984
59793 69528 70180 75998 99017
4th Prize Rs.200/-
0295 1116 1382 1526 1836 2103 3920
4908 6258 9073
5th Prize Rs.100/-
1020 1481 1905 3447 6118 6302 6661
6942 7786 9363
6th Prize Rs.50/-
0329 1493 3255 4360 6265 7888 9293
0368 1653 3425 4708 6399 8130 9352
0449 1805 3437 4832 6703 8200 9494
0643 1831 3525 5125 6799 8342 9525
0797 2056 3580 5150 6923 8419 9643
0846 2374 3608 5192 6998 8439 9720
0847 2469 3671 5245 7168 8482 9904
0964 2473 3686 5512 7263 8620 9922
1125 2497 3831 5519 7360 8630 9941
1154 2584 3918 5626 7366 8691 9983
1202 2673 3956 5651 7384 8726
1206 2995 3999 5863 7465 9003
1214 3008 4029 5976 7809 9117
1451 3098 4218 5981 7838 9143
1489 3237 4240 6167 7867 9204

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:14/09/23

DAY - NALLANERAM SERIES Dr No:204
1st Prize Rs.50000/- 673137
2nd Prize Rs.7000/- 17533
3rd Prize Rs.3500/-
01281 18343 35929 45722 49940
62452 71241 76650 80375 88907
4th Prize Rs.200/-
3520 3746 4023 4708 5062 5132 6495
8067 8747 9924
5th Prize Rs.100/-
0010 2270 2833 3016 3262 5496 6674
7126 8090 8478
6th Prize Rs.50/-
0195 1048 2178 4287 5825 7280 8911
0249 1311 2195 4411 5902 7319 8922
0370 1355 2465 4477 5997 7328 8929
0387 1609 2469 4767 6088 7487 9243
0413 1683 2748 4860 6242 7536 9314
0531 1723 2893 4924 6261 7544 9482
0573 1903 3153 4972 6284 7737 9644
0596 1968 3201 4994 6416 7830 9867
0690 1995 3364 5026 6694 7904 9941
0777 2032 3484 5060 6730 7968 9969
0859 2035 3536 5112 6849 8102
0883 2067 3584 5201 7025 8209
0988 2076 3824 5368 7077 8406
0989 2082 4121 5424 7112 8521
1017 2126 4216 5632 7187 8799

DAY - MANI SERIES Dr No:63
1st Prize Rs.50000/- 315974
2nd Prize Rs.7000/- 21990
3rd Prize Rs.3500/-
02848 03442 07523 24795 29657
34837 57697 60301 84714 97556
4th Prize Rs.200/-
0057 0309 1286 2663 3242 4685 6632
8257 8927 9470
5th Prize Rs.100/-
0120 0519 0624 1675 2847 4893 6290
7121 7271 9785
6th Prize Rs.50/-
0209 1442 3355 4537 5935 7327 9112
0250 1456 3411 4545 6072 7638 9280
0291 1467 3485 4547 6297 7652 9292
0343 1554 3649 4554 6373 7733 9465
0482 1772 3654 4580 6507 7821 9619
0573 1801 3691 4674 6521 7940 9682
0735 2002 3731 4850 6586 8109 9712
0816 2119 4011 5097 6668 8224 9735
0841 2143 4025 5312 6690 8245 9782
0988 2145 4219 5428 6694 8287 9897
1080 2367 4342 5589 6696 8347
1108 2515 4377 5735 6804 8730
1157 2535 4455 5770 7076 8753
1207 2953 4480 5775 7238 8867
1403 2973 4525 5918 7274 8979

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:14/09/23

DAY - KUMARAN SERIES Dr No:204
1st Prize Rs.50000/- 432522
2nd Prize Rs.7000/- 28700
3rd Prize Rs.3500/-
02120 06192 15429 16481 19541
56007 70622 75857 77526 83825
4th Prize Rs.200/-
1169 2874 5627 5805 6098 6811 7016
7184 7796 8843
5th Prize Rs.100/-
0925 1578 1982 2118 6086 6772 7191
8621 8673 9119
6th Prize Rs.50/-
0103 2358 4625 5917 6953 8027 9281
0186 2689 4962 5933 6954 8039 9297
0295 2775 5044 5961 7144 8162 9318
0485 2926 5090 5983 7207 8289 9470
0695 3082 5130 6033 7308 8416 9501
0805 3237 5145 6178 7332 8419 9768
1176 3274 5244 6198 7401 8576 9843
1408 3311 5387 6276 7417 8617 9881
1564 3500 5515 6297 7501 8707 9893
1716 3684 5712 6393 7520 8759 9939
1750 3771 5722 6521 7578 8845
1995 3895 5750 6529 7704 8866
2015 4343 5810 6625 7779 9056
2126 4347 5825 6742 7859 9134
2294 4473 5904 6791 7958 9255

DAY - VISHNU SERIES Dr No:204
1st Prize Rs.50000/- 234546
2nd Prize Rs.7000/- 42911
3rd Prize Rs.3500/-
25223 48538 51415 57283 59965
76115 84486 85011 90557 90569
4th Prize Rs.200/-
1432 1551 1773 3192 4315 5469 7531
8328 9219 9866
5th Prize Rs.100/-
0506 1133 1292 1426 1496 2489 3100
4020 7269 8275
6th Prize Rs.50/-
0044 1250 2841 4225 5763 7048 9114
0050 1281 2882 4243 5988 7341 9154
0400 1306 3058 4366 5989 7523 9505
0418 1371 3059 4640 6006 7618 9507
0600 1376 3296 4641 6097 7761 9777
0664 1437 3307 4672 6219 7777 9805
0776 1825 3384 4782 6223 7839 9882
0822 2209 3406 4872 6368 7872 9928
0892 2258 3458 4950 6411 7914 9929
0897 2487 3712 5034 6572 7951 9968
0925 2622 3730 5095 6605 8472
1049 2629 3804 5275 6646 8582
1054 2630 3860 5335 6728 8672
1209 2752 3862 5373 6858 8765
1246 2822 4048 5606 7036 8782

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:14/09/23

SWARNALAXMI SERIES Dr No:204
1st Prize Rs.50000/- 638245
2nd Prize Rs.7000/- 62344
3rd Prize Rs.3500/-
16747 27600 38438 49205 51113
51619 62813 73479 84645 95573
4th Prize Rs.200/-
0116 0214 1304 2638 2990 4274 6248
8699 9042 9735
5th Prize Rs.100/-
2463 3184 3195 4794 4816 5093 6199
6863 8425 8655
6th Prize Rs.50/-
0001 1611 2867 4022 5911 7055 8651
0122 1710 2997 4256 5940 7090 8673
0172 1779 3174 4298 5985 7228 9496
0302 1974 3209 4324 6200 7239 9581
0478 2008 3257 4368 6309 7454 9700
0607 2275 3283 4383 6362 7512 9714
0734 2351 3341 4470 6380 7558 9724
0757 2397 3429 4508 6472 7610 9888
0788 2434 3477 4823 6481 7648 9906
0846 2451 3513 4904 6640 7826 9916
0964 2478 3515 5105 6672 7836
0971 2593 3624 5106 6808 8033
1013 2623 3872 5253 6890 8153
1494 2636 3896 5574 6959 8223
1556 2692 3976 5705 7044 8366

DAY - LION SERIES Dr No:63
1st Prize Rs.50000/- 948810
2nd Prize Rs.7000/- 94102
3rd Prize Rs.3500/-
15111 26464 37189 37656 48254
49171 59673 61877 72520 83474
4th Prize Rs.200/-
0122 1836 5048 5378 5525 6412 7149
7433 7635 9430
5th Prize Rs.100/-
2978 3238 3905 4477 5393 6004 6932
7507 8296 8528
6th Prize Rs.50/-
0013 1998 3493 4458 5728 7329 8988
0160 2024 3622 4540 5939 7496 8994
0165 2075 3681 4544 5952 7517 9190
0406 2182 3727 4718 6319 7612 9566
0414 2409 3731 4963 6445 7809 9683
0596 2597 3786 4970 6497 7985 9723
0714 2820 3916 5144 6508 8142 9752
0719 2821 3958 5192 6556 8156 9764
0869 2832 4001 5207 6574 8176 9777
1213 2898 4016 5260 6600 8334 9845
1287 3080 4198 5270 6966 8599
1426 3186 4205 5297 6996 8614
1427 3341 4211 5334 7281 8660
1518 3422 4304 5349 7289 8668
1834 3451 4449 5521 7309 8960

# ధర్మ నిర్మూలనే ఇండియా కూటమి లక్ష్యమా?

>> నడిపించాలనే విధానం, వ్యూహాన్ని వారునిర్ణయించుకున్నారని ఆయన అన్నారు. అంతేకాకుండా ఒక తెరవెనుక అజెండాను కూడా నిర్ణయించుకున్నారని, భారత దేశ సంస్కృతిపై దాడిచేయడమే ఆ వ్యూహమని ఆయన అన్నారు. భారతీయుల విశ్వాసంపై దాడిచేయాలని వేలాదిసంవత్సరాలుగా దేశాన్ని ఏకంచేసిన ఆఇలోచనలు, విలువలు సాంప్రదాయాలను అంతంచేయాలనే వారునిర్ణయించుకున్నట్లుగా ఉందని ప్రధాని ఆరోపించారు. అహల్యాబాయి హోల్కర్‌కు స్ఫూర్తినిచ్చిన మన సనాతన సంస్కృతి, సాంప్రదాయాలను అంతంచేయాలన్నదే ఈ అహంకార కూటమి లక్ష్యమని, ఝాన్సీరాణి లక్ష్మీబాయికి ది సనాతన బలం, బ్రిటిష్ వారిని సవాలుచేసింఇ ఈ సనాతన సంస్కృతితోనేనని అప్పుడే ఆమె తన ఝాన్సీని వదులుకోనని స్పష్టంచేసిందని గుర్తుచేసారు. మహాత్మాగాంధీ కూడా తన జీవితానికి సనాతనధర్మం అవసరమని గుర్తించారని, ఆయన జీవితమంతా రాముడినుంచేప్రేరణపొందారని ఆయన చివరి మాటలు హేరామ్ అన్నది గుర్తుంచుకోవాలన్నారు. స్వామి వివేకానంద, లోకమాన్య తిలక్‌లు కూడా సనాతన స్ఫూర్తితోనే నడిచారని, బ్రిటిష్ పాలకులు ఉరితీసిన స్వాతంత్ర్య సమరయోదులను భారత్‌మాతొడిలో మళ్లీ పుట్టాలని కోరుకుంటున్నట్లుచెప్పడానికి ఈ సనాతన సంస్కృతి సాంప్రదాయాలే కీలకమని ప్రధాని అన్నారు.సనాతన ధర్మ వ్యతిరేక శక్తులను ఏరిపారేసేందుకు మనమంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సనాతన వ్యవస్థను నిర్మూలించి దేశాన్ని వెయ్యేళ్ల క్రితంనాటి బానిసత్వంలోకి నెట్టివేసే లక్ష్యంతో ఉన్నవారిని తుదముట్టించాలని పేర్కొన్నారు. వారి వ్యూహాలు ఎక్కడా ఫలించబోవని చెప్పాలని సూచించారు. జి20 విజయంపై మాట్లాడుతూ ఈ విజయం 140 కోట్లమంది భారతీయములకు దక్కుతుందన్నారు. ఈ దేశ సమాఖ్యశక్తికి ఇది చక్కని ఉదాహరణ అన్నారు. మనదేశంలో భిన్నత్వం సాంస్కృతిక సంపదను చూసి జి20 నేతలు విస్మయం చెందారన్నారు. ఒకదేశం లేదా రాష్ట్రం అభివృద్ధిలో ముందుకుపోవాలంటే ప్రభుత్వాలు పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని, అవినీతికి అడ్డుకట్టవేయాలని చెప్పారు. అప్పట్లో మజధ్యప్రదేశ్‌ను వెనకబడిన రాష్ట్రంగా చెప్పేవారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినతర్వాత మధ్యప్రదేశ్‌ను సుదీర్ఘకాలం పాలించిన ప్రభుత్వాలు అవినీతి,నేరాలు తప్ప ఇంకేమీ ఇవ్వలేదన్నారు. ఈరాష్ట్రప్రజలను కలిసి మాట్లాడే అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ఈసందర్భంగా మోడీ కృతజ్ఞతలు చెప్పారు. 50వేల కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపనచేసామని, ఈమొత్తం కొన్ని రాష్ట్రాల బడ్జెట్‌కంటేకూడా ఎక్కువ అని మోడీ అన్నారు.

# కంపించిన టాలీవుడ్

>> నిందితుల ఫోన్లను కూడా సీజ్ చేసినట్లు వివరించారు. ఈ కేసులో మొత్తం డ్రగ్స్ బెంగుళూరు నుంచి వచ్చిందని తెలిసిందని, ఓ ప్రత్యేక ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసుకుని డ్రగ్స్ సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే కొందరు నైజేరియన్లు వీసా గడువు ముగిసినా కూడా దేశంలో ఉంటున్నారని,వారిపై నిఘా పెట్టామన్నారు. బెంగుళూరులో 18 మంది నైజేరియన్లను గుర్తించామని వెల్లడించారు. డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న వారిలో వరంగల్‌కు చెందిన వ్యక్తి ఉన్నారని గుర్తించామని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా డ్రగ్స్ విక్రయాలు జరుపుతున్నారని, ఇదే కేసులో మాజీ ఎంపీ కుమారుడు దేవరకొండ సురేష్‌రావును అరెస్ట్ చేశామని ఆయన వివరించారు. మాదాపూర్ డ్రగ్స్ కేసు విచారణలో హీరో నవదీప్ కూడా డ్రగ్స్ వాడుతున్నట్లు గుర్తించామని సీవీ ఆనంద్ వెల్లడించారు. నవదీప్ పరారీలో ఉన్నారని, నవదీప్ స్నేహితుడు కొల్లి రాంచంద్‌ను అదుపులోకి తీసుకున్నామని, రాంచంద్ ద్వారా నవదీప్ డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. షాడో ప్రొడ్యూసర్ రవి ఉప్పలపాటి కూడా పరారీలో ఉన్నట్లు వివరించారు. నిర్మాత అనుగు సుశాంత్‌రెడ్డి మాదాపూర్ డ్రగ్స్ కేసులో ఉన్నట్లు తేలింది. ఈ కేసులో నార్కోటిక్స్ అధికారులు సుశాంత్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. గుడి మల్కాపురం పోలీసులతో కలిసి అపరేషన్ నిర్వహించిన నార్కోటిక్స్ అధికారులు ముగ్గురు నైజేరియన్లను కూడా అదుపులోకి తీసుకున్నారు. మాదాపూర్ డ్రగ్స్ కేసులో నార్కోటిక్ విభాగం అధికారులు రూ.10లక్షల విలువైన 50 గ్రాముల ఎండిఎంఏతో పాటు 8 గ్రాముల కొకైన్,24 ఎస్టసీ పిల్స్,8 సెల్‌ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారని సీవీ ఆనంద్ తెలిపారు.

**నవదీప్ అంటే వేరే, నేను కాదు: హీరో నవదీప్ వివరణ**
డ్రగ్స్ కేసులో నవదీప్ పరారీలో ఉన్నాడనే వార్తలు ప్రచారం కావడంతో కొన్ని టీవీ ఛానళ్లు హీరో నవదీప్ డ్రగ్స్ కేసులో ఇరుకున్నారని ప్రచారం చేశాయి. దీంతో హీరో నవదీప్ మీడియాకు వివరణ ఇచ్చాడు. తాను ఎక్కడికి వెళ్లలేదని, తన ఫోన్లు కూడా స్విచాఫ్ చేయలేదని తెలిపారు. నవదీప్ అంటే తానొక్కడినే కాదని, వేరే నవదీప్ అయి ఉంటాడని ఈ మేరకు ట్విట్టర్ వేదిక ద్వారా స్పందించారు. పోలీసులు హీరో నవదీప్ అని ఎక్కడా చెప్పలేదని, మీడియా అత్యుత్సాహంతో తనను ఇరికించే ప్రయత్నం చేస్తోందన్నారు. తన పేరును బద్నాం చేయొద్దని నవదీప్ కోరారు.



గురువారం ముంబయి ఎయిర్‌పోర్టులో రెండుముక్కలైన ప్రైవేటు విమానం

# ముంబయి ఎయిర్‌పోర్టులో కూలిన ప్రైవేటు విమానం

### తీవ్ర గాయాలతో ఎనిమిది మంది ఆసుపత్రిలో చేరిక

**ముంబయి, సెప్టెంబరు 14:** భారీ వర్షంకురుస్తుండటంతో ల్యాండింగ్ అవుతున్న ఒక ప్రైవేటు విమానం రన్‌వేపైకి వస్తూనే స్కిడ్ అయి కుప్పకూలింది. గురువారం సాయంత్రం జరిగిన ఈప్రమాదంలో విమానంలో ఉన్న ఎనిమిది మంది తీవ్రంగా గాయపడటంతో వారందరినీ ఆసుపత్రికి తరలించినట్లు బిఎంసి అధికారులు తెలిపారు. క్రూసిబ్బందిముగ్గురుతోపాటు ఐదుగురుప్రయాణీకులు విమానంలో ఉన్నారు. పైలట్, కోపైలట్, ఫ్లైట్ అటెండెంట్లు సిబ్బందిగా వచ్చారు. అయితే ఇప్పటివరకూ ఎలాంటి ప్రాణనష్టంజరగలేదని తెలుస్తోంది. గాయాల తీవ్రత ఏస్థాయిలో ఉందన్నది తెలియాల్సి ఉంది. ముందు ఎయిర్‌పోర్టు రన్‌వేపై విమానశకలాలను తొలగించి రన్‌వేను క్లియర్‌చేసారు. తర్వాత సేఫ్టీ తనిఖీలు కూడాచేసినట్లు డిజిసిఎ వెల్లడించింది. రన్‌వేను పాక్షికంగా మూసివేసారు. ఐదు విస్తారా ఎయిర్‌లైన్స్ విమానాలు రూటు మార్చారు.వారణాసినుంచి ఒకటి, బ్యాంకాంక్‌నుంచి వచ్చేది ఒకటి అయితే ఢిల్లీ,కోచి, డెహ్రాడూన్‌లనుంచి వచ్చే విమానసర్వీసులను ఇతర ఎయిర్‌పోర్టులకు బదలాయించారు. వీటిలో రెండింటిని హైదరాబాద్, మూడు విమానసర్వీసులను గోవాకు బదలిచేసారు. ముంబయి ఎయిర్‌పోర్టు 27వ రన్‌వేలో వర్షం కారణంగానే ల్యాండింగ్‌లో నెలకొన్న లోపాల కారణంగా ఈప్రమాదంజరిగిందని తెలుస్తున్నారు. విశాఖపట్టణంనుంచి ముంబయి ఎయిర్‌పోర్టుకు వచ్చిందని సమాచారం.

## వినాయక చవిత సందర్భంగా 18న హైకోర్టుకు సెలవు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్14:** గణేశ్ చతుర్థి(వినాయక చవితి పండుగ) పండుగ సందర్భంగా ఈనెల 18న హైకోర్టు విధులకు సెలవు ప్రకటించింది. ఆ రోజుకు బదులుగా 19న హైకోర్టు పనిచేయనుంది. 18న హైకోర్టుతో పాటు రాష్ట్రంలో అన్ని జిల్లా జడ్జీల కార్యాలయాలు, రాష్ట్ర జ్యూడిషియల్ అకాడమీ, రాష్ట్ర లీగల్ సర్వీస్ అథారిటీ, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ, మీడియేషన్ అర్బిట్రేషన్ సెంటర్‌కు కూడా సెలవు ప్రకటించారు. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ ఓ ప్రకటన విడుదల చేశారు. అదే రోజు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెలవును ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

# స్కిల్ స్కామ్‌లో చంద్రబాబే కీలకం

>> పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కేసులో అత్యంత కీలకమైన పది అంశాలు ఉన్నాయని అన్నారు. ఈ కుంభకోణంలో 371 కోట్ల రూపాయల మేర అవినీతి జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా నిధులను విడుదల చేసి పక్కదారి పట్టించారని వారు తెలిపారు. అధికారుల అభ్యంతరాలను ప్రభుత్వం పట్టించుకోలేదని, తప్పుడు పత్రాలను సృష్టించి కుంభకోణానికి పాల్పడ్డారని వివరించారు. ప్రభుత్వం రూపొందించిన ఉత్తర్వులకు అమలులో జరిగిన ఒప్పందాలకు చాలా వ్యత్యాసం ఉందని దర్యాప్తులో తేలిందని వివరించారు. అగ్రిమెంట్‌లో అత్యంత కీలకమైన జీవో నెంబరును పేర్కొనలేదని, జీవోలో ఉన్న అంశాలు అగ్రిమెంట్‌లో లేవని వారు చెప్పారు. సీమెన్స్ కంపెనీ ట్రైనింగ్ మాడ్యూల్ డిస్కౌంట్ ఇస్తామని చెప్పారని, ఎక్కడా కూడా గ్రాంట్ ఇన్ ఎయిడ్ అందిస్తామని చెప్పలేదని వారు తెలిపారు. కేబినెట్ అనుమతి లేకుండానే స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారని కార్పొరేషన్ విధి విధానాలు పాటించలేదని వారు చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో ఖజానాను గత ప్రభుత్వం దోచుకుందని వారు ఆరోపించారు. 3,300 కోట్ల రూపాయలు ఫ్రీగా సీమెన్స్ ఇస్తుందని, ప్రభుత్వం అందులో కేవలం పది శాతం నిధులు సమకూరిస్తే విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్‌ను అందుబాటులోకి తీసుకువస్తారని చెప్పారని వారు వివరించారు. అయితే దీనికి భిన్నంగా ఏపీ ఖజానా నుంచి ఏకంగా 371 కోట్ల రూపాయలు విడుదల చేసి డిజైన్ టెక్‌కు అందించారని వారు చెప్పారు. పైలట్ ప్రాజెక్ట్ అమలు చేయాలని అధికారులు సూచించినా పట్టించుకోలేదని వారు పేర్కొన్నారు. జీవో కంటే ముందే అగ్రిమెంట్‌ను రూపొందించారని. తప్పుడు పత్రాలతో అగ్రిమెంట్లు చేసుకున్నారని వారు చెప్పారు. కార్పొరేషన్ నుంచి విడుదలైన నిధులను సెల్ కంపెనీలకు బదలాయించారని, ఆ మొత్తాలు తిరిగి చంద్రబాబుకు వచ్చాయని వారు వివరించారు. ఈ వ్యవహారం మొత్తం చంద్రబాబు కనుసన్నలలో జరిగిందని, ఆయన అధికారులపై వత్తిడి తీసుకువచ్చి నిధులుమంజూరు చేయించుకున్నారని అన్నారు. కిందిస్థాయి అధికారులు ఈవిషయంలో అభ్యంతరం చెప్పినా చంద్రబాబు పట్టించుకోలేదని, సిఎం హోదాలో ఈ తతంగం కొనసాగించారని చెప్పారు.

## వారం - వర్జ్యం

15-9-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, శుక్ల పక్షం
అమావాస్య: ఉ.7.09; ఉత్తర పూర్తి
వర్జ్యం: మ.12.54-2.41
దుర్ముహూర్తం: ఉ.8.23-9.11
మరల మ.12.27-1.16
శుభ సమయం: లేదు
రాహుకాలం: ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** గృహాలంకరణకు ప్రాముఖ్యత నిస్తారు. శుభ కార్యాలకు సంబంధించిన నిర్ణయాలు అమలు పరుస్తారు.

**వృషభం:** నిష్ణాతుల నుండి సలహాలు తీసుకుంటారు. విద్యా, వైద్య రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది.

**మిథునం:** నూతన ఫైనాన్షియల్ స్కీమ్స్‌లో సభ్యత్వం తీసుకుంటారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**కర్కాటకం:** మీ భావాలను మిత్రులతో పంచుకుంటారు. భూమి, గృహ సంబంధమైన విషయాలు సానుకూలం.

**సింహం:** రహస్య వ్యూహాలు అమలు. రాజకీయ పరపతి పెంచుకుంటారు. వ్యాపార దక్షత కనబరుస్తారు.

**కన్య:** ఉన్నత స్థాయి వారి నుండి వాగ్దానాలు తీసుకుంటారు. ఖర్చులు అధికం. వాహన యోగం.

**తుల:** ప్రకటనలు లాభిస్తాయి. వ్యాపార విస్తరణకు సమాయత్తమవుతారు. వివాదాస్పదమైన అంశాలు పరిష్కారం.

**వృశ్చికం:** కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు. రాయబారాలు సాగిస్తారు.

**ధనుస్సు:** ఉన్నత విద్యావకాశాలు కలిసి వస్తాయి. ప్రయోజనం ఆశించి చేసే అన్ని పనుల్లో లబ్ధి పొందుతారు.

**మకరం:** పంచాయితీలు లాభించవు. కుటుంబంలో మితిమీరిన ఇతరుల జోక్యానికి అడ్డుకట్ట వేస్తారు.

**కుంభం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించండి.

**మీనం:** సంఘసేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. అబద్ధాలతో కాలం వెళ్లదీస్తున్న దొంగలను పట్టుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎంపీలకు విప్‌లు జారీ

>> వెంటాడుతోంది. ఉదయం 11 గంటల నుంచి సభలు వాయిదా పడేంతవరకూ కూడా సభల్లోనే ఉండాలని ప్రతిపక్షాలు తమతమ ఎంపిలకు సూచించాయి. ప్రభుత్వం ఇప్పటికే చీఫ్ ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన బిల్లును ఈసమావేశాల్లో ప్రవేశపెడుతోంది. ప్రభుత్వం రాజ్యసభలో ఆమోదించిన తర్వాత లోక్‌సభకు తీసుకురావాలనిచూస్తోంది. గత వర్షాకాల సమావేశాల్లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టింది. టిఎంసి రాజ్యసభ నేత డెరెక్ ఓబ్రెయిన్‌మాట్లాడుతూ పూర్తిస్థాయి అజెండా ఇప్పటికీ విడుదలకాలేదని ప్రభుత్వం చీప్ ట్రిక్కులుచేస్తోందని మరింతగా లావాదేవీ లున్నాయని ఆయన వాదించారు. చివరి నిమిషంలో కూడా అధికార పార్టీ ప్రభుత్వం తమకు అనుకూలంగా బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదింపచేసుకోవాలనిచూస్తోందని అన్నారు.

# మళ్లీ ఇడి నోటీసు

>> క్రమంలో ఆ 10 ఫోన్లను ఈడీ అధికారులకు అప్పగించారు. కవిత విచారణ ముగిసింది అనుకుంటున్న సమయంలో మళ్లీ విచారణకు పిలవటం బిఆర్ఎస్ పార్టీలో చర్చనీయాంశం అయింది.

**ఇది రాజకీయ కుట్ర**
కాగా నిజామాబాద్ పర్యటనలో ఉన్న ఎమ్మెల్సీ కవిత ఈ నోటీసులపై స్పందించారు. నోటీసులు తనకు అందాయని ఆమె స్పష్టం చేశారు. ఈ నోటీసులను పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఇవి కేవలం రాజకీయపరమైన కుట్రతో జారీ చేశారని అన్నారు. వీటిని ఇడీ నోటీసుల కంటే మోదీ నుంచి నోటీసు అందినట్లు చెప్పడం సరిగ్గా ఉంటుందని ఆమె వ్యాఖ్యానించారు. నోటీసును పార్టీ లీగల్ టీమ్‌కు ఇచ్చామని, వారిచ్చే సలహా మేరకు వ్యవహరిస్తానని ఆమె చెప్పారు. ఈ నోటీసుల తతంగం సుమారు ఏడాది కాలంగా సాగుతూనే ఉందని, టీవీ సీరియల్‌గా మారిందని ఆమె పేర్కొన్నారు. ఎన్నికలు దగ్గరపడ్డాయని, దీనితో మళ్లీ ఒక ఎపిసోడ్ రిలీజ్ చేశారని ఆమె అన్నారు. నోటీసులను సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదని, ఈ విచారణ ఎంతకాలం సాగుతుందో కూడా చెప్పలేమని ఆమె చెప్పారు. గతంలో కూడా 2జీ కుంభకోణం విచారణ కూడా కొన్ని సంవత్సరాలు పాటు కొనసాగించారని ఆమె అన్నారు. తెలంగాణ ప్రజలు కూడా ఈ నోటీసులను సీరియస్‌గా తీసుకోవడం లేదని కవిత వ్యాఖ్యానించారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-9-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 227 పేజీలు : 10+4 వెల : 6.50

విద్యార్థుల పడవ బోల్తా.. 14 మంది గల్లంతు 5లో
తెలంగాణలో కాంగ్రెస్ బలంగా ఉంది: కెవిపి 7లో

# కవితకు మళ్లీ ఇడి నోటీసు

## నేడు విచారణకు హాజరు కావాలని ఆదేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నిజామాబాద్, సెప్టెంబర్14:** సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. సెప్టెంబర్ 15(శుక్రవారం)న విచారణకు రావాల్సిందిగా ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ కేసులో దినేశ్ అరోరా, రామచంద్రన్ పిళ్లై, శరత్ చంద్రారెడ్డి, మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, మాగుంట రాఘవ తదితర నిందితులు ఇప్పటికే అప్రూవర్లుగా మారారు. ఈ నేపథ్యంలో ఈడీ కవితకునోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో కవిత విచారణ కీలకంగా మారనుంది. చల్లబడినట్లు కనిపించిన కేసు మళ్లీ తెరపైకి రావటం కలకలం రేపుతుంది. ఇప్పటికే కవిత ఓసారి ఈడీ విచారణకు వెళ్లి వచ్చారు. ఈ కేసులో మార్చి 16,20,21 తేదీల్లో ఢిల్లీలో కవితను విచారించిన ఈడీ... తాజాగా మరోసారి నోటీసులు జారీ చేసింది. సంచలనం సృష్టించిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత ఇప్పటికే పలుమార్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణ ఎదుర్కొన్నారు. మార్చి నెలలో ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో అధికారులు ఆమెను సుదీర్ఘంగా విచారించారు. ఆమె పాత ఫోన్లనూ పరిశీలించారు. కవిత కొన్ని నెలల్లోనే 10 ఫోన్లు మార్చారని... ఈ ఫోన్లను ధ్వంసం చేశారని ఈడీ తన చార్జ్‌షీట్‌లో పేర్కొంది. మద్యం కేసు ఆధారాలున్న ఫోన్లను ధ్వంసం చేశారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడించింది. ఈ ≫2



## సనాతన ధర్మ నిర్మూలనే ఇండియా కూటమి లక్ష్యమా?

### దేశాన్ని బానిసత్వంలోకి నెట్టేస్తున్న విపక్షాలు: ప్రధాని మోడీ

**భోపాల్, సెప్టెంబరు 14:** సనాతనధర్మాన్ని అంతమొందించాలని దేశాన్ని వెయ్యేళ్లపాటు బానిసత్వంలోకి నెట్టాలని ఇండియా కూటమి భావిస్తోందని ప్రధాని మోడీ ధ్వజమెత్తారు. ఎన్నికలకు వస్తున్న మధ్యప్రదేశ్‌లో ప్రధానమంత్రి పర్యటిస్తూ సనాతన ధర్మంపై డిఎంకె నేత ఉదయనిధి స్టాలిన్‌చేసిన వ్యాఖ్యల వివాదంపై ఆయనచేసిన మొట్టమొదటి బహిరంగప్రకటన ఇదే. అంతేకాకుండా ఈసందర్భంగా నిర్వహించిన ర్యాలీలో మోడీ మాట్లాడుతూ ఇటీవలే ఓ కూటమి ముంబయిలో సమావేశం నిర్వహించి అక్కడ కూటమిని ఎలా ≫2

# ‘ఆర్టీసీ’ బిల్లుకు గవర్నర్ ఓకే

## ఎట్టకేలకు తొలగిన ప్రతిష్టంభన



### ప్రజా రవాణా సంస్థ ఉద్యోగులు ప్రభుత్వంలో విలీనానికి ఆమోదించిన తమిళిసై

### గవర్నర్ సందేహాలకు పూర్తిగా వివరణ ఇచ్చిన ప్రభుత్వం

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ ఆర్టీసీ విలీన బిల్లుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తాజాగా ఆర్టీసీ విలీన బిల్లుకు ఆమోదం తెలిపారు. తాను చేసిన 10 సిఫారసుల విషయంలో ప్రభుత్వ స్పందనపై సంతృప్తి చెందిన గవర్నర్ ఆ బిల్లును ఆమోదిస్తూ సంతకం చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆర్టీసీ ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. కాగా ప్రజా రవాణా వ్యవస్థను పటిష్టం చేసేందుకు, ప్రస్తుతం అందిస్తున్న సేవలను మరింత విస్తృత పరచేందుకు ఆర్టీసీలో పనిచేస్తున్న వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఇటీవల మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. ఆర్టీసీ కార్మికులు గతంలో చేసిన సమ్మె డిమాండ్లలో ప్రభుత్వంలో విలీనం చేసే అంశం కూడా ఉంది. ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని మంత్రి మండలి ఈ నిర్ణయం వెలువరించింది. దీనిపై విధివిధానాలు, నిబంధనలను రూపొందించేందుకు రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన రవాణా, రోడ్లు రహదారులు, సాధారణ పరిపాలన శాఖలకు సంబంధించిన కార్యదర్శులు, కార్మిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సభ్యులుగా ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ చేసిన సిఫారసులు, నియమ నిబంధనలను ఆమోదిస్తూ తెలంగాణ సర్కార్ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ ఇటీవల జరిగిన శాసనసభ వర్షాకాల సమావేశాల్లో సంబంధిత బిల్లును ప్రవేశపెట్టింది. వాటిని గవర్నర్ ఆమోదానికై పంపించింది. అయితే బిల్లులోని కొన్ని అంశాలపై గవర్నర్ సంబంధిత అధికారుల వివరణ ≫2

# కంపించిన టాలీవుడ్

## మళ్లీ డ్రగ్స్ ప్రకంపనలు

## ‘బేబీ’ సినిమా బృందానికి నోటీసులు

### డ్రగ్స్ కేసులో నవదీప్ అరెస్టు కోసం పోలీసుల గాలింపు

### మాదాపూర్‌లో భారీగా డ్రగ్స్ స్వాధీనం, ఐదుగురు అరెస్టు

### సినిమాలో డ్రగ్స్ సీన్లపై నోటీసులు ఇస్తాం: సివి ఆనంద్



గురువారం హైదరాబాద్‌లో మీడియాతో సిపి ఆనంద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్14:** చిన్న సినిమా అయినా బాక్సాఫీస్ వద్ద బంపర్ హిట్ అందుకున్న బేబి మూవీకి కొత్త చిక్కులు ఎదురవుతున్నాయి. ఈ మూవీపై హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్‌ను ప్రోత్సహించేలా సినిమాలో సీన్లు ఉన్నాయని, డ్రగ్స్‌ను ఏ విధంగా ఉపయోగించాలనే సన్నివేశాలను చూపించారన్నారు. మాదాపూర్‌లోని ఫ్రెష్ లివింగ్ అపార్ట్‌మెంట్‌లో దాడులు నిర్వహించిన సమయంలోని కొన్ని సన్నివేశాలు ‘బేబి’ సినిమాలో యథాతథంగా పొందుపరిచారని సీపీ తెలిపారు. కాగా, సినిమా బృందానికి ఈ విషయంలో నోటీసులు ఇవ్వనున్నట్లు సీవీ ఆనంద్ చెప్పారు. అలాంటి దృశ్యాలను చిత్రీకరించొద్దని సినిమా రంగానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడించారు. ఇక ఇప్పటి నుంచి ప్రతి సినిమాపై పోలీసుల నిఘా ఉంటుందని సీపీ హెచ్చరించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సన్నివేశాలు ఉంటే ఊరుకునేది లేదు’ అని తెలిపారు. ‘బేబీ’ సినిమాలోని అభ్యంతరకర సన్నివేశాలను ప్లే చేసి మరీ సీపీ వివరించారు. బేబీ సినిమా చూసే నిందితులు పార్టీ చేసుకున్నారు. సినిమాలలో సన్నివేశాలు పెట్టి కనీసం హెచ్చరిక కూడా చేయకుండా డైరెక్ట్‌గా ప్లే చేశారు. మేము హెచ్చరించిన తర్వాత యూనిట్ ‘హెచ్చరిక’ లైన్ వేశారు. మాదాపూర్ డ్రగ్స్ కేసులో సంచలన నిజాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా ఈ డ్రగ్స్ కేసులో టాలీవుడ్‌లో ఉన్నవారు సైతం బయటకు వస్తున్నారు. తాజాగా మాదాపూర్‌లో నార్కోటిక్ టీమ్ భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. ఈ డ్రగ్స్ కేసులో ఓ హీరో, మరో సినీ నిర్మాత అడ్డంగా బుక్కయ్యారు. ఈ కేసు వివరాలను సీపీ సీవీ ఆనంద్ గురువారం మీడియాకు వెల్లడించారు. ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేయడంతో పాటు వారివద్ద నుంచిడ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నామని, ≫2



## బిజెపి, కాంగ్రెస్ ఎంపీలకు విప్‌లు జారీ

### ప్రత్యేక సమావేశాలకు విధిగా హాజరు కావాలని ఆదేశాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** పార్లమెంటుప్రత్యేక సమావేశాలకోసం అధికార బిజెపి, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు తమ తమ పార్టీలకు చెందిన ఎంపీలు విధిగా హాజరుకావాలని విప్‌లు జారీచేసాయి. లోక్‌సభ, రాజ్యసభల్లోజరిగే సమావేశాల్లో క్రమం తప్పకుండా ఐదురోజులపాటు పాల్గొనాలని విప్ జారీచేసాయి. అంతేకాకుండా ప్రవేశపెట్టిన బిల్లులపై జరిగే చర్చల్లో కూడా పాల్గొనాలని సూచించాయి. ఈనెల 18నుంచి 22వ తేదీవరకూ పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు జరుగుతున్న సంగతి తెలిసిందే. పార్లమెంటరీ వ్యవస్థ 75 యేళ్లప్రయాణంపై జరిగే చర్చలోపాల్గొనాలని బిజెపి ఎంపిలకు సూచించింది. పార్లమెంటు సమావేశాల అజెండాను ఉభయసభల లెజిస్లేజర్లు బుక్‌లెట్లు విడుదలచేసినా రహస్య అజెండా ఉందన్న అనుమానం ఇప్పటికీ ప్రతిపక్షాలను ≫2

## నేడు టెట్ పరీక్ష

### ఏర్పాట్లు పూర్తి

పేపర్-1కి 1139

పేపర్-2కి 913 పరీక్షా కేంద్రాలు

9లో

# హైదరాబాద్‌లో మరో రూ.788 కోట్ల పెట్టుబడులు

## జినోమ్ వ్యాలీలో ‘సింజీన్ సైంటిఫిక్ సొల్యూషన్స్’కు భూమిపూజ చేసిన మంత్రి కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్14:** హైదరాబాద్ జీనోమ్ వ్యాలీలో సింజీన్ సైంటిఫిక్ సొల్యూషన్స్ న్యూ క్యాంపస్‌కు ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ... బెంగుళూరుతో పోల్చితే హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అద్భుతంగా డెవలప్ చేశామని తెలిపారు. మంచి రాజకీయ నాయకుల వల్లే మంచి అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కంపెనీ విస్తరణ కోసం ఎవరి వెంట తిరగాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోనే అనుమతులు ఇస్తామని కెటిఆర్ తెలిపారు. హైదరాబాద్ లైఫ్ సైన్సెస్‌కు హబ్‌గా మారిందన్నారు. గత రెండేండ్లుగా తెలంగాణలో లైఫ్ సైన్స్ రంగంలో పెద్ద ఎత్తున పెట్టు బడులు వచ్చాయన్నారు. యూరప్‌తో పోలిస్తే ఇండియాలో లేబర్ చార్జీలు చాలా తక్కువ అని తెలిపారు. త్వరలో లైఫ్ సైన్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తామన్నారు. ఏడున్నర ఎకరాల్లో సింజీన్ సైంటిఫిక్ సొల్యూషన్స్ కంపెనీ విస్తరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కంపెనీ హైదరాబాద్‌లో రూ.788 కోట్ల పెట్టుబడులు పెడుతున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కంపెనీ ద్వారా 1000 మందికి ఉపాధి లభించనుంది. లైఫ్ సైన్సెస్ రంగాల్లో సింజీవ్ సైంటిఫిక్ సొల్యూషన్స్ ముఖ్యమైన కంపెనీ అని పేర్కొన్నారు.

బిఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరుకు చెందిన యాదవ సంఘం నాయకుడు బొమ్మన బోయిన రాజేందర్ ప్రగతి భవన్‌లో గురువారంనాడు మంత్రులు కెటిఆర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు మంత్రులు గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**జాహ్నవి మరణం కలచివేసింది, విదేశాంగ మంత్రి జైశంకర్‌కు కెటిఆర్ ట్వీట్**

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తెలుగు యువతి కందుల జాహ్నవిపై అమెరికా పోలీసులు వ్యవహరించిన తీరుపై మంత్రి కెటిఆర్ తీవ్ర స్థాయిలో ఎక్స్(ట్విట్టర్) వేదికగా మండిపడ్డారు. యుఎస్ఏలోని ఎస్సీడీకి చెందిన పోలీసు అధికారి చర్యను పూర్తిగా ఖండిస్తూ.... అతడి ప్రవర్తన బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై యుఎస్ ప్రభుత్వ అధికారులతో ఇండియన్ అంబాసిడర్ కార్యాలయం స్పందించి యువతి కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. అలాగే భారత విదేశీ వ్యవహారాల మంత్రి జై శంకర్‌కు కెటిఆర్ ట్వీట్ చేశారు. ఈవిషయంపై యుఎస్ అధికారులతో సంప్రదించి స్వతంత్ర దర్యాప్తు జరిపేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

## స్కిల్ స్కామ్‌లో చంద్రబాబే కీలకం

### సిఐడి చీఫ్ సంజయ్, ఎఏజి పొన్నవోలు



**హైదరాబాద్, సెప్టెంబరు14 (ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో నిధుల దుర్వినియోగం జరిగిందని. దీనికి సంబంధించిన అన్నిఆధారాలు సేకరించామని ఏపీ సిఐడీ చీఫ్ సంజయ్, అడ్వకేట్ జనరల్ (ఏఏజి) పొన్నవోలు సుధాకర్‌రెడ్డితో కలిసి హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో ≫2



రాజమహేంద్రవరంలో గురువారం మీడియాతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్. చిత్రంలో ఎమ్మెల్యే బాలకృష్ణ, నారా లోకేశ్ తదితరులు

# టిడిపి, జనసేన పొత్తుకు సై

## చంద్రబాబు అరెస్టును ఖండిస్తున్నా..

## వైఎస్సార్సీతో యుద్ధం తప్పదు..

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్

### చంద్రబాబుతో పవన్, బాలకృష్ణ, లోకేశ్ ములాఖత్

**రాజమహేంద్రవరం, సెప్టెంబరు 14,ప్రభాతవార్త:** ఎపిలో నాలుగున్నరేళ్ళుగా అరాచకపాలన చూస్తున్నామని, అందులో బాగంగా మాజీ సీఎం చంద్రబాబునాయుడుపై అక్రమంగా కేసులు పెట్టి, అన్యాయంగా రిమాండ్‌కు పంపారని, ఈ దుర్మార్గానికి నిరసనగానే నేను చంద్రబాబుకి సంఘీబావం ప్రకటించడానికే జనసైనాని పవన్‌కల్యాణ్ అన్నారు. రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్‌లో రిమాండ్‌లో ఉన్న టీడీపీ జాతీయ అద్యక్షులు, ఏపీ మాజీ సీఎం చంద్రబాబుతో జనసేనాని పవన్‌కల్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ములాఖత్ అనంతరం మీడియాతో పవన్‌కల్యాణ్ మాట్లాడారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు, నాకు విధానాలపరంగా భిన్నమైన ఆలోచనలు ఉండబట్టే విడిగా పోటీ చేసామని, అడ్డగోలుగా రాష్ట్ర విభజన జరగడంతో అప్పుడు ఏమీ తెచ్చుకోలేకపోయామని, రాష్ట్రానికి కాంగ్రెస్‌పార్టీ కూడా న్యాయం చచలేకపోయిందని, సగటు మనిషి వేధననే నేను గతంలో మాట్లాడానన్నారు. నా విధానాలు కొందరికి ఇబ్బంది కలగవచ్చు. దక్షిణ భారతదేశంలో నేను మొదటిగా దేశానికి బలమైన నాయకుడు కావాలని మోధీకి మద్దతు తెలపానన్నారు. నా తండ్రి అస్థికలు గంగానదిలో కలిపే సమయంలో ముంబైలో బాంబు దాడి జరిగిందని, తర్వాత పార్లమెంటు భవనంపైనా బాంబు దాడి జరిగిందని, అందుకే బలమైన నాయకుడు కావాలని మోధీకి మద్దతు తెలిపానని పవన్ వివరించారు. నేను మోధీకి మద్దతు తెలిపితే కొందరు నన్ను తిట్టారు. ఆనాటి నుండి ఈనాటి వరకు మోదీ పిలిస్తేనే ఆయన వద్దకు ≫2



# బిఆర్ఎస్‌లో చల్లారని అసమ్మతి

## పద్మకు తలనొప్పిగా మారిన మైనంపల్లి

### సంగారెడ్డిలో ‘కారు’ దిగుతున్న నేతలు

### పటాన్‌చెరులో తగ్గేదే లేదంటున్న నీలం మధు

### ఇంకా తేలని నర్సాపూర్ లొల్లి

### క్రాంతికి ఎదురవుతున్న వర్గ పోరు.. బుజ్జగిస్తున్న అధిష్ఠానం

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్14 ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లాలోని కొంత మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలపై వ్యతిరేకత కనిపిస్తుంది. టికెట్ ఆశించి భంగపడిన నేతలు రెబల్‌గా పోటీ చేసైనా పార్టీ అభ్యర్థులను ఓడిస్తామని బహిరంగంగానే సవాల్ చేస్తున్నారు. మరికొంత మంది చివరికి తమకే టికెట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తిరుగుబాటు జెండా ఎగురవేస్తున్న నేతలను అధిష్టానం బుజ్జగించే పనిలో పడింది. టికెట్ పొందిన అభ్యర్థులు తమకు సహకరించాలని అసమ్మతి నేతలను కోరుతున్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసే అభ్యర్థుల లీస్టును పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించి దాదాపు నెల రోజులు గడుస్తున్నా ఇంకా నియోజకవర్గాల్లో అసమ్మతి పోరు రాజుకుంటూనే ఉంది. మెదక్ జిల్లాలో ఒకటి, సంగారెడ్డి జిల్లాలో నాలుగు సిట్టింగ్ స్థానాలకు సిట్టింగ్ అభ్యర్థులనే ప్రకటించడం జరిగింది. మెదక్‌లోని మరో సెగ్మెంట్ అయిన నర్సాపూర్ అభ్యర్థి ప్రకటనను ≫7

వార్త

మనలో లోపాలే లేవనుకోవడానికి మించిన తప్పిదం మరొకటి లేదు.

–కార్లైల్

# పెరుగుతున్న పేదరికం!


ధనిక, పేదలమధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అందుకోసం నిరుపేద అభ్యున్నతికి స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు పదే పదే చెప్పుకుంటున్నా ఆశించిన లక్ష్యానికి చేరుకోలేకపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతుంటే ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. భారతదేశం మొత్తం సంపద గుప్పెడు మంది చేతుల్లో చిక్కుకుపోయిందనే విమర్శలను తోసిపుచ్చలేం. దేశజనాభాలో డెబ్బైశాతం మందివద్ద ఎంతసంపద ఉందో అంత కేవలం యాభై, అరవై మంది కుబేరుల చేతుల్లో చిక్కుకుపోయిందని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి.గత రెండు,మూడు దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది.1998 నుంచి 2011 వరకు నిరుపేదల ఆదాయం పదిశాతం పెరిగితే ఈ లక్ష్మీపుత్రుల ఆదాయం మాత్రం 180 రెట్లకుపైగా పెరిగినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఆర్థిక అసమానత్వం సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని ప్రపంచస్థాయిలో జరిగిన అనేక సదస్సులు తీర్మానించడమే కాక హెచ్చరించాయి కూడా. ఏదిఏమైనా ఒకవైపు సంపన్నుల సంపద మరింత పెరిగిపోతుండడం, పేదల సంపాదన దారుణంగా పడిపోతున్నదనేది కాదనలేని వాస్తవం. కరోనా రక్కసి మానవాళిపై దాడి చేసిన తర్వాత పరిస్థితి మరింతగా దిగజారిపోయింది. ఎందరో మధ్యతరగతి, పేదల పరిస్థితి ఆందోళనకరంగా తయారైంది. జీవనోపాధి కోల్పోయి, స్వగ్రామాలకు చేరిన లక్షలాదిమంది వలస కూలీలు నేటికీ సరైన పనిదొరకక అర్థాకలితో అల్లాడిపోతున్నారు. దేశంలో ఆర్థికంగా అట్టడుగునున్న పది నుండి పదిహేను శాతంఉన్న జనాభా సంపాదన దాదాపు పదిహేను శాతానికిపైగా పడిపోయింది. దీనికితోడు ఎప్పటినుంచో మహిళా కార్మికుల పట్ల వివక్ష కొనసాగుతూనే ఉన్నది. కూలీల చెల్లింపుల విషయంలో ఆసియా దేశాల్లో మహిళలపై వివక్ష తీవ్రంగానే ఉంది. ఒకే పని చేస్తున్న పురుషులకు ఇచ్చే కూలి అదే పనిచేస్తున్న మహిళలకు ఇవ్వడం లేదు. వేతనాల చెల్లింపులో భారత్‌లోని ఈ వ్యత్యాసం అత్యధికంగా ఉన్నదని అనేక సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. భారత్‌లోని కాటన్ స్పిన్నింగ్ మిల్లుల్లో కానీ ఇతర వ్యాపార సంస్థల్లో కూడా బాలికలను తక్కువ వేతనాలతో పనిచేయిస్తున్నారు. ఏదిఏమైనా భారతదేశంలో సంపద అసమానత పెచ్చుమీరుతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతున్నది. ప్రపంచవ్యాప్తంగా పేదరికాన్ని నిర్మూలించే దిశగా ఆయా దేశాలు అడుగులు వేస్తుంటే బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు చట్టాలు చేసినా త్రికరణశుద్ధిగా అమలు చేయలేని దురదృష్టపు పరిస్థితుల్లో భారత్ ఉన్నది. బాలకార్మిక వ్యవస్థ కొనసాగడానికి అంతకంతకు విస్తరించడానికి పేదరికమే మూలమనేది కాదనలేని వాస్తవం. పేదరికాన్ని తొలగించనంతవరకు బాలకార్మిక వ్యవస్థను నియంత్రించలేమనే వాస్తవాన్ని పాలకులు నేటికీ గ్రహించకపోవడం దురదృష్టకరం. ప్రపంచవ్యాప్తంగా పేదరికాన్ని2030నాటికి మూడుశాతం కంటే దిగువకు తగ్గించాలని ప్రపంచ బ్యాంకు లక్ష్యంగా నిర్దేశించినా ఆ సమయానికి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలని ఐక్యరాజ్యసమితి లక్ష్యంగా నిర్ణయించినా ఆ మేరకు అడుగులు పడడంలేదని చెప్పొచ్చు. మొన్న కరోనాతో పరిస్థితి మరింత దిగజారిపోయింది.ఇక దక్షిణాసియా,కొన్ని ఆఫ్రికా దేశాల్లో పేదరికం ఛాయలు అధికంగా ఉన్నాయి. ప్రపంచంలో పేదలు అత్యధికంగా దక్షిణాసియా, మరికొన్ని ఆఫ్రికా దేశాల్లో ఈ పేదరికం ఛాయలు బాగా కన్పిస్తున్నాయి.ఆదేశాల్లో 1990తో పోలిస్తే జనాభా ఎంత పెరిగిందో పేదల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నది. అయితే భారతదేశానికి సంబంధించినంత వరకు అలాంటి పరిస్థితులు లేకపోయినా పేదరికంపై దశాబ్దాల తరబడి పోరాటం చేస్తున్నా నియంత్రించలేకపోతున్నారు. లక్షలాది కోట్ల రూపాయలతో పెద్దఎత్తున వివిధ రకాల పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారు. కానీ వాటి ఫలితాలు ఆశించిన మేరకు కన్పించడం లేదు. స్వల్పవృద్ధి సాధించడం తప్పిస్తే పేదరికాన్ని ఆశించిన స్థాయిలో నిర్మూలించలేకపోతున్నారు. కనీసం రెండుపూటలా పేదల ఆకలితీర్చే లక్ష్యంతో ఎన్నో సబ్సిడీపథకాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నది.ప్రజాపంపిణీ వ్యవస్థ అందులో అతిపెద్దదిగా పేర్కొనవచ్చు. దేశంలో సగానికిపైగా ప్రజలు ఈ పథకం కింద లబ్ధిపొందుతున్నారు. కానీ లబ్ధిపొందేవారి సంఖ్య యేడాది యేడాదికి పెరుగుతుండడం పేదల సంఖ్య పెరుగుతుందనే సంకేతాలు ఇస్తున్నది.కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులుమరోలా ఉన్నాయి. గ్రామీణాభివృద్ధిసంస్థ లెక్కలకు, ప్రజాపంపిణీ వ్యవస్థ లెక్కలకు పొంతనలేకుండాపోతున్నది. ఆ లెక్కల ప్రకారం పేదలసంఖ్య తగ్గిపోతుంటే ప్రజాపంపిణీ సంస్థ లెక్కల్లో ఊహించనిరీతిలో పెరిగిపోతున్నది.రెండూ ప్రభుత్వ సంస్థలే.ఇక 1995లో ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకం కింద దాదాపు పదికోట్ల మందికిపైగా పిల్లలకు పాఠశాలల్లో మధ్యాహ్నభోజన వసతి కల్పిస్తున్నారు. యేడాదికి పది,పదిహేను వేలకోట్ల రూపాయలు దేశవ్యాప్తంగా ఖర్చు చేస్తున్నారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు ఇటీవల కాలంలో ఉచిత పథకాలను కూడా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దఎత్తున ప్రవేశపెడుతున్నాయి. ఎన్ని పథకాలు రూపొందించినా మరెన్నినిధులు వెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్రపోషిస్తూనే పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యపడుతుందనే విషయాన్ని టాంజేనియా అనుభవం చెబుతున్నది. ప్రభుత్వ విధానాలు అందుకు అనుగుణంగా ఉండాలి. ఆర్థికాభివృద్ధితోపాటు సంపద పంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్యసేవల విస్తరణ, విద్య తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించాలి.

మానవుని నడక నవగ్రహాల మీదకాక, రాగద్వేషాలనే రెండు గ్రహాల మీద ఆధారపడి ఉంది.



మాతృశ్రీ అనసూయాదేవి

గ్రంథాలను పఠించడం కంటే మనుషులను చదవడం ఎంతో అవశ్యకం.



రోష్ ఫోకాల్ట్

## ప్రజావాక్కు



### కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రస్తుతం చాలా మంది యువతతోపాటుగా సామాన్య ప్రజలు కూడా సామాజిక మాధ్యమాలకు బాగా అలవాటుపడుతున్నారు. దీనివల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతకంటే పదిరెట్లు నష్టాలే ఎక్కువగా ఉంటున్నాయి.మనకి ఏదైనా ఒక విషయం గురించి తెలియకపోతే దానికోసం పుస్తకాల్లో చూసి చదవడం మానేసి చేతిలో స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి అని అందులో ఉన్నయూట్యూబ్, ఇతరయాప్‌లలో చూసి నేర్చుకుంటున్నారు. చిన్న జ్వరం వచ్చినా లేదా ఇంకేదైనా వ్యాధులు రాగానే ఆస్పత్రులకు వెళ్లడం మానేసి వాటిని ఎలా తగ్గించుకోవచ్చు అని యూట్యూబ్‌లో కొంతమంది డాక్టర్స్,వ్యాధుల నివారణ గురించి ఇంట్లో చేసుకునే వైద్యం గురించి వారు వీడియోస్ చేసి అన్ని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడం వల్ల వాటిని చూసి సొంతంగా చికిత్స చేసుకుంటున్నారు. ఇలా చేయడం వలన కొన్నిసార్లు వ్యాధి తగ్గినా దానికి సంబంధించిన సైడ్ ఎఫెక్ట్ రావడం లాంటివి జరుగుతున్నాయి. అప్పుడు మళ్లీ హాస్పిటల్స్‌కి వెళ్లవలసి వస్తోంది. అలాగే కొన్నిసార్లు అలా స్వయంగా వైద్యం చేసుకోవడం వల్ల అది వికటించి చనిపోతున్నారు. సొంత వైద్యం చేసుకునే వీడియోలు ఎవరూ పెట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలి.

-ఆకెళ్ళ నాగశ్రీనివాస శర్మ, హైదరాబాద్

### అందరూ స్వార్థపరులే

నేను చెప్పినట్టే అందరూ నడుచుకోవాలి. దేశమంతా నా చేతుల మీదనే నడవాలి. నాస్థానంలో మరెవరూ రాకూడదు. దేశాన్ని నేనే పాలించాలి. అందరూ నా గురించే చర్చించుకోవాలి. ప్రతీచోటా నా పేరే వినిపించాలి. ఎంత స్వార్థం ఇలాంటి స్వార్థపరులు ఒకప్పుడు దేశాన్ని పాలించారు. ఇప్పుడు వారిని మించిన స్వార్థపరులు పాలిస్తున్నారు. ఇలాంటి వారి వల్ల మనిషి సంఘజీవే కాదు స్వార్థజీవి కూడా అని తెలుస్తోంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### అధ్వాన్నంగా మారిన రహదారులు

రాష్ట్రంలో వివిధప్రాంతాల్లో రహదారులు అధ్వాన్నంగా మారాయి. వర్షాలతో రోడ్ల పరిస్థితి మరీ అస్తవ్యస్తంగా మారుతోంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని పలు మార్గాల్లో ప్రయాణానికి వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ గుంతలు రోడ్లపై ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆవేదనచెందుతున్నారు.అనేక ప్రాంతాల్లో రహదారి విస్తరణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి.

-ఆర్.వీరస్వామి, వరంగల్‌జిల్లా

### అంతా చంద్రబాబు మంచికే

ప్రత్యర్థులు అరెస్టయితే చట్టం తనపని తాను చేసుకుపోతుందని అనటం,అదే తమదాకా వస్తే మాత్రం ఓర్వలేక అల్లర్లు, అలజడులు, ఆందోళనలు చేస్తూ హింసకు పాల్పడటం రాజకీయ పార్టీలకి మామూలైపోయింది. అభియోగాలు రావడంతో అవి నిజమో కాదో తెలుసుకొనడానికి చంద్రబాబుని సిఐడి పోలీసు అరెస్టు చేశారు.చంద్రబాబు నాయుడు ఏ తప్పుచేయలేదని తేలితే ఆయన జైలు నుంచి విడుదల అవుతారు. గతంలో ఇలాంటి అరెస్టులు ఎన్ని జరగలేదు.మాజీముఖ్యమంత్రులు, మంత్రులు, సాక్షాత్తు మాజీ ప్రధాన మంత్రిపై సైతం నిందారోపణలు వచ్చి అరెస్టయిన సందర్భాలున్నాయి. అరెస్టయి జైలుకి వెళ్లిన వారంతా బయటకు వచ్చి ప్రజాభిమానంతో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి మంత్రులు అయ్యారు.జగన్ జైలునుంచి విడుదలై వచ్చిన తర్వాతముఖ్యమంత్రి అయ్యారు. అలానే చంద్రబాబు కూడా ప్రజల సానుభూతితో మరోసారి ముఖ్యమంత్రి అవుతారేమో!

-మిథునం, హైదరాబాద్

### దళితబంధు నిబంధనలు?

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటివిడత దళితబంధు పథకంలో ప్రతి నియోజకవర్గానికి 100 యూనిట్లు. ఒక్కొక్కటికి 10 లక్షల రూపాయలు ఇచ్చింది.రెండవ విడత ప్రతి నియోజకవర్గానికి 1100 యూనిట్లు. ప్రతి యూనిట్‌కు పది లక్షలు కేటాయించి ఐదుగురికి పంపిణీ చేస్తుంది. ఒక్కరి పేరు మీదనే పది లక్షలు సాంక్షన్ అయ్యి అకౌంట్‌లో ఐదుగురికి రెండు లక్షల చొప్పున పంచడం జరుగుతుంది. మొదటి విడత ఒక విధంగా, రెండవ విడత ఒకవిధంగా ఉంటుంది.దరఖాస్తుదారులు నష్టపోతున్నారు. ముఖ్యమంత్రి తగిన చర్యలు తీసుకోవాలి. దరఖాస్తుదారులకు పది లక్షలు తప్పక ఇవ్వాలి.

-రాపాక రవీందర్, జనగాం

### అడవులను సంరక్షించుకోవాలి

మనదేశంలో చాలా మంది ఆదివాసులు నివసిస్తూ ఉండటం వలన వారికి అడవులు జీవనాధారంగా ఉన్నాయి. అలాగే ఎన్నో వన్యప్రాణులు పక్షులకు ఆవాసయోగ్యంగా ఉన్నాయి. కానీ నేడు అభివృద్ధి పేరుతో బడా కాంట్రాక్టర్లు, పారిశ్రామికవేత్తలు, హైవేలు, రైలు మార్గాలు నిర్మించడం వలన మైనింగ్, చమురు, గ్యాస్ నిక్షేపాల కొరకు ఏకో టూరిజం అని చెప్పి అడవులను ధ్వంసం చేస్తున్నారు. అడవులు ఉనికి కోల్పోడం వలన ఆదివాసులతోపాటు వన్యప్రాణుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా ఉంది. కనుక అడవులను సంరక్షించుకోవాలి.

-ఎ. వేణు మాధవ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాస్వామ్యంలో సమభావం అత్యావశ్యకం!

**బుద్ధుడు ప్రారంభించిన ప్రజాస్వామ్య పోరాటం, బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు కొనసాగి భారతీయ ప్రజలకు రాజ్యాంగం అనే ప్రజాస్వామ్య ఆయుధాన్ని అందించింది. అయితే ఇంకా ఆ పోరాటం పరిపూర్తికాలేదు. అంబేద్కర్ చెప్పినట్లు ప్రజాస్వామ్యం విలువ దాని అమలుపైనే ఆధారపడి ఉంటుంది తప్ప కేవలం రాజ్యాంగం ప్రతిపై కాదు. అందుకే నిజమైన ప్రజాస్వామ్యవ్యవస్థను సాధించుకోవడానికి విశాలప్రాతిపదికపై మరింత శక్తిమంతమైన ఐక్య పోరాటాలు అవసరం. ప్రజలు వాస్తవానికి దగ్గరగా జీవించాలి. లేక పోతే 'లెనిన్' చెప్పినట్లు ఏ మాట వెనుక ఏ భావం దాగి ఉందో తెలుసుకోలేనంత కాలం ప్రజలు మోసపోతూనే ఉంటారు.**

రావుశ్రీ

ప్రపంచంలోనే అతిపెద్ద అభివృద్ధి చెందిన దేశంగా, ప్రజాస్వామ్య దేశంగా ఉన్న అమెరికాలో గత ఎన్నికల సందర్భంగా ట్రంప్ ఓడిపోయిన సమయంలో నేటి అధ్యక్షుడు జోబైడెన్‌కు అధికారం బదలాయింపు చేసే క్రమంలో ఎన్ని వికృత పరిణామాలు సంభవించాయో మన అందరికి తెలుసు. అదే విధంగా బ్రెజిల్‌లో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన నేటి అధ్యక్షుడు లూలాకు అధికారం బదలాయింపు జరిగే సమయంలోఎన్ని అవాంతరాలు ఎదురైనాయో జగమెరిగిన సత్యం. అనగా నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థలు ఉన్నా ఆచరణలో నియంత ధోరణులు పెచ్చరిల్లిపోతున్నాయి. కావున ఓటర్ల చైతన్యంతో ఓటు వేయడమేకాదు. ప్రజాస్వామ్యవ్యవస్థను రక్షించుకునేందుకు ప్రతిపౌరుడు బాధ్యతతో మెలగవలసిన అవశ్యకతను గుర్తిస్తూ మనదేశంలో ఉన్న ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికి అందరూ కలిసి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా పరిగణిస్తున్న మన దేశంలో నిజంగా ప్రజాస్వామ్యం అన్నింటా అమలు జరుగుతుందా అంటే అందరూ పెదవులు విరిచే పరిస్థితి. దీనికి ప్రధాన కారణం రాజ్యాంగ ఆశయాలకు, లక్ష్యాలకు విరుద్ధంగా పాలన సాగించడమే. ఇటీవల 'ఇఎయు డెమోక్రసీ ఇండెక్స్'లో మనదేశం 53వ స్థానంలో నిలుచుటయే నిదర్శనం. పౌర స్వేచ్ఛ సూచీలో భారత్ 150వస్థానంలో నిలుచుట బాధాకరమైన విషయం. దేశంలో ఏ ప్రాంతంలోనైనా సమస్యలు సంభవించిన సందర్భంగా దేశప్రధాని ఆ ప్రాంతాన్ని సందర్శించి లోటుపాట్లు సరిదిద్దే చర్యలు చేపట్టాలి. కానీ నేటి మన ప్రధానమంత్రి గత ఆరు నెలలుగా మణిపూర్ మంటల్లో కాలుతున్నా అనేక హింసాత్మక సంఘటనలు చోటుచేసుకుంటున్నా కనీసం నేటివరకూ ఒకసారైనా ఆ రాష్ట్రాన్ని సందర్శించకపోవడం శోచనీయం. దేశంలో పలుచోట్ల మతపరమైన అలజడులు, భాషా,ప్రాంతీయ అసమానతలు, కుల ఘర్షణలు తరచూ జరుగుతున్నవేళ దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరం సరికదా ప్రభుత్వాలు అండదండలతో కొన్ని శక్తులు బడుగు బలహీన వర్గాల ప్రజలపై ముఖ్యంగా మహిళలపై దాడులు చేస్తూ కాలర్ ఎగరేసుకుంటూ బాహాటంగా తిరగడం దేనికి సంకేతం. ప్రజాస్వామ్యమా నీవెక్కడ అనే ప్రశ్న తలెత్తుతోంది. రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటనా స్వేచ్ఛను కూడా హరిస్తున్నారు. తరచూ 'ఇంటర్నెట్ షట్‌డౌన్'లో కూడా మనదేశం ముందున్నది. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించే గొంతులను అక్రమ నిర్బంధాలతో అణిచివేస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన నేటి ప్రజాప్రతినిధులు నియంతలుగా మారుతూ పాలన సాగిస్తున్నారు. ప్రజల్లో కూడా చైతన్యం రావాలి. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాసే పాలకులను తమ ఓటు ద్వారా ఇంటికి పంపాలి. కుల,మత, వర్గ ప్రాంతీయ భాషా వంటి వాటికి అతీతంగా దేశంలో అందరికీ రాజ్యాంగం ప్రకారం పాలించే వారికి, సమసమాజం కోసం పరితపించే పార్టీలకు, నాయకులకు తమ సహాయ సహకారాలు అందించాలి. తద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన, ఆశించిన రాజ్యాంగ ఆశయాల సాధనకు మనం అందరం కలిసి కృషి చేసినవారమవుతాం. మనుషులందరికీ సమాన హక్కులు,సమాన అవకాశాలు,సమాన భాగస్వామ్యం, పాలనలో పారదర్శకత, గౌరవప్రదమైన జీవితం, వివక్షకు తావు




లేని మానవ సంబంధాలు అన్నీకలిస్తే ప్రజాస్వామ్యం. ఆ పేరు ఎత్తగానే మనకు గ్రీకుతత్వవేత్తలు అరిస్టాటిల్, ప్లేటో వంటిఆనాటి పాలనా వ్యవస్థలు గుర్తొస్తాయి. ప్రజాస్వామ్య పునాదులు అక్కడే ఉన్నట్టు చరిత్రకారులు ఇప్పటివరకు చెప్పుకుంటూ వస్తున్నారు. గ్రీకు రాజ్యంలో సమానత్వం అనే మాట వెల్లనుకొనకముందే భారతదేశం అని ఇప్పుడు మనం పిలుచుకుంటున్న ఈ గడ్డమీద సమానత్వం, స్వేచ్ఛ, సోదరత్వ భావనలు పరిఢవిల్లాయి అని తెలుస్తోంది. గౌతమ బుద్ధుడు,తదుపరి అశోకుడు మనదేశంలో సమానత్వ సమాజస్థాపనకు కృషిచేశారు. వేమన, కబీర్,రవిదాస్, జ్యోతిరావుపూలే వంటి వారు అనేక సామాజిక వివక్షతలపై పోరుబాట పట్టారు. నేటి ఈ భారతదేశ నిర్మాణానికి దిశానిర్దేశం చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి మరువలేనిది. అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని యేటా సెప్టెంబర్ 15వ తేదీన నిర్వహించాలని 1997 సెప్టెంబరు 16న ఈజిప్టు రాజధాని కైరోలో జరిగిన సమావేశం ఒక ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో మొదటి భాగంలో మొట్టమొదటి పేరాలో 'సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక తేడాలు లేకుండా ప్రపంచంలోని ప్రజలందరూ ఒకే విధమైన విలువలపైన ఆధారపడి జీవితాలను గడిపే హక్కు ప్రజాస్వామిక విలువలలో అత్యంత ముఖ్యమైన అంశం' అంటూ దిశానిర్దేశనం చేశారు. ప్రజాస్వామ్యం వివిధ దేశాల్లో రకరకాల రూపాల్లో అమలు జరుగుతున్నది.కొన్నిదేశాలు చిత్తశుద్ధితో ప్రజాస్వామ్య విలువలను పాటిస్తుంటే మరికొన్ని ఆ పేరును వల్లెవేస్తున్నాయి. భారత ప్రజాస్వామ్యం కూడా కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నది. ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు మాకు మెజారిటీ ఉందనే భావనతో, నిరంకుశ పద్ధతిలో పాలన సాగిస్తున్నారు. వివాదాస్పదమైన చట్టాలు చేస్తున్నారు.తరచూ న్యాయస్థానాలు చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడింది. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన సంస్థల్లో అధికారపక్షం జోక్యం ఎక్కువైంది. తాజాగా ఎన్నికల సంఘం నిర్మాణంలో సిజెఐని తప్పించే ప్రయత్నం, కొలీజియంలో కూడా తలదూర్చడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజాచైతన్యం ద్వారానే మన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించగలం. మన ప్రజాస్వామ్యం యూరప్, అమెరికా నమూనాల నుంచి కొన్ని అంశాలను తీసుకొని చట్టాలలో పొందుపరుచుకొని ఉండవచ్చు. కానీ గత రెండున్నర వేల సంవత్సరాల ప్రజల బలమైన సమానత్వ కోరికలు, సంఘర్షణలు, త్యాగాలు ఈ ప్రజాస్వామ్య భావజాలం వెనుక ఉన్నాయి.ప్రజాస్వామ్యం అనగానే 'ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజల ప్రభుత్వం' అన్న అబ్రహం లింకన్ మాటలను ఉటంకిస్తుంటాం.కానీ ఇది పాక్షిక సత్యం. ప్రజాస్వామ్య భావనను భారతదేశానికి అన్వయించే విధంగా వ్యాఖ్యానించిన వారు బాబాసాహెబ్ అంబేద్కర్. భారతదేశంలో స్వేచ్ఛ, సమానత్వం, సోదరత్వంతో కూడిన సమాజం కావాలని ఆయన ప్రకటించారు. అందులో సోదరత్వం అత్యంత అవశ్యకమని కూడా ఉద్ఘాటించారు. సోదరత్వానికి మరో రూపమే ప్రజాస్వామ్యమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యమంటే ప్రభుత్వాలు అనుసరించే విధానం మాత్రమే కాదని, ప్రజల జీవన విధానంలో ప్రతిబింబించే సోదరత్వమే ప్రజాస్వామ్యమని స్పష్టం చేశారు. అందుకే భారతదేశ ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ప్రజాస్వామ్యాన్ని సోదరత్వ భావనగా చూడాలి. అటువంటి సమానత్వ విలువల కోసం, జీవితాల కోసం సాగిన మహాసంగ్రామమే రెండున్నరవేల సంవత్సరాల మన ప్రజాస్వామ్య ఉద్యమం. వీటన్నింటితోపాటు బాబాసాహెబ్ అంబేద్కర్ తన నలభై సంవత్సరాల రాజకీయ జీవితంలో నిరంతరంగా అధ్యయనం–పోరాటం అనేవిధానంతో సాగించిన సంఘర్షణభారత రాజ్యాంగంలో ప్రజాస్వామ్య విలువలకు స్థానం కల్పించింది. బుద్ధుడు ప్రారంభించిన ప్రజాస్వామ్య పోరాటం, బాబాసాహెబ్ అంబేద్కర్ వరకు కొనసాగి భారతీయ ప్రజలకు రాజ్యాంగం అనే ప్రజాస్వామ్య ఆయుధాన్ని అందించింది. అయితే ఇంకా ఆ పోరాటం పరిపూర్తికాలేదు. అంబేద్కర్ చెప్పినట్లు ప్రజాస్వామ్యం విలువ దాని అమలుపైనే ఆధారపడి ఉంటుంది తప్ప కేవలం రాజ్యాంగం ప్రతిపై కాదు. అందుకే నిజమైన ప్రజాస్వామ్యవ్యవస్థను సాధించుకోవడానికి విశాలప్రాతిపదికపై మరింత శక్తిమంతమైన ఐక్య పోరాటాలు అవసరం. ప్రజలు వాస్తవానికి దగ్గరగా జీవించాలి. లేక పోతే 'లెనిన్' చెప్పినట్లు ఏ మాట వెనుక ఏ భావం దాగి ఉందో తెలుసుకోలేనంత కాలం ప్రజలు మోసపోతూనే ఉంటారు. ●

# అంతరించిపోతున్న వన్యప్రాణులు

మోటె చిరంజీవి

దేశంలో రక్షిత ప్రాంతాలు మానవాళి అభివృద్ధి వేగానికి వేలైన్లుగా భూగోళంపై నివసిస్తూ ప్రకృతి సమతుల్యతను కాపాడుతూ వస్తున్నటువంటి అనేక జీవజాతులు క్రమక్రమంగా అంతరించిపోతున్నాయి. ఎన్నోజీవులు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. ఇటువంటి పరిస్థితి ఎదురుకాకుండా కొంతలో కొంతైనా నివారించేందుకుగాను ప్రతిదేశం తన భూభాగం పరిధిలో ఉన్నటువంటి ప్రమాదాన్ని గుర్తించి ఉన్నజీవుల రక్షణకు కట్టుదిట్టమైనటువంటి చర్యలను చేపట్టింది. స్వాతంత్య్రం సాధించిన తర్వాత భారత ప్రభుత్వం అనేక ప్రాంతాలను వన్య ప్రాణి రిజర్వులుగా ప్రకటించి పర్యావరణ మార్పులను సమస్యలపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతున్నటువంటి ప్రస్తుత తరుణంలో దేశంలోని వన్యప్రాణి సంరక్షణ కేంద్రాల గురించి ఆలోచించి వాటికి సంరక్షణ అధికారులను కేటాయించి వన్యప్రాణులను కాపాడుతుంది ప్రభుత్వం. 1898లో జంతు సంపాదన పరిరక్షించడానికి మొదట పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడులో వేదాంతంగాల్ ఏర్పాటు చేసింది. 1935లో మొదటి పార్కుగా ఉత్తరప్రదేశ్‌లోని హేళి జాతీయ పార్కులో ఏర్పాటు చేసింది. దీన్ని ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్క్‌గా పిలుస్తున్నారు.ప్రస్తుతం ఉన్నటువంటి పరిస్థితుల్లో 42,100జాతులు అంతరించిపోయే ప్రమాదం ఉందని అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సమితి అంచనా వేసింది. ఈ సమస్యను పరిష్కరించడానికి భూమిపైన ఉన్న వన్యప్రణాలను సంరక్షించడానికి జాతీయ, అంతర్జాతీయ ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. వన్యప్రాణుల సంరక్షణ చట్టాలను చూసినట్లయితే భారతదేశ వన్యప్రాణి సంరక్షణ చట్టం–1972, అటవీపక్షుల, జంతువుల భద్రతా చట్టం–1912, భారతీయ ఏనుగుల భద్రతా చట్టం–1879, బెంగాల్ ఖడ్గమృగ చట్టం 1932, మద్రాసు అటవీ ఏనుగుల చట్టం 1873, అసోం ఖడ్గమృగ భద్రతాచట్టం 1954,అంతేకాకుడా ఆదేశిక సూత్రాల్లో ని 48వ ప్రకరణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొంది. అదేవిధంగా 51ఏ ప్రకారం వన్యప్రాణుల సంరక్షణ పౌరుల ప్రాథమిక విధిగా పేర్కొంది. 42వ సవరణ ద్వారా వన్యప్రాణుల సంరక్షణ రాష్ట్ర జాబితా నుంచి ఉమ్మడి జాబితాలోకి మార్చారు. జాతీయ పార్కులు 2014 ఏప్రిల్ నాటికి 166 జాతీయ పార్కులు ఆమోదించబడి ఉంటే వాటిలో 102 జాతీయ పార్కులు ఏర్పాటయ్యాయి. వీటిలో కూడా వన్యప్రాణులకు, వీటితోపాటు పశుసంపదకూ రక్షణ లభిస్తుంది. జాతీయహోదా ఇవ్వబడిన వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలే జాతీయ పార్కులు. అంతరించిపోతున్న జంతుజాలం వృక్షజాతులు జీవవైవిధ్యంపైన ప్రభుత్వం, ఇతర స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయి. వన్యప్రాణులకు అవసరమైనటువంటి వసతుల్లో భాగంగా నివాసం, మైదానాలు, నీటి వసతి ఉండేలా చర్యలు తీసుకోవడమే కాకుండా నిబంధనల మేరకు జంతువులకుఆరోగ్య పరీక్షలు కూడా చేయించి అవసరమైన టీకాలను ఎప్పటికప్పుడు వేయించి, ఆరోగ్యరీత్యా కూడా చూసుకుంటున్నారు. ఇలా చేస్తే వన్యప్రాణుల సంరక్షణ సాధ్యమవుతుంది. అటవీ ప్రాంతాల్లో జీవించే వన్యప్రాణులు వేసవిలో నీటి కొరతతో ప్రాణాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో అటవీశాఖ చర్యలు చేపట్టింది. సహజ నీటి వనరులు లేనిచోట నీటిని అందుబాటులో ఉంచేవిధంగా చెక్ డ్యాంలు,ససార్ పిట్లు, నీటికుంటలు, చెక్‌వాల్స్ సోలార్ బోర్లను ఏర్పాటు చేశారు.అటవీప్రాంతంలో వేటగాళ్ల ఉచ్చుకు వన్యప్రాణులు బలవుతున్నాయి.వేటగాళ్ల ఆటకట్టించేందుకు, అధికారులు కఠిన చర్యలు చేపడుతున్నారు. వేటగాళ్లపైనిరంతర నిఘాపెట్టి వారి కదలికను నియంత్రిస్తున్నారు. అభయారణ్యంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంతోపాటు గూడేలలో గార్డుల నిఘాతోపాటు కొరియర్ వ్యవస్థను పటిష్టం చేస్తున్నారు. ●

# ఇంజినీరింగ్ ప్రతిభకు నిలువుటద్దం విశ్వేశ్వరయ్య



సుంకవల్లి సత్తిరాజు

నిజమైన ప్రతిభ మరుగున పడిపోతే జాతి జవసత్వాలు అడుగంటి, అభివృద్ధి నశించి భావితరాలకు తీరని ద్రోహం జరుగుతుంది. కాబట్టి ప్రతిభకు అగ్రతాంబూలమివ్వాలి. విదేశాలకు తరలిపోతున్న వివిధ రంగాలకు చెందిన అత్యుత్తమ ప్రతిభావంతులకు విదేశాలు కల్పిస్తున్న అవకాశాలను, వేతనాలను, మనదేశంలో కూడా కల్పించి 'బ్రెయిన్ డ్రెయిన్'కు అడ్డుకట్ట వేయాలి. విదేశాల్లోని భారతీయ మేధాశక్తిని స్వదేశీ అవసరాలకు వినియోగించాలి. ఇంజినీరింగ్ రంగంలో ప్రస్తుతం ఎన్నో శాఖలు ఏర్పడ్డాయి. మనదేశంలో అత్యధిక శాతంమంది ఇంజినీరింగ్ రంగంలో ఉద్యోగాలు చేస్తున్నారు. వర్తమానంలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ రంగానికి విశేష ప్రాధాన్యత ఉంది.ఇదే సందర్భంలో దేశాభివృద్ధిలో సివిల్ ఇంజినీర్లపాత్ర మరువరాదు. మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో సాంకేతిక నైపుణ్యం ఇంజినీరింగ్ రంగానికి కీలకంగా మారింది. భవన నిర్మాణాలు,రోడ్లు, వంతెనలు, నీటిపారుదల ప్రాజెక్టుల వంటి విషయంలో ఉత్తమ సాంకేతిక నైపుణ్యత ప్రదర్శించాలి. పల్లెల నుండి నగరాలకు భారీగా వలస పెరుగుతున్నది. విద్యకోసం, ఉపాధి కోసం యువత నగరబాట పడుతున్నది.ఈ కారణాల వలన నగరాలు అధిక జనాభతో కిటకిటలాడుతున్నాయి. రోడ్లన్నీ రద్దీగా మారుతున్నాయి. ఆకాశహర్మ్యాలు పెరిగిపోతున్నాయి. నగర శివార్లు కూడా నగరాల్లో కలిసిపోతున్నాయి. భవన నిర్మాణాలు పెరిగిపోతున్నాయి. జనారణ్యంలోని కాంక్రీటు నిర్మాణాల వలన చెరువులు, కుంటలు, చెట్లు అంతరించిపోతున్నాయి. నీరు ఇంకే మార్గం కనబడడం లేదు.ట్రాఫిక్ సమస్యను నివారించడానికి వినూత్నమైన ఫ్లైఓవర్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో ప్రజల అవసరాల్లో ఇంజినీరింగ్ రంగం తలమానికం కాబోతున్నది. ముఖ్యంగా సివిల్ ఇంజినీర్ల అవసరం ఎంతైనా ఉంది. మనదేశంలో గతంలోనే అనేక మంది ఇంజినీర్లు తమ ప్రతిభతో జనజీవితాల్లో పెనుమార్పులు తీసుకువచ్చారు. నదులకు ఆనకట్టలు కట్టడం,వరదల వలన ప్రాణనష్టం కలగకుండా అనేక వరద నివారణ ప్రణాళికలను రచించడం, డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా రూపొందించి, నగరవాసులను అధికవర్షాల వలన కలిగే ఇబ్బందుల నుండి కాపాడడం వంటి చర్యల వలన ఎంతో మంది ఇంజినీర్లు ఈనాటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయారు. వర్షాధారమైన భారతదేశంలో వ్యవసాయం బోరు బావులపై ఆధారపడి ఉంది. నిరంతరం నీటిని భూగర్భం నుండి వందలాది అడుగులలోతులో నుండి వెలికితీయడం వలన భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. వేసవిలో సాగునీటికే కాకుండా తాగునీటికి కూడా కష్టాలు పడవలసి వస్తున్నది.పైగా అధిక హార్స్ పవర్ మోటార్లను వాడడం వలన అధిక విద్యుత్ వినియోగించవలసి వస్తున్నది. విద్యుత్ అవసరాలకు బొగ్గును వినియోగించడం వలన అధిక వ్యయంతోపాటు బొగ్గునిల్వలు కూడా తగ్గిపోతున్నాయి. కేవలం వాతావరణ పరిస్థితులపై, వర్షాలపై ఆధారపడడం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.మనదేశంలో ఎన్నోనదులున్నాయి. అధిక వర్షాలు, వరదలు సంభవించినప్పుడు నదులు నీటితో నిండుగా కనబడుతున్నా నదుల్లోని నీరు సక్రమంగా వినియోగించలేకపోతున్నాం. ఇలాంటి పరిస్థితులను



నేడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి

సరిదిద్ది నీటి సద్వినియోగానికి భారతదేశంలోని పలు ప్రాంతాల్లో ఆనకట్టలు నిర్మించడంలో స్వదేశీ, విదేశీ ఇంజినీర్లు విశేష కృషి చేశారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య,సర్ఆర్థర్ కాటన్ వంటి ఇంజినీర్లు నీటి పారుదల రంగంలో అనితర సాధ్యమైన కృషి చేశారు. అలాంటి వారిలో నభూతో నభవిష్యతి అనేరీతిలో యావత్ ప్రపంచం అబ్బురపడేలా తన ఇంజినీరింగ్ నైపుణ్యత ప్రదర్శించి పలు నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణాలకు, వరద నివారణకుపలు ప్రణాళికలు రచించి కేవలం భారతదేశానికే కాకుండా ఇతర దేశాలకు కూడా తన ఇంజినీరింగ్ ప్రతిభను అందించిన విశ్వవిఖ్యాతిగాంచిన భారతీయ ఇంజినీరింగ్ శిఖరం మోక్షగుండంవిశ్వేశ్వరయ్య గురించి ఇంజినీరింగ్ విద్యనభ్యసించే విద్యార్థులు,యువ ఇంజినీర్లు తెలుసుకోవాలి. విశ్వేశ్వరయ్య పూర్వీకులు ఆంధ్రప్రదేశ్‌లో ప్రకాశం జిల్లాలోని 'మోక్షగుండం' అనే గ్రామానికి చెందినవారు. ఈ కారణంగానే విశ్వేశ్వరయ్య ఇంటిపేరు 'మోక్షగుండం'గా స్థిరపడిపోయింది. విశ్వేశ్వరయ్య ఇప్పటి కర్ణాటక రాష్ట్రంలోని ముద్దెనహళ్లి అనే గ్రామంలో జన్మించారు. చిక్కబళ్లాపూర్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం చేసి, బెంగళూరులో ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేసుకుని పూనెలో ఇంజినీరింగ్ విద్యనభ్యసించి, ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణత సాధించాడు. ముంబైలోని పబ్లిక్ వర్క్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఇంజినీర్‌గా పనిచేశారు. అనేక కష్టాలను అనుభవించి అత్యంత ప్రతిభతో ఇంజినీర్‌పట్టా సంపాదించిన విశ్వేశ్వరయ్య దేశంలోని పలు ప్రాంతాలకు చేపట్టిన నీటిపారుదల వ్యవస్థలను నిర్మించి ఇరిగేషన్ రంగంలో అత్యంత ప్రతిభావంతమైన భూమిక పోషించారు. ప్రస్తుత కర్ణాటకలోని కృష్ణరాజ సాగర్‌డ్యామ్ నిర్మాణ సారథ్యబాధ్యతను స్వీకరించి, అనేకమంది దాహార్తినితీర్చాడు. పలుప్రాంతాలకు సాగునీరు అందించాడు. కావేరీ నదిపై నిర్మించబడిన కృష్ణరాజ సాగర్ డ్యామ్ ఆసియాలో అతిపెద్ద డ్యామ్. దీనికి ఆటోమేటిక్ గేట్లను అమర్చి విశ్వేశ్వరయ్య తన ప్రతిభను చాటిచెప్పాడు. హైదరాబాద్, ముంబై నగరాల్లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ఆయన చేసిన కృషి మరువలేనిది. 1908వ సంవత్సరం సెప్టెంబర్ 28వ తేదీన హైదరాబాద్ నగరాన్ని మూసీనది వరద ప్రవాహం ముంచెత్తింది. 'తుగ్యానీ సితంబర్'గాపిలవబడే నాటివిపత్తు భాగ్యనగరానికి తీరని నష్టం కలిగించింది. 15వేల మందికిపైగా ప్రజలు చనిపోయారు. రెండు లక్షల మందికిపైగా ప్రజలు నిరాశ్రయులైనారు. ఇంతటి ఘోరవిపత్తు భవిష్యత్తులో పునరావృతం కాకూడదన్న ధ్యేయంతో అప్పటి నిజాం నవాబు మీర్ మహబూబ్ ఆలీఖాన్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు మూసీనది వరదల నుండి భాగ్యనగర ప్రజలను రక్షించే బాధ్యతను అప్పగించడం జరిగింది. గ్వాలియర్‌లోని టిగ్రా డామ్ విషయంలోను, బీహార్‌లోని గంగానదిపై నిర్మించిన మొకామా బ్రిడ్జి విషయంలోను విశ్వేశ్వరయ్య కృషి, సాంకేతిక సహాయం ఎంతగానో దోహదపడ్డాయి. విశాఖపోర్టు రక్షణ కోసం, తిరుమల ఘాట్ రోడ్‌నిర్మాణం కోసం విశ్వేశ్వరయ్య విశేషకృషిచేశారు. భారతదేశం లోనే కాకుండా విదేశాల్లో కూడా చెక్కుచెదరని నిర్మాణాలకు ఆయన ఊపిరిపోశాడు.విశ్వేశ్వరయ్య సేవలకు గుర్తింపుగా బ్రిటిష్ ప్రభుత్వం ఆయనను వివిధ అవార్డులతో ఘనంగా సత్కరించింది. భారతదేశంలోని ఎనిమిది విశ్వవిద్యాలయాలు ఆయనకు గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేయడం విశేషం. మోక్షగుండం విశ్వేశ్వరయ్య సాధించిన విజయాలు, ఆయన ప్రతిభా సామర్థ్యాలను నేటి విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి. నైపుణ్యం కొరవడిన చదువుల వలన ఫలితం శూన్యం. ప్రతిభ లేని పట్టాల వలన ప్రయోజనం శూన్యం. ఏ రంగంలోనైనా రాణించాలన్నా ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్యకావాలి. దేశానికి తమవంతు సేవ చేయడంద్వారా జీవితానికి సార్థకత చేకూరుతుంది. ●

# ఒక్క అంగుళం భూమిని కూడా చైనా ఆక్రమించలేదు!

## లడఖ్ ఎల్జీ బ్రిగేడియర్ బిడిమిశ్రా



**లేహ్, సెప్టెంబరు 14:** లడక్ సరిహద్దుల్లో ఒక్క అంగుళం భూమిని కూడా చైనా ఆక్రమించుకోలేదని వాస్తవాధీన రేఖ యధాతథ స్థితితోనే ఉందని కేంద్రపాలితప్రాంతం లడక్ లెఫ్టినెంట్ గవర్నర్ బ్రిగేడియర్ బిడిమిశ్రా పేర్కొన్నారు. జమ్ముకాశ్మీర్‌లోని నగ్రోటా సమీపంలోని ఐఐటిజమ్ములో జరిగిన సింపోజియంలో మాట్లాడిన గవర్నర్ మీడియాతో కూడా ముచ్చటించారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఇటీవల చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ చైనా లడక్ భూమిని చాలాభాగం ఆక్రమించిందన్న వాదనపై మిశ్రా స్పందించారు. రాహుల్ ఏవిధంగా అలా మాట్లాడారో తాను స్పందించబోనని అయితే నాకళ్లతోనేను స్వయంగా చూసానని, క్షేత్రస్థాయిలోపరిశీలించానని, తమ భూభాగంలో ఒక్క అంగుళం కూడా చైనా ఆక్రమించలేదని ఎల్జీ చెప్పారు. 1962లో ఏంజరిగిందన్నది ఇపుడు అప్రస్తుతమని ప్రస్తుతం మనం మన భూమిని చివరి అంగుళం వరకూ కాపాడుకుంటున్నామని తెలిపారు. మన సాయుధ బలగాలు ఎలాంటిపరిస్థితిని అయినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. మన దళాల నైతికస్థైర్యం అత్యుతన్నతస్థాయిలో ఉందని, ప్రతి అంగుళం భారత భూభాగాన్ని పరిరక్షించుకోవాలన్న పట్టుదల వారిలో ఉందని, ఎవ్వరూ ధైర్యంచేసి భారత్‌వైపునకు రాలేరని ఈ ఘనత అంతా కూడా ప్రధాని మోడీ నాయకత్వ పటిమకే దక్కుతుందని అన్నారు. ఎల్జీతోపాటే ఉత్తర ఆర్మీకమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడుతూ తూర్పులడక్‌ప్రాంతంలో మన భూభాగం పూర్తి రక్షణతో ఉందని, మేం ఆప్రాంతం మొత్తం మా అధీనంలోనే ఉంచుకున్నట్లు తెలిపారు. భారత్‌భూమిపైకి అక్రమంగా ఎవ్వరినీ అనుమతించేదిలేదన్నారు. ఉత్తరమాండ ప్రాంతంలో దళాలు ఏనిమిషంలో యుద్ధం వచ్చినా సిద్ధంగా ఉన్నాయన్నారు. సుమారుగా 200 మంది ఉగ్రవాదులు వాస్తవాధీనరేఖవద్ద చొరబాట్లకోసం నక్కిఉన్నారన్నారు. అయితే సరిహద్దులోనంలని మనదళాలు ఇప్పటికే వారిని తరిమికొట్టాయన్నారు. రాష్ట్రీయ రైఫిల్స్ దళాలు సాహసోపేతమైన విధినిర్వహణచేస్తునానయని అన్నారు. అందువల్లనే సాధారణ స్థితి నెలతకొన్నదన్నారు. రాజౌరి, పూంఛ్ జిల్లాల్లోను, పీర్‌పంజాల్ దక్షిణభాగంలో కూడా కట్టుదిట్టమైన పహారాకాస్తోందన్నారు. పాకిస్తాన్‌కు ఇపుడు ఆర్థికపరంగాను, ఇతర సమస్యలతో సతమతం అవుతోందని, సరిహద్దుల్లోతనకు అనుకూలమైన ప్రతి ప్రాంతంలోను అశాంతిని రేకెత్తించేకుట్రలుచేస్తోందన్నారు.

# రూ.50,700 కోట్లతో మధ్యప్రదేశ్‌లో అభివృద్ధి ప్రాజెక్టులు



## రాష్ట్రాల అభివృద్ధికి ప్రాజెక్టులే ముఖ్యం: ప్రధాని మోడీ

**భోపాల్, సెప్టెంబరు 14:** ఎన్నికలకు వస్తున్న మధ్యప్రదేశ్‌లోప్రధానిమోడీ భారీ అభివృద్ధిపథకాలను ప్రకటించారు. ప్రధాని తన పర్యటనలో గురువారం సుమారు 50,700 కోట్ల రూపాయలవిలువైన ప్రాజెక్టులకు బీనాలో శంకుస్థాపనచేసారు. రిఫైనరీ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌కు ప్రధాని శంకుస్థాపనచేసారు. నర్మదాపురంలో విద్యుత్తు, పునరుత్పత్తి విద్యుత్ ఉత్పత్తిజోన్, రత్లాంలో మెగా పారిశ్రామిక పార్కుకు కూడా శంకుస్థాపనచేసారు. ఇండోర్‌లో రెండు ఐటి పార్కులతోపాటు రాష్ట్రమంతటా వివిధ ప్రాంతాలలో ఆరు కొత్త ఇండస్ట్రియల్‌పార్కులకు శంకుస్థాపనచేసారు. ఈసందర్భంగా మోడీ మాట్లాడుతూ ఏదేశం, రాష్ట్రం అయినా అభివృద్ధి చెందాలంటే పారదర్శకత పాలన ఉండాలని, అవినీతిని నిర్మూలించాలని అన్నారు. భానిసమనస్తత్వం వీడి స్వతంత్ర విశ్వాసంతో ఇపుడు భారత్‌ముందకు పోతున్నదన్నారు. ప్రపంచాన్ని ఒకే చోటకు తీసుకురావడంలో భారత్ తన నేర్పును ప్రదర్శించడంతోపాటు విశ్వమిత్రగా ఉనికిలోకి వస్తోందని, ఆదరణకు నోచుకోకుండా ఉన్న వర్గాలకు పెద్ద పీటవేయడం అనేది ప్రభుత్వ మూలమంత్రంగా ఉందని మోడీ అన్నారు. రాణి దుర్గావతి 500వ జయంతిని వచ్చేనెల ఐదో తేదీ ఘనంగా పాటిస్తామన్నారు. సబ్‌కాసాథ్, సబ్‌కా వికాస్ నమూనామంత్రం ప్రస్తుతం ప్రపంచానికి మార్గదర్శకత్వం వహిస్తోందని ప్రజలు గుర్తుంచుకోవాలని ప్రధాని సూచించారు. బుందేల్‌ఖండ్‌యోధుల భూమి అని నెల రోజుల లోపే మధ్యప్రదేశ్‌లోని సాగర్‌ను సందర్శించిన సంగతిని ఆయన ప్రస్తావించారు. ఆత్మనిర్భర్ భారత్‌కు ఉన్న ప్రాధాన్యతనుప్రధాని నొక్కి చెపుతూ దిగుమతులను తగ్గించుకోవాలని, అదే సందర్భంలో పెట్రోలుకోసం, డీజిల్‌కోసం పెట్రో రసాయనిక ఉత్పత్తులకోసం భారత్ విదేశాలపై ఇప్పటికీ ఆధారపడుతోందని అన్నారు. బీనా రిఫైనరీలో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ గురించి మాట్లాడుతూ పెట్రో రసాయనాల సంబంధిత పరిశ్రమలో ఆత్మనిర్భర్‌దిశగావేస్తున్న ఒక ముందడుగు అన్నారు. బీనా రిఫైనరీ కాంప్లెక్స్‌లో చిన్నరైతులకు, నవ పారిశ్రామికవేత్తలకు కూడా అవకాశాలిసుప్తుందన్నారు. మయువతకు వేలకొద్దీ ఉపాధి అవకాశాలు కూడా అందిస్తుందన్నారు. తయారీరంగం ప్రాధాన్యతను వివరిస్తూ ఈరోజు పదికొత్తప్రాజెక్టులు పనులు ప్రారంభం అయ్యాయన్నారు. నర్మదాపురం, ఇండోర్, రతలామ్, బీనాల్లో ప్రాజెక్టులు మన పారిశ్రామిక సామర్థ్యానికి నిదర్శనంగా నిలుస్తాయన్నారు. ఈకార్యక్రమంలో గవర్నర్ మంగూభాయ్‌పటేల్, సిఎం శివరాజ్‌సింగ్‌చౌహాన్, పెట్రోలియం గ్యాస్‌మంత్రి హార్‌దీప్‌సింగ్‌పూరీ తదితరప్రముఖులు ప్రధాని పర్యటనలో పాల్గొన్నారు.

# నేషనల్ జ్యుడిషియల్‌డేటాగ్రిడ్‌లోకి సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** దేశ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేసుల ట్రాకింగ్‌కు తోడ్పాటును అందిం చేందుకు ఉపకరించే నేషనల్ జ్యుడి షియల్ డేటా గ్రిట్‌ఫ్లాట్‌ఫామ్ పరిధి లోకి సుప్రీంకోర్టుచేరిందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రధాన న్యాయమూర్తిచేసిన ప్రకటనను ప్రధానిమోడీ స్వాగతించారు. దీనివల్ల కేసుల విచా రణలో పారదర్శకత పెరుగుతుం దని, మనదేశంలో న్యాయ వ్యవస్థలో సత్వర వృద్ధి నమోదవుతుందని ప్రధానిపేర్కొన్నారు. సర్వోన్నత న్యాయస్థానం, భారత దేశ ప్రధాన న్యాయమూర్తి డా.డివై చంద్రచూడ్ తీసుకున్న ఈ ప్రశంసనీయమైన నిర్ణయం ఇది అని కొనియాడారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ విధంగా ఉపయోగించుకోవడం వల్ల పార దర్శకత పెరుగుతుందని, దేశంలో న్యాయాన్ని అందచేసే వ్యవస్థల్లో గణ నీయమైన వృద్ధి నమోదవు తుందని ప్రధానిమోడీ సోషల్ మీడియాలో ట్వీట్‌చేసారు.

# ఎన్సీనాగలి గుర్తుపై లడఖ్ ఎల్జీయంత్రాంగానికి సుప్రీం చురకలు

## లడక్ కార్గిల్ మండలి ఎన్నికల్లో నాగలి గుర్తుపై పోటీకి అనుమతి





**లేహ్:సెప్టెంబరు 14:** లడక్‌పరిధిలోని లడక్ స్వతంత్రప్రతిపత్తి కొండప్రాంత అభివృద్ధిమండలి కార్గిల్ కేంద్రానికిఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్‌కు నాగలి గుర్తును తిరస్కరించడంపై సుప్రీంకోర్టు లెఫ్టినెంట్ గవర్నర్‌పాలనా యంత్రాంగానికి చురకలు వేసింది. ఎన్సీ టికెట్‌పై పోటీచేస్తున్న అభ్యర్థులకు ఆ పార్టీ నాగలి గుర్తును కేటాయించింది. అయితే ఈ గుర్తును లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం స్తంభింపచేయడంపై ఎన్సీ సుప్రీంలో దాఖలుచేసినపిటిషన్‌పై విచారణజరిపిన బెంచ్ ఎల్జీ కార్యాలయానికి చురకలు అంటించింది. లడక్ అంతకుముంద నిర్దేశించిన పోలింగ్ తేదీ ఈనెల పదవ తేదీని పక్కనపెట్టి కొత్తగా మళ్లీఎన్నికల తేదీని నిర్ణయించాలని ఆదేశించింది. అంతేకాకుండా ఎన్సీ పార్టీకి నాగలి గుర్తును సాధించుకునే ప్రాథమిక హక్కు ఉందని అభిప్రాయపడింది. లడక్ పాలనాయంత్రంగా అప్పీలును డిస్మిస్‌చేస్తూ కోర్టు కాలాన్ని వృధా చేసారని లక్ష రూపాయలు జరిమినా కూడా విధించింది. ఇందుకు సంబంధించి లడక్ పాలనా యంత్రాంగం కొత్తగా అక్టోబరు నాల్గవ తేదీని కొత్త పోలింగ్ తేదీగా ప్రకటించింది. జమ్ముకాశ్మీర్, లడక్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలుచేయడంలో ఎల్జీ కార్యాలయం విఫలం అయిందని, గతంలోనే జారీచేసిన రెండు ఉత్తర్వులు ఎందుకు పాటించలేదని ఆగ్రహం వ్యక్తంచేసింది. మొదటి ఉత్తర్వులు ఆగస్టు9న సింగిల్‌బెంచ్ జారీచేస్తే రెండో ఉత్తర్వులను గతనెల 14వ తేదీ ఇద్దరుసభ్యుల బెంచ్ జారీచేసింది. ఈ రెండు ఉత్తర్వుల్లోను న్సీకి నాగలిగుర్తును పొందే హక్కు ఉందని, లడక్‌లోఈగుర్తుపై పోటీచేసేందుకు అర్హత ఉందని వెల్లడించింది. ఎన్నికల సంఘం వద్ద నాగలిగుర్తును అప్పటికే ఎన్సీ పార్టీ రిజిష్టరుచేసుకుంది. అయితే ఇందుకు సంబంధించి పాలనాయంత్రాంగం సుదీర్ఘకాలం జాప్యంచేయాల్సి వచ్చిందో తెలియజేయాలన్నారు.

# జ్ఞానవాపి సర్వేలో గుర్తించిన వస్తువులు భద్రపరచండి

## పురావస్తుశాఖకు వారణాసి కోర్టు ఆదేశం

**వారణాసి, సెప్టెంబరు 14:** జ్ఞానవాపి మసీదు సర్వేలో పురావస్తుశాఖ గుర్తించిన అన్ని అంశాలు, అన్ని చిహ్నాలను భద్రంగా నిక్షిప్తంచేయాలని అలాగే వారికి లభించిన గుర్తులు, చిహ్నాలను జాబితా రూపొందించి కాపీలు కోర్టుకు అందించాలని, అలాగే జిల్లాకోర్టుకుసైతం అందించాలని వారణాసి కోర్టు మేజిస్ట్రేట్ గురువారం ఉత్తర్వులు జారీచేసారు. ఈఉత్తర్వులను జిల్లా జడ్జి ఎకె విశ్వేశ జారీచేసారు. హిందు సంఘాలనుంచి దాఖలయిన పిటిషన్లు విచారించిన జడ్జి మొత్తం ఆవరణలో సర్వేచేసిన పురావస్తుశాఖ తమకు లభించిన అన్ని వస్తువులను భద్రపరచాలని సూచించారు. ఈకేసుకు సంబంధం ఉన్న అన్ని అంశాలు, వస్తువులను హిందూ మతానికి సంబంధించినవిగా గుర్తించిన వాటిని భద్రపరచాలనిసూచించారు. అంతేకాకుండా తమకు లభించిన అన్ని వస్తువుల వివరాలను జాబితాచేసి కాపీలు కోర్టుకు అందించాలని సూచించారు. ఈనెల 8వ తేదీ జిల్లాకోర్టు పురావస్తుశాఖకు అదనంగా నాలుగు వారాలు గడువు ఇచ్చి కోర్టు ఆదేశించిన శాస్త్రీయసర్వేను పూర్తిచేయాలని ఆదేశించింది. ఉత్తరప్రదేశ్‌లోని ఈ జ్ఞానవాపి మసీదు సర్వే ఇపుడు కొనసాగుతోంది. హిందు సంఘాలనుంచి దాఖలయిన పిటిషన్లలో ఒక పిటిషనర్ రాఖీసింగ్ అంజుమన్ ఇత్తెజామియా మసీదు కమిటీ జ్ఞానవాపి మసీదును నిత్యం పర్యవేక్షిస్తోందని, సాక్ష్యాలు చెరిపేసే కుట్రలు కూడా చేయవచ్చని పేర్కొన్నారు. హిందూ మతానికి సంబంధించిన సాక్ష్యాలను తారుమారుచేస్తే కేసు విచారణకు కష్టం అవుతుందని, అందువల్ల కోర్టు ఇందుకు సంబంధించి మొత్తం జ్ఞానవాపి స్థలంపై ఉత్తర్వులు జారీ చేయాలని అభ్యర్థించారు. అంతేకాకుండా హిందూ గుర్తులను చెరిపేసేందుకు జ్ఞానవాపి మసీదుకమిటీ ప్రయత్ని స్తోందని, సర్వేలో వీటిని కనపడకుండాచేయాలనిచూస్తోందని ఆయన కోరారు. సాక్ష్యాలు చెరిపేసామనడం వాస్తవ దూరమని, ముస్లింలు ప్రార్థనలకు ఈసర్వే వల్ల ఆటంకాలు ఏర్పడుతున్నాయని మసీదుకమిటీ వాదించింది. ప్లాట్‌నంబర్ 9130లో ఉన్న మసీదు స్థలం వక్ఫ్‌భూమి అనివారణాసి ముస్లింలు ప్రార్థనలు చేసుకుంటారని కమిటీ ఆరోపించింది. అయితేసర్వేలో భాగంగా వాజుఖానాప్రాంతాన్ని సుప్రీంకోర్టు మినహాయించింది.



# సనాతన ధర్మంపై ఇక మాట్లాడకండి

## డిఎంకె శ్రేణులకు స్టాలిన్ సూచన

**చెన్నై, సెప్టెంబరు 14:** సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ దూషణగా మాట్లాడుతూ వ్యాఖ్యలు చేసిన ఇన్ని రోజుల తర్వాత దీనిపై ఆ రాష్ట్ర సిఎం, ఉదయనిధి తండ్రి ఎంకెస్టాలిన్ స్పందించారు. హిందువులు అనుసరించే సనాతన ధర్మాన్ని డెంగీ, మలేరియా, ఎయిడ్స్ వ్యాధులతో పోలుస్తూ, దీన్ని సమాజం నుంచి నిర్మూలించాలంటూ ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యానించడం తెలిసిందే. దీనిపై కేంద్ర మంత్రుల నుంచి, ఎంతో మంది తీవ్రంగా స్పందించారు. తన వ్యాఖ్యల ద్వారా ఉదయనిధి దేశవ్యాప్త చర్చకు తెరతీశారు. దీనిపై తమిళనాడు సిఎం ఎంకెస్టాలిన్ స్పందిస్తూ సనాతన ధర్మంపై చర్చకు దూరంగా ఉండాలంటూ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సనాతన ధర్మానికి మద్దతుగా స్పందించాలంటూ ప్రధాని మోడీ తన కేబినెట్ మంత్రులకు కొన్ని రోజుల క్రితం సూచించారు. దీనిపై రాజకీయ ప్రయోజనం పొందేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పడానికి ఇది స్పష్టమైన ఉదాహరణ. ఒక కేంద్రమంత్రి ప్రతి రోజూ సనాతనధర్మంపై మాట్లాడుతూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. బిజెపి తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు చేస్తున్న ట్రాప్‌లో మనం పడిపోకూడదు అని స్టాలిన్ వివరించారు. బిజెపి అవినీతిని ప్రధానంగా ప్రస్తావించాలంటూ సూచించారు. కళంకిత, మతతత్వ, నిరంకుశ బిజెపి ప్రభుత్వం నుంచి దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు కష్టపడి పనిచేయాలని కోరారు.

# మీడియా పై ఇండియా కూటమి ఆంక్షలు

## టివి ఛానళ్లు, యాంకర్లు, షోల బహిష్కరణ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఎ కూటమిపై పోరాటాన్ని మరింత ముమ్మరం చేసిన ప్రతిపక్ష ఇండియా కూటమి భవిష్యత్ కార్యాచరణపై వేగంగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా కులగణనచేపట్టాలని కొత్త అంశాన్ని తెరపైకి తీసుకువచ్చిన ఇండియా కూటమి తమకు వ్యతిరేకంగా ప్రచారం చేసే మీడియాపై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసుకుంది. ఇందులో భాగంగానే ప్రతిపక్ష పార్టీలకు వ్యతిరేకంగా వార్తలు ప్రసారం చేసే టివి ఛానళ్లు, యాంకర్లు, టివిషోలపై బహిష్కరణ వేటు వేయాలని నిర్ణయం తీసుకున్నాయి. ఈ క్రమంలోనే ఇండియా కూటమిలోని పార్టీలకు చెందిన అధికార ప్రతినిధులు ఎవరూ కొన్ని మీడియా సంస్థల్లో డిబేట్లు, చర్చల్లో పాల్గొనకూడదని నిర్ణయం తీసుకున్నారు. ఇండియా కూటమికి వ్యతిరేకంగా ప్రచారం చేసే మీడియా సంస్థలు, వ్యక్తులపై నిషేధం విధించేందుకు ఇండియా కూటమి సమన్వయ కమిటీకి చెందిన ఒక సబ్ కమిటీ చర్యలు చేపడుతుందని ఢిల్లీలోని శరద్‌పవార్ నివాసంలో నిర్వహించిన భేటీ తర్వాత ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత కెసి వేణుగోపాల్ వెల్లడించారు. ఈ కో ఆర్డినేషన్ కమిటీలోని సబ్ కమిటీ దేశంలోని ఏప ఛానళ్లు, యాంకర్లు, షోలపై నిషేధం విధించాలనే జాబితాను త్వరలోనే సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మీడియాలోని ఒక వర్గం దేశంలోని విపక్ష పార్టీలపై పదే పదే అబద్ధపు ప్రచారాలు, వార్తలు ప్రసారంచేస్తున్నాయని ఇండియా కూటమి నేతలు ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేసిన భారత్ జోడో యాత్రకు కొన్ని మీడియా సంస్థలు తక్కువ కవరేజీ ఇచ్చినట్లు కాంగ్రెస్ విమర్శలు చేసింది. కొన్ని మీడియా ఛానళ్ల కవరేజీ లేకున్నా ప్రజలు, సోషల్ మీడియాలో రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు విశేష స్పందన లభించిందని కాంగ్రెస్ వెల్లడించింది. దేశంలోని పలు ప్రధాన మీడియా సంస్థలు కావాలనే భారత్ జోడో యాత్రను పట్టించుకోలేదని రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్ తీవ్ర విమర్శలు చేశారు. నరేంద్రమోడీకి, బిజెపికి మద్దతు తెలుపుతూ రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర వార్తలను ప్రసారం చేయలేదని ఆరోపించారు. ఒక నెల రోజుల పాటు మీడియా సంస్థల్లోని టివి షోల్లో జరిగే డిబేట్లకు తమ అధికార ప్రతినిధులను పంపకూడదని నిర్ణయించినట్లు కాంగ్రెస్ సీనియర్ నేత రణ్‌దీప్ సూర్జేవాలా వెల్లడించారు.

# లైవ్ రిపోర్టింగ్ చేస్తున్న విలేకరిపట్ల అసభ్య ప్రవర్తన - యువకుడి అరెస్టు!

**మాడ్రిడ్, సెప్టెంబరు 14:** లైవ్ రిపోర్టింగ్ చేస్తున్న విలేకరితో ఓ వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఆమెను అసభ్యంగా తాకుతూ అనుచితంగా ప్రవర్తించాడు. స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా తీవ్ర దుమారం రేపింది. మాడ్రిడ్‌లోని ఓ దుకాణంలో ఇటీవల చోరీ జరిగింది. ఆ ఘటనపై రిపోర్టింగ్ చేసేందుకు స్థానిక క్యూట్రో ఛానల్‌కు చెందిన ఓ మహిళా జర్నలిస్ట్ అక్కడకు వెళ్లారు. దొంగతనం జరిగిన స్టోర్ ముందు నిలుచుని తన టివి చానల్‌కు లైవ్ రిపోర్టింగ్ చేస్తుండగా ఓ వ్యక్తి ఆమె వద్దకు వచ్చాడు. వెనుక నుంచి ఆమెను అసభ్యంగా తాకి వేధింపులకు పాల్పడ్డాడు. ఆమె వాటిని పట్టించుకోకుండా తన రిపోర్టింగ్ కొనసాగించినా ఆ వ్యక్తి మాత్రం అక్కడి నుంచి వెళ్లలేదు. అంతలో ఛానల్‌లో ఉన్న ప్రోగ్రామ్ హోస్ట్ దీని గురించి ఆ విలేకరిని అడగ్గా అప్పుడు ఆమె ఇబ్బంది పడుతూ జరిగిన విషయం చెప్పారు. కానీ, ఆ వ్యక్తి మాత్రం తానేమీ చేయలేదంటూ బుకాయించాడు. అంతటితో ఆగకుండా ఆమెను మళ్లీ తాకే ప్రయత్నం చేశాడు. ఆమె గట్టిగా వ్యతిరేకించడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవడంతో ఈ ఘటనపై తీవ్ర దుమారం రేగింది. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు రెండు రోజుల తర్వాత నిందితుడిని అరెస్టు చేశారు. కాగా ఇటీవల స్పెయిన్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ అధ్యక్షుడు లూయిస్ రుబియాలెస్ ఓ ఫుట్‌బాల్ క్రీడాకారిణిని పెదవులపై ముద్దాడిన ఘటన తీవ్ర వివాదాస్పదమైన వేళ ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం.





# స్కూల్‌కెళ్తున్న విద్యార్థుల పడవ బోల్తా

## 14 మంది చిన్నారులు గల్లంతు

**ముజఫర్‌పూర్, సెప్టెంబరు 14:** బీహార్‌లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ముజఫర్‌పూర్ జిల్లాలో విద్యార్థులు ప్రయాణిస్తున్న ఓ పడవ గురువారం ఉదయం భాగమతి నదిలో బోల్తాపడింది. ఈ ఘటనలో 14మందికిపైగా చిన్నారులు గల్లంతయ్యారు. పోరుగు గ్రామంలో ఉన్న పాఠశాలకు విద్యార్థులు పడవలో వెళ్తుండగా, ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ప్రమాద సమయంలో పడవలో 32 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రమాదం విషయం తెలియగానే స్థానికులు నాటు పడవలతో సహాయక సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు.

ఇప్పటి వరకు మొత్తంగా 18 మంది విద్యార్థులను కాపాడగా, మరో 14 మంది ఆచూకీ గల్లంతైంది. వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ముజఫర్‌పూర్ పర్యటనలోనే ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తంచేశారు.

# ఢిల్లీ పిసిసి చీఫ్‌గా అర్వీందర్‌సింగ్ లవ్లీ బాధ్యతలస్వీకరణ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 14:** ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కొత్తగా నియమితుడయిన అర్వీందర్‌సింగ్ లవ్లీ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అస్థిరపాలననుంచి దేశాన్ని విముక్తిచేసేందుకు పార్టీని ఢిల్లీపరిధిలో మరింత పటిష్టంచేసేందుకు శక్తివంచన లేకుండాపనిచేస్తానని లవ్లీ ఈసందర్భంగా వెల్లడించారు. గతంలో 2015లో ఒకపర్యాయం అర్వీందర్‌సింగ్ లవ్లీని డిపిసిసి అధ్యక్షుడిగా తప్పుకోమని చెప్పడంతో ఆయన పార్టీని వీడి బిజెపిలో చేరారు. అయితే కేవలం తొమ్మిది నెలల్లోనే మళ్లీ కాంగ్రెస్ పార్టీలోచేరారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూప్రాంతంలో ఏర్పాటుచేసిన పార్టీ కార్యక్రమంలో లవ్లీ లాంఛనంగా బాధ్యతలుచేపట్టారు. ఈసందర్భంగా లవ్లీ మాట్లాడుతూ హైకమాండ్ తనకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తానని, తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయబోనని ఆయన అన్నారు. పార్టీని పటిష్టంచేయడంతోపాటు దేశాన్ని బిజెపి అందిస్తున్న అస్థిరపాలననుంచి విముక్తిచేసేందుకు పార్టీ ఆదేశాలు శిరసావహిస్తానని చెప్పారు. దేశాన్ని రక్షించుకునేందుకు ప్రజలందరూ ముందుకురావాలని, రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడోయాత్ర స్ఫూర్తిగా సమిష్టికృషి చేయాలని అన్నారు. షీలా దీక్షిత్ ఆధ్వర్యంలోని ఢిల్లీప్రభుత్వంలో 1998 నుంచి 2013 వరకూ ఆయన కేబినెట్‌మంత్రిగా మూడు పర్యాయాలు పనిచేసారు. తూర్పు ఢిల్లీలోని గాంధీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి ఎన్నికవుతూ వస్తున్న లవ్లీసింగ్ రాజకీయ వర్గాల్లో అత్యంత శక్తివంతమైన సిక్కునేతగా పేరుపొందారు. రవాణా, విద్యాశాఖ, రెవెన్యూ, పట్టణాభివృద్ధి వంటి కీలక మంత్రిత్వశాఖల బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం హైకమాండ్ ఆదేశాలతో ఆయన ఢిల్లీ పిసిసి అధ్యక్షుడి బాధ్యతలను చేపట్టారు.

# 75% ఉద్యోగులను తొలగిస్తా.. ఎఫ్‌బిఐని మూసేస్తా!: వివేక్

**వాషింగ్టన్, సెప్టెంబరు 14:** రిపబ్లికన్ పార్టీ తరఫున అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీ పడుతున్న భారత సంతతి వ్యక్తి వివేక్ రామస్వామి (38) ప్రైమరీ పోటీలో పలు కీలక ప్రతి పాదనలు చేశారు. 2024 ఎన్ని కల్లో తాను గెలిస్తే కేంద్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న వారి లో 75శాతం మందిని తొలగి స్తామని పేర్కొన్నారు. అంతే కాకుండా ఎఫ్‌బిఐ వంటి అనేక సంస్థలను మూసివేస్తానని అన్నారు. ఓ అమెరికన్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన వివేక్, విద్యాశాఖ, ఎఫ్‌బిఐ వంటి విభాగాలే తన లక్ష్యమన్నారు. విద్యాశాఖ, ఎఫ్‌బిఐ, బ్యూరో ఆఫ్ ఆల్కహాల్, పొగాకు, ఆయుధాలు పేలుడు పదార్థాలు, అణు నియంత్రన కమిషన్, ఐఆర్ ఎస్, కామర్స్ డిపార్ట్‌మెంట్స్ లక్ష్యంగా తాను పనిచేస్తానని వివేక్ రామస్వామి పేర్కొన్నారు.' అధికారంలోకి వచ్చిన తొలిరోజు నుంచే పని మొదలుపెడతాం. యేడాది చివరి నాటికి 50 శాతం మంది ఉద్యోగులను తొలగించాలని భావిస్తున్నాం. అయితే ఈ ఉద్యోగుల్లో 30శాతం మంది వచ్చే ఐదేళ్లలో పదవీ విరమణ పొందనున్న విషయాన్ని గుర్తుంచుకోవాలి' అని వివేక్ రామస్వామి అన్నారు. సంఖ్య పెద్దగా కనిపిస్తు న్నప్పటికీ, అందులో ఎటువంటి సందేహం లేదన్నారు. వచ్చే నాలుగేళ్లలో ప్రస్తుతమున్న 22 లక్షల మంది ఉద్యోగుల్లో 75శాతం మందిని తగ్గించడమే తమ లక్ష్యమని వివేక్ రామస్వామి పేర్కొన్నారు.' ఈ పని పూర్తి చేయాలంటే, సలహా దారులు, ఉన్నతాధికారుల్లో పాతుకుపోయిన ఎన్నో అపోహాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇదో కంపెనీలో పనిచేయడంతో సమానం. సిఇఒకు చెప్పకుండా హెచ్‌ఆర్ విభాగం ఎటువంటి నిబంధనలు రూపొందించదు. ఫెడరల్ ప్రభుత్వం కూడా ఇదేవిధంగా పనిచేసుతనంది.

తెలంగాణ ప్రభుత్వం
సాగునీటి పారుదల వలయము,
బాన్సువాడ, కామారెడ్డి జిల్లా
టెండరు ప్రకటన
టెండర్ నోటీసు నెంబర్ 07/2023-24, తేదీ: 12.09.2023 పనులకుగాను రూ.54.42 లక్షలకు. లభ్యమగు తేదీ: 13.09.2023 నుండి 27.09.2023 వరకు టెండర్ ఆహ్వానించనైనది. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్‌ప్లేస్ https://tender.telangana.gov.in లో చూడగలరు.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, I&CADD.,ఇరిగేషన్ సర్కిల్, బాన్సువాడ.
DIPR.No.6609-PP/CL/Advt/1/2023-24, తేదీ: 14.09.2023

# కొట్టుకొస్తున్న వేలాది శవాలు - లిబియా విలయంలో 20వేల మంది మృతి!

**డెర్నా, సెప్టెంబరు 14:** ఆఫ్రికా దేశం లిబియా డేనియల్ తుపాను సృష్టించిన జల విలయం పెను విషాదాన్ని మిగిల్చింది. మెరుపు వరదల ధాటికి వేల మంది కొట్టుకుపోగా, ఇప్పుడు ఆ మృతదేహాలు తీరానికి కొట్టుకొస్తున్నాయి. ఈ ప్రళయంలో మొతనంగా 20వేల మంది వరకు మృతి చెంది ఉంటారని అధికారలు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే దొరికిన మృతదేహాల సంఖ్య 50వేలు దాటేసిన విషయం విదితమే. వరదల ధాటికి రెండు డ్యామ్‌లు కొట్టుకుపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. వరద కారణంగా వేల సంఖ్యలో ఇళ్లు తుడిచిపెట్టుకుపోయాయి. దీంతో ఎటు చూసినా శవాల దిబ్బలే కనిపిస్తున్నాయి. ముఖ్యంగా తూర్పు లిబియాలోని డెర్నా నగరంలో వీధుల్లో మృతదేహాలు గుట్టలుగా పడి ఉన్నాయి. ఇక ఈ వరద వేలాది మందిని సముద్రంలోకి ఈడ్చుకెళ్లింది. ఇప్పుడా మృతదేహాలు తిరిగి తీరానికి కొట్టుకొస్తున్నాయని స్థానిక మంత్రి ఒకరు తెలిపారు. దీంతో సముద్ర తీరం శవాల కుప్పగా మారింది. ఇప్పటికే ఈ విపత్తులో 5,300లకుపైగా మృతదేహాలను అధికారులు గుర్తించారు. వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారు. మొత్తంగా ఈ ప్రళయంలో 18 వేల నుంచి 20వేల వరకు మృతి చెంది ఉండొచ్చని అంచనా వేస్తున్నట్లు డెర్నా మేయర్ అబ్దుల్‌మేనమ్ అల్ ఘైతి మీడియాకు తెలిపారు. డెర్నాలో మృతదేహాలను భద్రపరిచే పరిస్థితి లేకపోవడంతో ఇతర నగరాలోలని మార్చురీలకు తరలిస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము-హుజూరాబాద్, జిల్లా: కరీంనగర్
సంక్షిప్త టెండరు ప్రకటన
లేఖ నెం.E1/373/2023 తేదీ:13.09.2023
హుజూరాబాద్ పురపాలక సంఘ సాధారణ నిధులతో (5) పనులకు సంబంధించిన శిలాఫలకములు, పండల్స్, పూజా సామాగ్రి, సౌండ్ సిస్టం ఏర్పాటు చేయుటకుగాను అర్హత/ఆసక్తి కలిగిన మునిసిపల్ రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లు/అధీకృత డీలర్ల నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. 1. పనుల సంఖ్య: (01) పనులు. 2. టెండర్ల విలువ: 4.00 లక్షలు. 3. బిడ్ డౌన్‌లోడ్ చివరి తేదీ మరియు సమయము: 14.09.2023 ఉదయం 11.30గం. వరకు. 4. బిడ్ డౌన్‌లోడ్ చివరి తేదీ మరియు సమయము: 15.09.2023 మధ్యాహ్నం 2.00గం.వరకు. 5.ప్రొసెసింగ్ డి.డి. సమర్పించుటకు తేదీ మరియు సమయము: 15.09.2023 మ.3.00గం. నుండి. 6. బిడ్లు తెరుచు తేదీ మరియు సమయం: 15.09.2023 సా. 4.00గం. నుండి. ఇతర వివరముల కొరకు www.E-procurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు. సంక్షిప్త టెండరు ప్రకటన: హుజూరాబాద్ పట్టణములో పురపాలక సంఘ సాధారణ నిధులతో FSTP వద్ద గ్రావెల్ రోడ్ వేయుటకుగాను, గణేష్‌నగర్ వద్ద 5.00 hp బోర్ మోటార్ కొనుగోలు, సామాగ్రి కొనుగోలు, బట్టోనికుంట బావికి జాలీ ఏర్పాటుచేయుటకు, RK వెంచర్ నందు RCC పైపులు ఏర్పాటు చేయుటకుగాను అర్హత/ఆసక్తి కలిగిన కాంట్రాక్టర్ల నుండి/అధీకృత డీలర్ల నుండి సీల్డ్ కవర్ల ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. 1. పనుల సంఖ్య: (04) పనులు. 2. పనుల విలువ: 3.40 లక్షలు. 3. టెండరు షెడ్యూల్ దరఖాస్తు స్వీకరణ ప్రారంభ తేదీ: 14.09.2023 ఉ.10.30గం.ల నుండి. 4. టెండర్ షెడ్యూల్ దరఖాస్తు స్వీకరణ చివరి తేదీ: 16.09.2023 మ.2.00గం.ల వరకు. 5. షెడ్యూల్ పొందు తేదీ మరియు సమయం: 16.09.2023 మ.2.00గం.ల నుండి. 6. షెడ్యూల్ సమర్పించు తేదీ మరియు సమయం: 16.09.2023 మ.3.00గం.ల వరకు. 7. షెడ్యూల్ తెరుచు తేదీ మరియు సమయం: 16.09.2023 సా.4.00గం.ల నుండి.
DIPR.No.6618-PP/CL/Advt/1/2023-24 తేదీ: 14.9.2023 సం/-.కమిషనర్, పురపాలక సంఘము, హుజూరాబాద్

# 24 గంటల దీక్షను విరమించిన కిషన్‌రెడ్డి



**తెలంగాణ ప్రజల హక్కులను సిఎం కెసిఆర్ కాలరాస్తున్నారు: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**కిషన్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాన్ని అభినందిస్తున్నా: ఆయనకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేసిన కేంద్ర మాజీమంత్రి ప్రకాష్‌జావ్డేకర్**

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనేక ప్రజా సమస్యలపై బిజెపి అలుపెరగని పోరాటం చేస్తుందని, కానీ పోలీసుల సహాయంతో వీటన్నింటిని సిఎం కెసిఆర్ అణచివేయాలని చూస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిరుద్యోగులను దగా చేసిన బిఆర్ఎస్ సర్కారుకు వ్యతిరేకంగా కిషన్‌రెడ్డి 24గంటల దీక్ష గురువారం సైతం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కొనసాగించారు. బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు 24గంటల పాటు ఈ దీక్షను కొనసాగించారు. గురువారం మాజీ కేంద్ర మంత్రి ప్రకాష్ జావడేకర్ కిషన్‌రెడ్డికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశారు. ఈ సందర్భంగా జావదేకర్ మాట్లాడుతూ కిషన్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాన్ని అభినందించారు. ఈసందర్భంగా కార్యకర్తలు చూపిన తెగువను కూడా అభినందిస్తున్నానన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తే కెసిఆర్ సర్కారుకు సమస్య ఏమిటని ప్రశ్నించారు. కిషన్‌రెడ్డి దీక్షకు కెసిఆర్ భయపడ్డారని, అందుకే పోలీసులను పంపించి దీక్షను భగ్నం చేసేందుకు కుట్ర చేశారన్నారు. వంద రోజుల సమయం ఉందని, కెసిఆర్ అవినీతి, అక్రమాలను ప్రజలకు తెలియజేసే ఉద్యమాన్ని కొనసాగిద్దామన్నారు.

అనంతరం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కులను కెసిఆర్ కాలరాస్తున్నాడన్నారు. నిరసన తెలిపే హక్కు అందరికి ఉందని, కానీ తెలంగాణలో మాత్రమే నిరసన తెలిపే హక్కు లేదన్నారు. నీలాంటి అవినీతి పరులు, నీలాంటి నియంతృత్వ శక్తులను సమాజం చాలామందిని చూసిందన్నారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ముందు ఇలాంటి వారంతా కనుమరుగైపోయారని, రానున్న రోజుల్లో నీ పరిస్థితి కూడా అంతే అన్నారు. శాంతియుతంగా ధర్నాచౌక్ వద్ద 24గంటల నిరాహార దీక్ష చేస్తే మీకు కలిగిన ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు. తొమ్మిది సంవత్సరాలుగా మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చమంటే ఎందుకు ఉలిక్కిపడుతున్నారన్నారు.

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో కూడా ఖాళీలు ఉన్నాయన్నారు. 17 పరీక్షలు పెడితే ఆ పరీక్షలు అన్ని లీక్ అయ్యాయన్నారు. ఈ రోజు ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో టైమ్‌బౌండ్ పెట్టుకుని నెలకు 80వేల ఉద్యోగ నియమక పత్రాలను అందిస్తున్నామన్నారు. ప్రతినెల నా చేతుల మీదుగా మూడు నుంచి నాలుగు వేల మంది అపాయింట్‌మెంట్ లెటర్‌లు ఇస్తున్నాన్నారు. రైతు కూలీలు, పేదరికంలో ఉన్న పిల్లలు ఎలాంటి రెకమండేషన్‌లు లేకుండా కేవలం వారి టాలెంట్ ఆధారంగా ఉద్యోగాలు సంపాదించుకుంటున్నారని, నాపై కెటిఆర్ అర్థంపర్థం లేని విమర్శలు చేస్తున్నారడన్నారు. సకల జనుల సమ్మెకు రాకుండా పారిపోయిన మీ అయ్యను అడుగు కెటిఆర్ అంటూ వ్యాఖ్యానించారు. సాగరహారంలో పారిపోయాడన్నారు. తెలంగాణ కెసిఆర్ జాగీరు కాదని, నాలుగు కోట్ల మంది ప్రజలది అన్నారు. ప్రజల ఆశీస్సులు మాతోనే ఉన్నాయన్నారు. కార్యకర్తలు, ప్రజలే నా గురువుల అన్నారు. మేము అధికారంలోకి రాగానే ఉద్యోగాల క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. యుపిపిఎస్సీ తరహాలో మెరుగైన పద్దతుల్లో తెలంగాణలో ఉద్యోగాలను పక్కాగా నిర్వహించి నిరుగ్యోగ యువతకు ఉద్యోగాలను అందిస్తామన్నారు. యువత ఆకాంక్షల అమలులో మనసా, వాచా చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు. నిన్ని పార్టీ క్యాకర్తలు, సహచరులు, చేసిన పోరాట వీడియోలు చూస్తుంటే ఒళ్లు గగుర్పోడిచేలా ఉందన్నారు. ఇది పోలీసులకు వ్యతిరేకంగా కాదు, కెసిఆర్ కుటుంబానికి వ్యతిరేకంగాచేసిన పోరాటం అని, కార్యకర్తలందరికి సెల్యూట్ చేస్తున్నానన్నారు.

## చంద్రబాబును అరెస్టు చేసిన విధానం సరైనది కాదు

**ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఎమ్మెల్సీ కవితకు నోటీసుల విషయం నాకు తెలియదు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని అరెస్టు చేసిన విధానం సరైనది కాదని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రిని అరెస్టుచేసే విధానం అది కాదన్నారు. ఒకవేళ ఏవైనా ఆరోపణలు ఉంటే నోటీసులు ఇచ్చి పిలిచి ప్రశ్నించాలన్నారు. ఆ తరువాత అరెస్టు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి అరెస్టులోనూ దర్యాప్తు సంస్థలు అదేవిధంగా వ్యవహరించాయన్నారు. ఎక్కడైనాసరే రాజకీయ కక్షలు ఉండొద్దని కిషన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. మరోవైపు ఢిల్లీ మద్యం కుంభకోణంలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు నోటీసులు వచ్చిన విషయం తనకు తెలియదని వెల్లడించారు.



రైతు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న డికె అరుణ

## కుమ్మెర నుంచే ఆరంభమైన కెసిఆర్ పతనం

**మృతి చెందిన రైతు కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి**

**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** కుమ్మెర నుంచే కెసిఆర్ పతనం ఆరంభమైందని, ప్రాజెక్టుల పేరుతో రైతుల నుంచి భూములు తీసుకొని వారికి నష్టపరిహారం చెల్లించకుండా వారి చావులకు ప్రభుత్వం కారణమవుతోందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు నిర్వాసిత రైతు ఆత్మహత్యకు కారకులు నేటి బీఆర్ఎస్ పాలకులేనని, ముమ్మాటికి ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన హత్యనేనన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో పాలమూరు ప్రాజెక్టు పరిధిలో భూములు కోల్పోయి సరైన పరిహారం అందలేదని, ఆత్మహత్యకు పాల్పడిన రైతు అనంత అల్లోజి మృతదేహానికి నివాళులర్పించారు. డికె అరుణ మాట్లాడుతూ ఈ ప్రాంతం బాగుపడుతుందని గొప్పగా ప్రచారం చేసిన ఈ ప్రభుత్వానికి రైతులు భూములు అప్పగిస్తే వారిని గడ్డిపూస లెక్క భావించి సరైన పరిహారం ఇవ్వకుండా వారి బతుకులను రాష్ట్ర ప్రభుత్వం చిత్తచేస్తోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పాలమూరు ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన నిర్వాసితులు ఆత్మహత్యలకు పాల్పడటంలో మొదటి ముద్దాయి ముఖ్యమంత్రినని ఆమె గుర్తు చేశారు. అల్లోజి కుటుంబానికి న్యాయం జరిగే వరకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని, హైకోర్టుకు తప్పుడు పత్రాలు సమర్పించిన అధికారులు, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పూర్తి బాధ్యత వహించి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. అనంతరం జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ నిర్వాసిత రైతు కుటుంబానికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తేనే అంత్యక్రియలు జరుగుతాయని, లేదంటే ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం తన 5 ఎకరాల భూమి అవసరం ఉంటే మిగతా 14 ఎకరాలు ఎవరి కోసం లాక్కున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండ మణెమ్మ, దీలిప్‌చారి, పార్లమెంట్ కన్వీనర్ బుసిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## రెగ్యులరైజ్ కోసం కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పెన్‌డౌన్

**హైదరాబాద్ (గోషామహల్), సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ కోఠిలోని మహిళా విశ్వ విద్యాలయంలో అధ్యాపకులు పెన్‌డౌన్ చేసి ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 14 వందల మంది కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని అధ్యాపకులు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామి అమలుచేయాలన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత కెసిఆర్ కాంట్రాక్ట్ వ్యవస్థ లేకుండా చేస్తానని హామి ఇచ్చారని దాని ప్రకారమే అందరిని రెగు ్యలరైజ్ చేయాలని తెలిపారు. తాము గత 30 సంవత్సరాలుగా టీచింగ్ చేస్తూ ఎంతో మంది నిరు పేదలకు విద్యను అందిస్తున్నామని, అయినా తమకు న్యాయం జరగడంలేదని ఆవేధన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా విధులను బహిష్కరించి పెన్‌డౌన్ చేసినా ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణ మన్నారు. తక్షణమే డిమాండ్లను ప్రభుత్వమే నెరవేర్చాలని కోరారు. లేకుంటే విశ్వ విద్యాలయంలో విద్యను నిలిపి వేసి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమాలు చేస్తామని పలువురు అధ్యాపకులు హెచ్చరించారు.

## భారీగా బంగారం పట్టివేత.. ఇద్దరి అరెస్టు

**హైదరాబాద్ (శంషాబాద్), సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** శంషాబాద్ విమానాశ్రయంలో అక్రమంగా బంగారాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. గురువారం ఉదయం విదేశాల నుండి వచ్చిన ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా కస్టమ్స్ అధికారులు వారిని గుర్తించి పట్టుకున్నారు. వారిని తనిఖీ చేయగా వారి వద్ద కిలో 218 గ్రాముల బంగారం లభించింది. దానిని స్వాధీనం చేసుకున్న కస్టమ్స్ అధికారులు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం వారిని ఆర్జిఐఏ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## తుపాకీతో వృద్ధురాలిని బెదరించి 8 తులాల బంగారం ఎత్తుకెళ్లిన ఆగంతకుడు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** ఓ అగంతకుడు తుపాకీతో వృద్ధ మహిళలను బెదిరించి 8 తులాల బంగారం ఎత్తుకెళ్లిన సంఘటన సిద్దిపేట జిల్లా కేంద్రం లోని సుడా కార్యాలయం సమీపంలో గురువారం జరిగింది. త్రీటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుడా కార్యాలయం సమీపంలోని అపార్ట్‌మెంట్‌లో నాగలక్ష్మి వృద్ధురాలు కూతురు, అల్లుడుతో కలిసి నివాసముంటున్నారు. ఈ క్రమంలో కూతురు, అల్లుడు వృత్తిరీత్యా వైద్యులు కావడంతో విధినిర్వహణలో భాగంగా వారు ఆసుపత్రికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేనిసమయంలో నాగలక్ష్మిని అగంతకుడు తుపాకీతో బెదరించి సుమారు 8 తులాల బంగారం దోచుకెళ్లినట్లు తెలిపారు. ఈ మేరకు బాధితుల ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



ఒయు ఆర్ట్స్‌కాలేజ్ ముందు మానవహారం నిర్వహించి నిరసన తెలుపుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

## రెగ్యులరైజ్ చేసేవరకు సమ్మె కొనసాగిస్తాం

**ఒయు కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు**

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** తమను రెగ్యూలరైజ్ చేసేవరకు సమ్మె కొనసాగిస్తామని ఓ.యూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు హెచ్చరించారు. రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లో సెల్ఫ్‌ఫైనాన్స్, బడ్జెట్ కోర్సులో పనిచేస్తున్న కాంట్రాక్ట్ టీచర్లను రెగ్యూలరైజ్ చేయాలని ఓ.యూలోని కాంట్రాక్ట్ టీచర్లు గురువారం పెన్‌డౌన్, చాక్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్ట్స్ కాలేజ్ వద్ద మానవహారం నిర్వహించి నిరసన చేపట్టారు. ఈ నిరసన 10 రోజులుగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ అధ్యక్షుడు డా. ధర్మతేజ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తమను రెగ్యూలరైజ్ చేస్తామని హామినిచ్చారని ఆయన హామిని నిలబెట్టుకోవాలని కోరారు. తమ సమ్మెవల్ల విధ్యాభోదన కుంటుపడిందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి యూనివర్సిటీ కాంట్రాక్ట్ టీచర్స్‌ను రెగ్యూలరైజ్ చేయాలని కోరారు. రెగ్యూలరైజ్ చేయకుంటే టీచింగ్, నాన్‌టీచింగ్, విధ్యార్థులతో కలిసి వర్సిటీలల్లో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో డా.వేల్పుల కుమార్, రేష్మా రెడ్డి, సీమర్ల విజయేందర్ రెడ్డి, రామేశ్వర్‌రావు, ఓ.కృష్ణయ్య, స్రవంతిరెడ్డి, సత్యం, వెంకటేశ్వర్లు, సిహెచ్ వెంకటేష్, రమేష్, కిరణ్, నరేందర్‌రెడ్డి, ప్రేమ్ కుమార్, అశోక్, మాధవి, రాజు, మల్లారెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రెండోరోజు ఆందోళనలు

● **సైబర్‌టవర్స్ వద్ద ఐటి ఉద్యోగులు ప్రదర్శన**

**హైదరాబాద్(గచ్చిబౌలి), సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసిస్తూ ఐటి ఉద్యోగులు రెండవ రోజు తమ ఆందోళనను కొనసాగించారు. వీ ఆర్ విత్ సిబిఎన్ అంటూ హైటెక్‌సిటీలో ప్రదర్శన నిర్వహించిన ఐటి ఉద్యోగులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాగా చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ బుధవారం హైటెక్‌సిటీ పరిధిలో భారీఎత్తున ఐటి ఉద్యోగులు ఆందోళనకు పూనుకోవడంతో గురువారం ముందుజాగ్రత్త చర్యగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఐటి కారిడార్ కావడం, ట్రాఫిక్ ఇబ్బందుల నేపథ్యంలో పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా పెద్ద ఎత్తున బలగాలను మోహరించి భద్రతను పర్యవేక్షించారు. కాగా సాయంత్రం సమయంలో పల వురు ఐటి ఉద్యోగులు, ఇతరులు సైబర్ టవర్స్ వద్ద ఆందోళనకు దిగేందుకు రాగా, వెంటనే స్పందించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సుదీర్ఘకాలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు ఎన్నో ఐటి సంస్థలను నగరానికి తీసుకువచ్చి, నగరంలో ఐటి రంగం అభివ ృద్ధికి బాటలు వేశారని, అటువంటి నాయకుడిమీద అవినీతిమరకలు అంటించేందుకు ప్రయత్నిస్తూ అక్రమంగా జైలుకు పంపించారని పలువురు ఉద్యోగులు నినదించారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని, వెంటనే ఆయన మీద పెట్టిన కేసులను ఎత్తివేసి, చంద్రబాబును జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు కృషి కారణంగానే నేడు లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు లభించాయని, తమ జీవితాల్లో వెలుగులు నింపిన చంద్రబాబుకు అండగా ఉంటామని అన్నారు. కాగా సైబర్ టవర్స్ చౌరస్తా వద్ద ఐటి ఉద్యోగులు ఆందోళన చేసే అవకాశం ఉందని సమాచారం ఉండడంతో ఉదయం నుంచే పోలీసులు భారీ ఎత్తున బలగాలతో బందోబస్తు చేపట్టారు. సాయంత్రం ఆందోళన చేపట్టేందుకు వచ్చిన పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



ఆందోళన చేపట్టిన వారిని అరెస్టు చేస్తున్న పోలీసులు

**ఒయులో నల్లబ్యాడ్జీలతో నిరసన**

**హైదరాబాద్ (తార్నాక):** ఎపి మాజీ సిఎం చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఉస్మానియా యూని వర్సిటీలో చంద్రబాబునాయుడు అభిమాన సంఘం జాతీయ అధ్యక్షుడు, ఒయు పరిశోధక విద్యార్థి, జర్నలిస్టు తలారి శ్రీనివాసరావు ఆద్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామిక అరెస్టును చూడలేమంటూ కళ్లకు గంతలుకట్టుకొని నిరసన తెలిపారు. చంద్రబాబును వెంటనే విడుదలచేయాలని తలారి డిమాండ్ చేశారు.

## జి-20 సమావేశాలు అద్భుతమైన ఆవిష్కరణలు చేశాయి

**రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి నిరంతరంగా కొనసాగనున్న ప్రజాఉద్యమాలు: పార్టీ ఎంపి డా.లక్ష్మణ్**

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** నాలుగు కోట్ల ప్రజలకోసమైతే అది బిజెపి ప్రభుత్వం మాత్రమేనని, తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడానికి నిరంతరం మా ప్రజా ఉద్యమాలు సాగుతూనే ఉంటాయని పార్లమెంటరీ బోర్డు సభ్యులు, రాజ్యసభ సభ్యులు ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. గురువారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. జి 20 సమావేశాలు ఒక అద్భుతమైన ఆవిష్కరణలు చేశాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి అధ్యక్షతన జరిగిన సమావేశాలు నభూతో న భవిష్యత్ అన్నట్లుగా జరిగాయన్నారు. ఉక్రెయిన్, రష్యా ఆక్రమణలను ఈసమావేశం ఖండించింది. చైనా విస్తరణ వాదాన్ని అడ్డుకోవడం లక్ష్యంగా ఈ సమావేశాలు జరిగాయన్నారు ఢిల్లీ డిక్లరేషన్ కూడా అన్ని దేశాలు మహాఅద్భుతమని అన్ని దేశాలు కొనియాడాయన్నారు. భారత పౌరులుగా మనందరం గర్వించదగిన విషయం అన్నారు. ఈ సమావేశాల అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడి బిజెపి జాతీయ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ఘనస్వాగతం లభించిందని, జాతీయ నాయకులు, పార్లమెంటరీ బోర్డు సభ్యులు, ఎన్నికల కమిటీ సభ్యులు ఘనంగా మోడిని సత్కరించారన్నారు. ఒదొక అద్భుత ఘట్టమని జెపి నడ్డా అన్నారు. బిజెపికి, నరేంద్రమోడికి అంతర్జాతీయంగా పేరు వస్తుంటే, ఆదరణ పెరుగుతుంటే విపక్షాలు జీర్ణియించుకోలేపోతున్నాయని అన్నారు. స్వాతంత్ర్య వచ్చిన తరువాత ప్రభుత్వాల కంటే మోడి తొమ్మిది సంవత్సరాల పాలన భిన్నంగా అభివృద్ధివైపు సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గొడుగు కింద పార్టీలన్ని ఏకమైన ఏజెండా, నాయకత్వం లేకుండా ఎవరికి వారే యమునా తీరే అని మోడిని విమర్శించడం, నిద్రలో కూడా నరేంద్రమోడిని కలవరిస్తున్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావాలని, కాంగ్రెస్ పార్టీ కావాలనే టిఆర్ఎస్, బిజెపి ఒక్కటనే విచిత్ర ప్రచారాన్ని చేస్తున్నది, ఇదంతా కాంగ్రెస్, టిఆర్ఎస్‌మైండ్ గేమ్ ఆడుతుందన్నారు. ప్రజల్లో అయోమయం గురిచేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారన్నారు. బిజెపి చిత్తశుద్ధి తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో లేకపోయినా తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచి, పార్లమెంటులో తెలంగాణ బిల్లు తెచ్చి ఆమోదించేలా చేసిందన్నారు. బిజెపి ఏనాడు కూడా టిఆర్ఎస్‌తో కలువదని, భవిష్యత్తులో కూడా కలవదన్నారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలది తల్లిబిడ్డల సంబంధం అన్నారు. పెంపుడు కొడుగు పార్టీగా మజ్లీస్ పార్టీ వారధిగా వ్యవహరిస్తున్నారన్నారు. బిజెపిని ఎదుర్కొవడానికి కాంగ్రెస్, టిఆర్ఎస్ మద్య మజ్లీస్ పార్టీ రాయభారం నడుపుతున్నదన్నారు. బిఆర్ఎస్ పార్టీ దేశంలో బిజెపిని ఓడించేందుకు కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక సాయం చేసింది కెసిఆర్ అన్నారు. పార్లమెంటులో ప్రతి బిల్లును కాంగ్రెస్‌తో కలిసి టిఆర్ఎస్ అడ్డుకున్న విషయం ప్రజలందరూ చూశారన్నారు. బిజెపిని ఓడించేందుకు టిఆర్ఎస్‌తో కలిసామని కమ్యూనిట్లు అంటున్నారన్నారు. కెసిఆర్, కెటిఆర్‌లు తోలు బొమ్మలని, వీళ్లను ఆడించేంది మజ్లీస్ ఓవైసీలు అన్నారు.

## బిసిలకు 50 శాతం సీట్లు కేటాయించాలి

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిసిలకు 50 శాతం సీట్లు కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలోని లయన్స్ క్లబ్‌లో విలేఖరుల సమావేశంలో ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చాలా నియోజకవర్గాలలో ప్రజాబలం కలిగిన బిసి నాయకులను పక్కకునెట్టి అగ్రకుల నాయకులకు పెట్టుబడిదారులకు అడిగే పార్టీలో టికెట్లు కేటాయిస్తున్నాయని నియోజకవర్గంలో 60శాతానికి పైగా బిసిలు ఉన్నారని సామాజిక న్యాయస్పూర్తితో జనాభా దామాషా ప్రకారం పాలనలో వాటా కావాలని డిమాండ్ చేశారు. ఇది ప్రజాస్వామ్య దేశమని జనాబా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ రాజకీయ ఆర్థిక పారిశ్రామిక రంగాలలో బిసిలకు సమానవాటా చెందాలని లేనిఎడల వచ్చే ఎన్నికలలో బిసిలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఏడుశాతం ఉన్న అగ్రకులాల వాళ్లు అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో 90శాతం వాటా పొందుతున్నారని 93 శాతం ఉన్న బహుజనులు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 18 జిల్లాల నుండి ఈ సామాజిక వర్గానికి చెందిన ఒక్క ఎమ్మెల్యే కూడా లేదని ఇది ప్రజాస్వామ్య స్పూర్తికి గొడ్డలిపెట్టని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో అన్ని జనరల్ స్థానాల్లో బిసి అభ్యర్థులను బరిలోకి దింపుతామన్నారు. కార్యక్రమంలో బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రసత్య నారాయణ, విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ, బిసి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కృష్ణుడు, జహంగీర్‌పాషా, నిరం జన్, సురభి, విజయ్‌కుమార్, గోపాల్, రామస్వామి, గౌరిశంకర్, కట్ట మురళి సురభి రఘు, నెక్కొండ చారి, శివరాములు, ఆలూరు నర్సిములు, శ్రీనివాస్, వెంకటేష్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి ఆర్.కృష్ణయ్య

## జూబ్లీహిల్స్‌లో ప్రేయసి కోసం తప్పతాగి తన్నుకున్నారు..

**ఘర్షణ పడినవారిలో ఎపి మాజీ డిజిపి కుమారుడు**

**హైదరాబాద్ (ఫిల్మ్‌నగర్), సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** ఇద్దరూ మాజీ స్నేహితులు మాజీ ప్రేయసి విషయంలో తప్పతాగి ఎదురుపడి పరస్పరం దాడి చేసుకున్న ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏపీ మాజీ డిజిపి గౌతమ్ సవాంగ్ కుమారుడు డేవిడ్ సవాంగ్, సిద్ధార్థ్ మాజీ స్నేహితులు. డేవిడ్ మాజీ ప్రియురాలు విషయంలో సిద్ధార్థ్‌తో ఘర్షణ జరిగి పలుమార్లు గొడవలు జరిగాయి. ఇదిలా ఉండగా జూబ్లీహిల్స్‌లోని రోడ్డు నెంబర్ 40 జీరో ఫబ్‌లో బుధవారం అర్ధరాత్రి డేవిడ్, సిద్ధార్థ్ తప్పతాగి ఎదురుపడ్డారు. మాటమాట పెరిగి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో వాళ్ళిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్న సిఐ పి.రవి ప్రసాద్ మాట్లాడుతూ దాడికి సంబంధించి డేవిడ్ సవాంగ్, సిద్ధార్థ్ పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారని, కేసు దర్యాప్తులో ఉందని తెలిపారు. ఘటనకు సంబంధించిన సీసీ పుటేజ్‌లను పరిశీలిస్తున్నామని సీఐ తెలిపారు.




ధర్నాలో ప్రసంగిస్తున్న బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్

## ఆరోగ్య తెలంగాణ కోసం పోరాడుదాం

**బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్**

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు లేని ఆరోగ్య కరమైన తెలంగాణ కోసం పోరాడుదామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ పిలుపునిచ్చారు. గురువారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ముస్లిం యు నైటెడ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డ్రగ్ కల్చర్, మర్డర్ కల్చర్, వడ్డీ వ్యాపారాలను పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరై ఆర్ఎస్ ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్ కల్చర్, మర్డర్ కల్చర్ విపరీతంగా పెరిగిపోయినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. హైదరాబాద్ నగరంలో మత్తుపదార్థాల సరఫరా వ్యాపారం కోట్లలో జరుగుతోందని, దీనిని అరికట్టటంలో ప్రభుత్వం, నార్కోటిక్స్ డిపార్ట్‌మెంట్ పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. విద్య, వైద్యం, ఉపాధిపై ప్రభు త్వానికి చిత్తశుద్ధిలేదని, కేవలం మద్యం అమ్మకాలపై వచ్చే ఆదాయం పైనే దృష్టిపెట్టి, ప్రజలను మద్యానికి బానిసలుగా తయారుచేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల సంస్కృతిని శాశ్వతంగా నివారించాలని డిమాండ్ చేశారు.

# 20 నుంచి ఎడ్‌సెట్, పిఇసెట్ కౌన్సెలింగ్

## 19న నోటిఫికేషన్ జారీ.. 30 నుంచి క్లాసులు ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఈడీ కోర్సుల్లో చేరడానికి నిర్వహించిన ఎడ్‌సెట్-2023 కౌన్సెలింగ్ ఈ నెల 20 నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈ నెల 19న జారీ చేయనున్నారు. అలాగే ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన పీఈసెట్-2023 కౌన్సెలింగ్ కూడా ఈ నెల 20 నుంచే ప్రారంభం కానుందని.. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను సైతం ఈ నెల 19న జారీ చేయనున్నట్టు అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ రెండు సెట్స్‌ల అడ్మిషన్ల కోసం అడ్మిషన్ల కమిటీ తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్‌కే మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ రమేష్ బాబు పాల్గొన్నారు. ఎడ్‌సెట్-2023 కౌన్సెలింగ్ నోటిఫికేషన్‌ను ఈ నెల 19న జారీ చేస్తారు. 20 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తారు. 20 నుంచి 30 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. ఈ నెల 25 నుంచి 29 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. అక్టోబర్ 2న అర్హులైన అభ్యర్థుల లిస్టును ప్రకటించి కరక్షన్స్‌కు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లను అక్టోబర్ 3 నుంచి 5 వరకు అవకాశం కల్పించారు.
అక్టోబర్ 6న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ ఆప్షన్స్ అవకాశం కల్పించారు. అక్టోబర్ 9న ఫేజ్-1 సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన విద్యార్థులు అక్టోబర్ 10 నుంచి 13 వరకు కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కాలేజీల్లో చేరాల్సి ఉంది. అక్టోబర్ 30 నుంచి క్లాసులు ప్రారంభం కానున్నాయి.

**పిఇసెట్-2023 కౌన్సెలింగ్ వివరాలు..**

పీఈసెట్-2023 కౌన్సెలింగ్ నోటిఫికేషన్‌ను ఈ నెల 19న జారీ చేస్తారు. 20 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తారు. 20 నుంచి 25 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. ఈ నెల 24, 25న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు.
ఈ నెల 27న అర్హులైన అభ్యర్థుల లిస్టును ప్రకటించి కరక్షన్స్‌కు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లను ఈ నెల 28, 29 తేదిల్లో అవకాశం కల్పించారు. ఈ నెల 30న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ ఆప్షన్స్ అవకాశం కల్పించారు. అక్టోబర్ 3న ఫేజ్-1 సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన విద్యార్థులు అక్టోబర్ 4 నుంచి 7 వరకు కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కాలేజీల్లో చేరాల్సి ఉంది. అక్టోబర్ 30 నుంచి క్లాసులు ప్రారంభం కానున్నాయి.



## ఖమ్మం పాత కలెక్టరేట్ వద్ద మెడికల్ కళాశాల

### ప్రారంభించిన మంత్రులు హరీశ్‌రావు, అజయ్‌కుమార్

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:** ఖమ్మం నగరంలోని పాత కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. మమత హాస్పిటల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మమత మెడికల్ కళాశాల భవనం సిల్వర్ జూబ్లీ బ్లాక్‌ను వారు ప్రారంభించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, మమత వైద్య విద్యా సంస్థల ఫౌండర్ పువ్వాడ నాగేశ్వరరావు 85వ జన్మదిన వేడుకలు, మమత వైద్య విద్యా సంస్థల రజతోత్సవ వేడుకల్లో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పువ్వాడ నాగేశ్వరరావు కేక్ కట్ చేశారు. అనంతరం వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్‌టిసి బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలపడం హర్షణీయం

### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** ఆర్‌టిసి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ రూపొందించిన బిల్లుకు గవర్నర్ తమిళ సై ఈ రోజు ఆమోదం తెలపడం హర్షణీయం అని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపి బండి సంజయ్‌కుమార్ అన్నారు. గవర్నర్ తమిళి సై కార్మికుల పక్షపాతి, వాళ్లను భవిష్యత్తులో ఏ ఇబ్బంది రాకూడదానే ఉద్దేశ్యంతోనే ఆ బిల్లును పూర్తిగా అధ్యయనం చేసి అందులోని లోపాలను ఎత్తిచూపారన్నారు. ఇది జీర్ణించుకోలేక కెసిఆర్ గవర్నర్‌కు లేనిపోని దురుద్దేశ్యాలు ఆపాదిస్తూ కించపరిచే కుట్రకు తెరలేపారన్నారు. ఆర్‌టిసి కార్మికుల్లో లేనిపోని అపోహాలు సృష్టించారన్నారు. అయినప్పటికీ గవర్నర్ వెరవేలదన్నారు. ఓట్ల కోసం తూతూ మంత్రంగా బిల్లును రూపొందించి ఎన్నికలయ్యాక కార్మికులను రోడ్డున పడేయాలనుకున్న కెసిఆర్ కుట్రలను అడ్డుకుని బిల్లులోని లోపాలను సరిదిద్దేలా చేసిన గవర్నర్‌కు, ఆర్‌టిసి కార్మికుల పక్షాన, తెలంగాణ పక్షాన దన్యవాదాలు తెలుపుతున్నా అన్నారు. తక్షణమే ఆర్‌టిసి విలీన ప్రక్రియను ప్రారంభించాలని, ఈ విషయంలో కెసిఆర్ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.

## భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దు

### సిబిఐ కౌంటర్ దాఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 14:** మాజీ మంత్రి వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డికి మధ్యంతర బెయిల్ ఇవ్వొద్దని కోర్టును సిబిఐ కోరింది. భాస్కర్‌రెడ్డికి బెయిల్ నిరాకరిస్తూ ఈనెల 4న హైకోర్టు తీర్పును ఇచ్చింది. దీంతో భాస్కర్ంరెడ్డి సిబిఐ కోర్టులో కొత్తగా పిటీషన్ వేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు 15 రోజుల మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోర్టును కోరారు. భాస్కర్‌రెడ్డి మధ్యంతర బెయిల్ పిటీషన్‌ను కొట్టివేయాలని కోరుతూ సిబిఐ కౌంటరు దాఖలు చేసింది.
ఎపి సిఎం జగన్‌కు భాస్కర్‌రెడ్డి సన్నిహిత బంధు వని... బయటకు వస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని ఇటీవల హై కోర్టులో బెయిల్ పిటీషన్‌ను సిబిఐ గట్టిగా వ్యతిరేకించింది. భాస్కర్‌రెడ్డి మధ్యంతర బెయిల్ పిటీషన్‌పై సిబిఐ కోర్టులో శుక్రవారం విచారణ జరగనుంది.

## తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది

### కెవిపి రామచంద్రరావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 14:** తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని ఆ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు కెవిపి రామచంద్రరావు పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని తెలిసి శత్రువులు లేనిపోని భయాందోళనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులు లేనిపోని అపోహాలు సృష్టిస్తున్నారని కెవిపి ఓ ప్రకటన విడుదల చేశారు. బిఆర్ఎస్ వలలో పడి కాంగ్రెస్‌కు నష్టం చేసే పనిచేయకూడదని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. త్వరలోనే తనపై వచ్చిన విమర్శలకు సమాధానం చెబుతానన్నారు. సొంత పార్టీపైనో... మరో పార్టీపైనో విమర్శలు చేస్తూ కాలం గడపడం సరైంది కాదన్నారు. హైదరాబాద్ కేంద్రంగా జరిగే సిడబ్ల్యూసీ సమావేశాలను ప్రతి కార్యకర్త విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాలో నరనరాన కాంగ్రెస్ రక్తం ఘోషిస్తుందని, 1978 నుంచి కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలు,ఆశయాలను కొనసాగిస్తున్నా, 33 ఏళ్ల వయసులో గాంధీ భవన్ ఇంచార్జిగా పనిచేశా. ఎన్ని ఇబ్బందులకు గురైనా నేను,దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్‌లోనే ఉండాలని 1996లో శపథం తీసుకున్నాం' అని కెవిపి వెల్లడించారు.

## లక్ష వినాయక మట్టివిగ్రహాల పంపిణీ

### హెచ్‌ఎండిఎ గణపతిని ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్

### ఈసారి 40 కేంద్రాల్లో విగ్రహాల పంపిణీ

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** పర్యావరణ హితం కోసం గత ఆరు సంవత్సరాలుగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ తన వంతు బాధ్యతలను నిర్వహిస్తుంది. ప్రతి యేటా లక్ష మట్టి వినాయక ప్రతిమతలను హెచ్‌ఎండిఎ ఉచితంగా ప్రజానీకానికి పంపిణీ చేస్తుంది. ఈ యేడాది లక్ష వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. గురువారం మంత్రి కెటిఆర్ మరో మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వినోద్‌కుమార్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజులతో కలిసి ప్రారంభించారు. అనంతరం తెలంగాణ సచివాలయంలో ఎంఎయుడి స్పెషల్ సిఎస్ హెచ్‌ఎండిఎ కమిషనర్ అరవింద్‌కుమార్ ఆధ్వర్యంలో హెచ్‌ఎండిఎ అధికారులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి వినాయక ప్రతిమను అందించారు. గురువారం నుంచి నాలుగు రోజులు పాటు 40 కేంద్రాలలో హెచ్‌ఎండిఎ వినాయక ప్రతిమతలను హెచ్‌ఎండిఎ యంత్రాంగం పంపిణీ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఎంఎయుడి స్పెషల్ చీఫ్ సెక్రటరి, మెట్రో పాలిటన్ కమిషనర్ అరవింద్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, హెచ్‌ఎండిఎ అర్బన్ ఫారెస్టు డైరక్టర్ బి.ప్రభాకర్, హెచ్‌ఎండిఏ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్‌రెడ్డి, సూపరింటెంట్ ఇంజనీర్ పరంజ్యోతిలు పాల్గొన్నారు.

**వార్డుకు 2,500 ప్రతిమల పంపిణీ: కమిషనర్ రోనాల్డ్ రోస్**

వినాయక చవితి పండగ సందర్భంగా పర్యావరణ పరిక్షణ కోసం జిహెచ్‌ఎంసి పరిధిలో మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గురువారం ప్రారంభమైన విగ్రహాల పంపిణీ ఈనెల 17వ తేది వరకు పంపిణీ చేయనున్నట్లు జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ఒక ప్రకటనలో తెలిపారు. వార్డుకు 2500 చొప్పున ఉచితంగా మట్టి విగ్రహాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక సర్కిల్‌కు ఒక ఏఎంఒహెచ్‌ను ఇంచార్జ్‌గా, ప్రతివార్డుకు వార్డు ఆఫీసర్‌ను ఇంచార్జ్‌గా నియమించినట్లు కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నప్రధాన కార్యదర్శి శాంతికుమారికి మట్టి వినాయకుడిని అందించారు.

## డివిడెంట్ కింద రూ.1,831 కోట్ల చెక్కు అందించిన ఎల్ఐసి



**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త :** డివిడెంట్ కింద 1,831.09 కోట్ల రూపాయలను కేంద్రానికి ఎల్ఐసీ అందించింది. ఈ మేరకు ఎల్ఐసీ ఛైర్ పర్సన్ సిద్ధార్థ మొహంతి గురువారం ఈ మొత్తానికి చెక్కును కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారమన్‌కు అందించారు. కార్పొరేట్ వ్యవహారాలకు సంబంధించి భారత ప్రభుత్వ డివిడెంటు వాటాగా దీన్ని సమర్పించారు. ఇటీవల జరిగిన ఎల్ఐసీ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు వాటాదారుల ఆమోదం లభించింది. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ ఎంపి తంగిరాల, ఎల్ఐసీ ఎండి ఎం జగన్నాథ్, నార్త్ జోన్ జెడ్ఎం జెపిఎస్ బజాజ్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఎల్ఐసీ ఏర్పాటై 67 సంవత్సరాలు పూర్తి అయింది. ఎల్ఐసీకి ఈ ఏడాది మార్చి నాటికి 40,81,326.41 కోట్ల రూపాయల లైఫ్ ఫండ్‌తో భారతీయ జీవిత బీమా రంగ మార్కెట్ లీడర్‌గా ఎల్ఐసీ కొనసాగుతోంది.

**హైదరాబాద్ డివిజనల్ కార్యాలయంలో హిందీ డే వేడుకలు**

హైదరాబాద్ ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయంలో హిందీ డే వేడుకలు జరిగాయి. ఈ వేడుకలను ఎల్ఐసీ అధికారి రాజిబ్ బిశ్వాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో హిందీ ప్రాముఖ్యత గురించి వివరించారు. 1949 సెప్టెంబరు 14వ తేదీన భారత రాజ్యాంగ సభ హిందీని జాతీయ భాషగా ప్రకటించిందన్నారు. హిందీ భాష వాడకాన్ని పెంచడమే ఈ జాతీయ హిందీ దినోత్సవ లక్ష్యమని చెప్పారు. దీన్ని పురస్కరించుకుని హైదరాబాద్ సచివాలయం సమీపంలో దీపాలు వెలిగించి మేనేజర్ జిలానీ బాషా ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఎం వెంకటరమణ, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, నిర్మల్, సిరిసిల్ల, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, కామారెడ్డి, ఆసిఫాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో శుక్రవారం నుండి శనివారం వరకూ భారీగా వానలు పడతాయని పేర్కొంది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను ప్రకటించింది. కాగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. ఆసిఫాబాద్, భూపాలపల్లి, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు పడ్డాయి. గడచిన 24 గంటల్లో తెలంగాణలోని ములుగు జిల్లాలో 28.8 మిల్లీ మీటర్లు, భూపాలపల్లిలో 32.8 మిల్లీ మీటర్లు, ఆసిఫాబాద్‌లో 46.2 మిల్లీ మీటర్లు, మంచిర్యాల జిల్లాలో 46.5 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డయింది.

## ప్రశాంతంగా ముగిసిన జెఎల్ పరీక్షలు

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ప్రకటించింది. జేఎల్ పరీక్షలను ఈ నెల 12 నుంచి 14 వరకు నిర్వహించినట్టు కమిషన్ తెలిపింది. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న 516 జేఎల్ పోస్టుల భర్తీ కోసం గత ఏడాది డిసెంబర్ 9న నోటిఫికేషన్ నంబర్ 22-2022ను జారీ చేసింది. ఇందుకు సంబంధించిన మొత్తం 516 పోస్టులకు గానూ 58,952 మంది దరఖాస్తు చేసుకున్నారు.

## ఇదే తెలంగాణకు అసలు విమోచనం

### ఎమ్మెల్సీ కవితకు ఇడి నోటీసులపై ఎంపి ధర్మపురి అరవింద్ ట్వీట్

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడి) సమన్లు జారీ చేయగానే బిజెపి ఎంపి ధర్మపురి అర వింద్ ట్విట్టర్‌లో స్పందించారు. ఇదే తెలంగాణాకు అసలు సిసలైన విమోచనం అన్నారు. కవిత శుక్రవారం విచారణకు హాజరు కావాలంటూ ఇడి తాజాగా నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే అరవింద్ ట్వీట్ చేశారు. మార్చిలో ఇడి మూడుసార్లు ఆమెను విచారించిన సంగతి తెలిసిందే.



అసెంబ్లీలో ఇచ్చిన హామీని అమలుచేయాలని నినదిస్తున్న కార్మికులు

## సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

### ప్రభుత్వ మధ్యాహ్నభోజన కార్మికుల సంఘం

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కెసిఆర్ మధ్యాహ్న భోజన వంట కార్మికులు నెలకు మూడువేలు చెల్లిస్తామని ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్నభోజన వంటకార్మికుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వడ్ల హన్మాండ్లుచారి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకమైన మధాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న వంటకార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే ఇస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. 2022 మార్చి 15న అసెంబ్లీ సమూవేశంలో వంటకార్మికులకు రెండువేల రూపాయలు పెంచి నెలకు 3వేలు ఇస్తామని సిఎం కెసిఆర్ ప్రకటించారన్నారు. దానికి సంబంధించిన జీవోనెంబర్ 8ను విడుదల చేసినప్పటికీ అధికారులు దాన్నిఅమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా సిఎం మానవతా దృక్పథంతో పెంచిన వేతనాలు వెంటనే అందించాలని లేకుంటే తమ డిమాండ్ల సాధనకు నిరసన కార్యక్రమాలు చేయడంతోపాటు సమ్మెకు సైతం వెళ్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో ఉపాధ్యక్షురాలు జి.సంతోష, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మంజుల, ప్రధాన కార్యదర్శి డి.బాబాయిలతోపాటు వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రూ.10.57 లక్షల కోట్ల బకాయిలు రద్దు

**హైదరాబాద్, సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** బ్యాంకులు నిరర్థక ఆస్తుల భారాన్ని తగ్గించుకునేందుకు రుణాల రద్దును ఒక వ్యూహంగా ఉపయోగించుకుంటున్నాయి. ఇందులో భాగంగా దేశంలోని బ్యాంకులు 2023 ఆర్థిక సంవత్సరంలో 2.09 లక్షల కోట్ల రూపాయల మేర మొండ బకాయిలను మాఫీ చేశాయి. ఈ విధంగా గత ఐదేళ్లలో బ్యాకింగ్ రంగం ద్వారా మొత్తం 10.57 లక్షల కోట్ల రూపాయల మేర మొండి బకాయిలను రద్దు చేయబడ్డాయి. సమాచార హక్కు చట్టం ద్వారా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందించిన సమాచారం ప్రకారం దేశంలోని అన్ని బ్యాంకులు 2023లో 2.09 లక్షల కోట్ల రూపాయలకు పైగా వివిధ సంస్థలకు సంబంధించి బ్యాంకులు ఇచ్చిన రుణాలు మొండి బకాయిలు కావడంతో వాటిని రద్దు చేవాయి. 2021లో 2,02,781 కోట్ల రూపాయలు, 2022లో 1,74,966 కోట్ల రూపాయలు, 2,09,144 కోట్ల రూపాయల మొండి బకాయిలు రద్దు చేయబడ్డాయి. రికవరీలను పరిశీలిస్తే 2021లో 30,104 కోట్ల రూపాయలు, 2022లో 33,534 కోట్ల రూపాయలు, 2023లో 45,548 కోట్ల రూపాయలు మాత్రమే బ్యాంకులు రికవరీ చేయగలిగాయి.

## రాష్ట్రంలో 25 స్థానాల్లో బిసి రాజ్యాధికార సమితి పోటీ

### బిసి రాజ్యాధికార సమితి అధినేత దాసు సురేశ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 14, ప్రభాతవార్త:** త్వరలో రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ రాజ్యాధికార సమితి 25 స్థానాల్లో తమ అభ్యర్థులను పోటీలో నిలుపుతున్నట్లు సమితి అధినేత దాసుసురేశ్ స్పష్టం చేశారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర



వివరాలు వెల్లడిస్తున్న బిసి రాజ్యాధికార సమితి అధినేత దాసు సురేశ్

కార్యాలయంలో ముఖ్యకార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి దాసు సురేశ్ మాట్లాడుతూ బీసీల ప్రాతినిధ్యం ఉన్న బలంగా ఉన్న స్థానాల్లో తప్పక ఎన్నికల బరిలో ఉంటామని అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని నిజామాబాద్ అర్బన్, కామారెడ్డి, సిరిసిల్ల, కోరుట్ల, జగిత్యాల, కరీంనగర్, జనగాం, ఆలేరు, హుస్నాబాద్, ముషీరాబాద్ లేదా సికింద్రాబాద్, సిద్దిపేట, పెద్దపల్లి, హుజురాబాద్, భూపాలపల్లి, వేములవాడ, పరకాల, వరంగల్ ఈస్ట్,భువనగిరి, సూర్యాపేట, మునుగోడు, గద్వాల్, దుబ్బాక, కల్వకుర్తి లేదా మహబూబ్‌నగర్ అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తామన్నారు.

# బిఆర్ఎస్‌లో చల్లారని అసమ్మతి

≫ పెండింగ్‌లో ఉంచిన విషయం తెలిసిందే. మెదక్ నియోజకవర్గంలో వరుసగా రెండు సార్లు విజయం సాధించి హాట్రిక్ దిశగా అడుగులు వేస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డికి అధిష్టానం మరోసారి అవకాశం కల్పిస్తూ మెదక్ అభ్యర్థిగా ప్రకటించారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన ప్రగతి శంఖారావ సభలో పద్మ తన బిడ్డ అని, మరోసారి ఆశీర్వదించాలని ముఖ్యమంత్రి కోరారు. అధిష్టానం ఆశీస్సులు ఉన్నప్పటికీ సొంత పార్టీ తిరుగుబాటు నేతల వ్యవహారం పద్మాదేవేందర్‌రెడ్డికి తలనొప్పిగా మారింది. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మెదక్ నియోజకవర్గం నుంచి తన కుమారుడు మైనంపల్లి రోహిత్ బరిలో ఉంటాడని ముందునుంచే ప్రకటించినప్పటికీ అధిష్టానం అవకాశం కల్పించకపోవడంతో ఆయన చేసిన వాఖ్యలు రాజకీయంగా దుమారం లేపాయి. అది అలా ఉంటే తన కుమారుడు మెదక్ బరిలో ఉంటే పలుమార్లు ప్రకటించారు. దీనికి తోడు పద్మాదేవేందర్‌రెడ్డిపై అసమ్మతితో ఉన్న ద్వితీయ శ్రేణి నాయకులు మైనంపల్లికి జై కొడుతున్నారు. పద్మ టికెట్‌పై పునరాలోచించాలని, లేదంటే తాము రెబల్‌గా పోటీ చేసి పద్మాదేవేందర్‌రెడ్డిని ఓడిస్తామని బహిరంగంగానే సవాల్ చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలతో పెద్దగా పోటీ లేకపోయినా సొంత పార్టీ నేతల తిరుగుబాటుతోనే పద్మాదేవేందర్‌రెడ్డి ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారు. మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్‌లో చేరి మెదక్ నుంచి తన కుమారుడు కాంగ్రెస్ అభ్యర్థిగా ఉంటాడని వార్తలు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాకపోయినా ఖచ్చితంగా బరిలో ఉంటాడని వారి సన్నిహితులు చెబుతున్నారు.

**సంగారెడ్డిలో కారు దిగుతున్న నేతలు...**

ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సొంతం చేసుకున్న ఏకైక నియోజకవర్గం సంగారెడ్డి. గత ఎన్నికల్లో ఇక్కడి నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా చింతా ప్రభాకర్ కాంగ్రెస్ అభ్యర్థి జగ్గారెడ్డిపై పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమిని చవి చూశారు. అయినప్పటికీ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకర్గ పర్యటనలు చేశారు. రానున్న ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ అభ్యర్థిగా చింతాకే అవకాశం కల్పిస్తూ అధిష్టానం టికెట్ కేటాయించింది. కానీ గత కొంత కాలంలో బీఆర్ఎస్ టికెట్ ఆశిస్తున్న నేతలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పట్నం మాణిక్యం, పులిమామిడి రాజు, ఆత్మకూరు నగేష్‌లు ఇక్కడి నుండి టికెట్ ఆశించి భంగపడిన నేతల్లో ఉన్నారు. చింతాకు టికెట్ కేటాయించడంపై తమ అసమ్మతి గళాన్ని వినిపిస్తున్నారు. అధిష్టానం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఇటీవలే పులిమామిడి రాజు బీజేపీ తీర్థం పుచ్చుకోగా, ఈ నెల 22న తన జన్మదిన వేడుకల సందర్భంగా భారీ కార్యక్రమాలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటించే విధంగా పట్నం మాణిక్యం పావులు కదుపుతున్నారు. మరో అసమ్మతి నేత ఆత్మకూరు నగేష్ అధిష్టానం ఆశీస్సులు తనకు ఉన్నాయని, ఎప్పుడు ఏదైనా జరగొచ్చని, బీఫారం వచ్చే వరకు అయినా టికెట్ తనకు లభించవచ్చనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**ఇంకా తేలని నర్సాపూర్ లొల్లి...**

రాష్ట్ర వ్యాప్తంగా రానున్న ఎన్నికల్లో పోటీ చేసే 115 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించిన అధినేత కేసీఆర్ మెదక్‌లోని నర్సాపూర్ నియోజకవర్గ అభ్యర్థి ఎంపికను పెండింగ్‌లో పెట్టారు. దీంతో రెండు పర్యాయాలు గెలుపొంది ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితంగా ఉండే ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పార్టీ తనకే అవకాశం కల్పిస్తుందని, సునితా లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదవులు అనుభవించి అధికారం కోసం బీఆర్ఎస్‌లో చేరారని అన్నారు. అటు మదన్‌రెడ్డి వర్గీయులు సునితా లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయిస్తే మూకుమ్మడి రాజీనామాలు చేస్తామంటూ హెచ్చరిస్తున్నారు. మదన్‌రెడ్డి వర్గీయులు ఇటీవల మంత్రి హరీష్‌రావు నివాసం వద్ద తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయగా, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కేటీఆర్‌ను తనకే అవకాశం కల్పించాలని కోరినట్లు తెలుస్తుంది. అయితే కాంగ్రెస్‌లో రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసిన వాకిటి సునితా లక్ష్మారెడ్డి టికెట్ హామీతోనే బీఆర్ఎస్‌లో చేరినట్లు ఆమె వర్గీయులు చెబుతున్నారు. ఆమె కూడా ఇటీవల మంత్రి కేటీఆర్‌ను కలిసి తన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరినట్లు సమాచారం. ఇద్దరు నేతలు టికెట్ తనకంటే తనకంటూ చేస్తున్న ప్రకటనలు నర్సాపూర్ రాజకీయాన్ని వేడెక్కిస్తున్నాయి. ఇప్పటికే సునితా లక్ష్మారెడ్డికే టికెట్ కేటాయిస్తున్నట్లు వార్తలు వస్తుండటంతో మదన్‌రెడ్డి ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సి ఉంది.

**పటాన్‌చెరులో తగ్గేదే లేదంటున్న నీలం మధు...**

సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు నియోజకవర్గంలో గత కొంత కాలంగా ప్రస్తుత ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, చిట్కుల్ సర్పంచి, బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్ మధ్య కోల్డ్ వార్ కొనసాగుతూనే ఉంది. మంత్రి హరీష్‌రావుకు అత్యంత సన్నిహితంగా ఉండే మహిపాల్‌రెడ్డి మూడవ సారి పార్టీ తనకే అవకాశం కల్పించిందని చెప్పినప్పటికీ, కేటీఆర్, కేసీఆర్ ఆశీస్సులతో తానే బరిలో ఉంటానని నీలం మధు ముదిరాజ్ గత కొంత కాలంలో పటాన్‌చెరు నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక బలగాన్ని ఏర్పరచుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించిన సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి మూడవ సారి గూడెం మహిపాల్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని ప్రకటించడంతో నీలం మధు వర్గీయులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అప్పటి వరకు అధిష్టానం తనకు అవకాశం కల్పిస్తుందని భావించిన నీలం మధు తన నిరసన గళాన్ని వినిపిస్తున్నారు. ముదిరాజ్‌ల సంఖ్య ఎక్కువ ఉన్నప్పటికీ ఒక్క సీటు కేటాయించకపోవడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యనరకమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా అధిష్టానం పునరాలోచించి ముదిరాజ్ (బీసీ) బిడ్డనైన తనకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. మంత్రి హరీష్‌రావు బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ తాను తగ్గేదే లేదంటున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. పార్టీ టికెట్ లభించకపోతే రెబల్‌గా పోటీ చేస్తారా లేదా వేరే ఏదైనా పార్టీని ఆశ్రయిస్తారా అని తెలియాల్సి ఉంది.

**క్రాంతికి ఎదురవుతున్న వర్గ పోరు...**

జర్నలిస్టు కోటాలో ఎమ్మెల్యే టికెట్ పొందిన చంటి క్రాంతి కిరణ్ సంగారెడ్డి జిల్లాలోని ఆందోల్ నియోజకవర్గంలో మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహాపై గెలుపొందారు. స్థానికత నినాదంపై ఆందోల్‌లో పాగా వేసిన క్రింతి కిరణ్ స్థానిక నేతలనే పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా తన సోదరుడు రాహుల్‌తో కలిసి భూకబ్జాలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. వీటిని పరిగణలోకి తీసుకొని క్రాంతి కిరణ్‌కు తిరిగి టికెట్ కేటాయించొద్దని సొంత పార్టీ నేతలే సూచించారు. కానీ తిరిగి టికెట్ కేటాయించడంతో బీఆర్ఎస్ నేతలు తమ అసమ్మతి గళాన్ని వినిపిస్తున్నారు. కొంత మంది నేతలు పార్టీని వీడుతుంటే మరికొందరు పార్టీలో ఉంటూ అసమ్మతి గళాన్ని వినిపిస్తున్నారు. అధిష్టానం పునరాలోచించాలని, లేకుంటే ఆందోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఓటమని తప్పదని సీనియర్ నాయకులే అభిప్రాయపడుతున్నారు. జిల్లాలో కేటాయించిన బీఆర్ఎస్ అభ్యర్థుల అసమ్మతి నేతలను జిల్లా ఇంచార్జి మంత్రి హరీష్‌రావుతో పాటు ముఖ్య నాయకులు బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ తమకు స్పష్టమైన హామీ కావాలని, కొన్ని నియోజకవర్గాల్లో ఖచ్చితంగా అభ్యర్థులను మార్చాలని పట్టు బడుతున్నట్లు తెలుస్తుంది. గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని పది స్థానాల్లో తొమ్మిది స్థానాలు గెలుపొందిన బీఆర్ఎస్ ఈ సారి పది స్థానాలను గెలిచి ముఖ్యమంత్రికి బహుమతిగా ఇస్తామని ఇంచార్జి మంత్రి హరీష్‌రావు పలు సంధర్భాల్లో ప్రకటించారు. కానీ పరిణామాల నేపథ్యంలో ఏం జరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.

# బన్నీని కలుస్తానని చెప్పిన షారూఖ్

బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ నటించిన తాజా చిత్రం'జవాన్' విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే రూ.500 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. అంతేకాదు ఈచిత్రానికి తెలుగు పరిశ్రమ నుంచి మంచి స్పందన వస్తోంది.. సెలబ్రిటీలు సినిమాను మెచ్చుకుంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జవాన్‌పై ప్రశంసలు కురిపించారు.. 'మీ కెరీర్‌లో ఇది అత్యుత్తమ చిత్రం. మీ స్టైల్‌లో భారతదేశాన్ని మొత్తం ఉర్రూతలూగించారు..





మిమ్మల్ని ఇలా చూడటం చాలా సంతోషంగా ఉంది.. ఇలాగే చూడాలని కోరుకుంటున్నా.. విజయ్ సేతుపతి ఎప్పటిలానే తన నటనతో ఆకట్టుకున్నారు అంటూ పోస్ట్‌చేశారు . దీంతో షారూఖ్ బదులిస్తూ.. మాటల్లో చెప్పలేనంత ఆనందం కలుగుతోంది... మీరు నాపై చూపించిన ప్రేమకు ఎంతో సంతోషం. మీ ట్వీట్‌తో జవాన్ విజయాన్ని రెండోసారి ఆస్వాదిస్తున్నా..అంటూ పేర్కొన్నారు. మీరు నటించిన పుష్ప సినిమాను మూడు రోజుల్లో మూడు సార్లు చూశాను... ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. వీలైనంత త్వరగా మిమ్మల్ని వ్యక్తిగతంగా కలిసి నా ప్రేమను తెలియజేస్తాను ..ఐలవ్‌యూ ..అంటూ షారూఖ్ పోస్ట్‌చేయటం ఇపుడు వైరల్ అయ్యింది.

# ఇచ్చిన మాట ప్రకారం.. 100 కుటుంబాలకు అండగా..

టాలెంటెడ్ హీరో విజయ్ దేవరకొండ హీరోగా నటించిన తాజా చిత్రం ఖుషి. ఈచిత్రం సక్సెస్ లో విజయ్ దేవరకొండ ఓ కీలక ప్రకటన చేయటం ఆసక్తిగా మారింది. తనపై ఇంత ప్రేమ చూపిస్తున్న దేవరకొండ ఫ్యామిలీకి ఒక రూ.లక్ష చొప్పున మొత్తం రూ.కోటిని తన రెమ్యూనరేషన్ నుంచి 100 కుటుంబాలకు అందిస్తానని మాటిచ్చారు.. మరి ఇచ్చిన మాట ప్రకారమే మొత్తం 100 కుటుంబాలకు కూడ ఆ మొత్తాన్ని తాను అందజేస్తున్నట్టుగా విజయ్ ఒక జాబితాను ఎంపిక చేసి పోస్ట్‌చేశారు. ఇది మీ కుటుంబాలకు ఆనందం కల్గిస్తుందని అనుకుంటున్నాను అని విజయ్ తెలిపారు.




# కార్తీ 'జపాన్' డబ్బింగ్ ప్రారంభం



వరుస హిట్స్‌తో దూసుకుపోతున్న కార్తీ తాజాగా రాజుమురుగన్ దర్శకత్వంలో అడ్వెంచరస్ థ్రిల్లర్ జపాన్ చిత్రంలో నటిస్తున్నారు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్‌పై ఎస్ఆర్ ప్రకాశ్‌బాబు , ఎస్ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.. కార్తీ పుట్టినరోజున విడుదలైన గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా డబ్బింగ్ పనులు ప్రారంభించారు.. కార్తీ తన పాత్రకు డబ్బింగ్ చెబుతున్న వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఈ వీడియో చాలా ఆకస్తికరంగా సాగింది. యూనిక్ కాన్సెప్ట్‌తో రూపొందుతోంది. ఇందులో ఆయన డిఫరెంట్ లుక్స్‌లో కన్పించను న్నారు.. కార్తీ సరసన అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటిస్తోంది. సునీల్ కీలకపాత్రలో నటిస్తున్నారు. దీపావళికి ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# 'ఉస్తాద్ భగత్‌సింగ్' హైదరాబాద్ షెడ్యూల్

పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్, హరీశ్ శంకర్‌ల సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం ఉస్తాద్ భగత్‌సింగ్... హైదరాబాద్‌లోనాన్‌స్టాప్ పవర్ ప్యాక్డ్ షెడ్యూల్‌తో సాగుతోంది.. మేకర్స్ రెండు వర్కింగ్ స్టిల్స్‌ను విడుదల చేయటం ద్వారా డబుల్ ట్రీట్‌అందించారు.. ఈ పోస్టర్లలో పవన్ ఖాకీడ్రెస్‌లో బ్లాక్ షేడ్స్‌తో మ్యాచోగా కన్పిస్తున్నారు.. ఒక పోస్టర్‌లో దర్శకుడు హరీశ్ శంకర్‌తో సీరియస్‌గా మాట్లాడుతున్నట్టు కన్పించింది.. మరో ఫొటోలో ఫెరోషియస్‌గా నడుచుకుంటూ వస్తున్నారు.. మైత్రీ మూవీమేకర్స్ నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

న్యూ ఫొటోషూట్: నేహాశెట్టి



vaartha.com

# 'ముత్తయ్య మురళీధరన్ బయోపిక్ '800' రిలీజ్ డేట్


లెజండరీ క్రికెటర్, టెస్ట్ క్రికెట్‌లో 800 వికెట్లు తీసిన ఏకైక బౌలర్ , శ్రీలంకకు చెందిన ముత్తయ్య మురళీధరన్ జీవిత చరిత్ర ఆధారంగా ఆయన బయోపిక్‌గా '800' రాబోతోంది. ఎంఎస్ శ్రీపతి దర్శకత్వం వహిస్తున్నారు. మురళీధరన్ పాత్రలో మధుర్ మిట్టల్ నటిస్తున్నారు. మరిమలర్ పాత్రలో మహిమా చౌదరి నటించింది. మూవీ ట్రైన్ మోషన్ పిక్చర్స్ పతాకంపై వివేక్ రంగాచారి నిర్మించారు. ఈ చిత్రం ఆలిండియా రిలీజ్ హక్కులున శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. వచ్చే నెల 6న చిత్రం విడుదల కానుంది. నిర్మాత మాట్లాడుతూ, తమిళ, తెలుగు, హిందీ భాష ల్లో ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. కాగా ముత్తయ్య మురళీధరన్ మాట్లాడుతూ నా బయోపిక్ తీస్తానని శ్రీపతి చెప్పినపుడు ఇష్టం లేదన్నానని, కానీ పట్టువీడ లేదని శ్రీలంక వచ్చారన్నారు రెండేళ్లు స్క్రిప్టు వర్క్ చేశాడని అన్నారు. ఆయన కమిట్‌మెంట్ చూసి ఓకే చెప్పానన్నారు. ప్రజలంతా ఈసినిమా చూస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. రిలీజ్ చేస్తున్న కృష్ణప్రసాద్‌కు థాంక్స్ అని తెలిపారు.



# 'ఏందిరా ఈ పంచాయతీ' టీజర్

వింటేజ్ లవ్‌స్టోరీ, ఎమోషనల్ డ్రామా ఏందిరా ఈ పంచాయతీ... అనే చిత్రం రాబోతోంది.. ప్రభాత్‌క్రియేషన్ బ్యానర్‌పై ప్రదీప్ కుమార్ ఎం. ఈ మూవీని నిర్మిస్తున్నారు.. ఈచిత్రం తో గంగాధర .టి. దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. భరత్, విషికా లక్ష్మణ్‌లు హీరో హీరోయిన్లుగా ఎంట్రీ ఇస్తున్నారు.. ఇది వరకు ఈచిత్రం నుంచి విడుదల చేసిన టైటిల్ లోగో, గ్లింప్స్, పాటలకు మంచి స్పందన వచ్చిం ది.. తాజాగా టీజర్‌ను విడుదల చేశారు. అన్నిరకాల ఎమోషన్స్, యాక్షన్, కామెడీ, లవ్, థ్రిల్లర్ జానర్‌లను చూపించారు. త్వరలోనే ఈచిత్రాన్ని రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.






# నందమూరి కళ్యాణ్‌రామ్ 'డెవిల్' ముచ్చట్లు

వైవిధ్యమైన సినిమాలు చేస్తూ తనదైనగుర్తింపు పొందిన టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్‌రామ్ తాజాగా నటిస్తున్న చిత్రం డెవిల్... పీరియాడిక్ స్పై థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. టైటిల్ వింటుంటేనే హీరో సినిమాలో విలన్స్‌ను ఏ రేంజ్‌లో ఓ ఆటాడుకుం టాడో అని తెలుస్తోంది. యాక్టర్ గా నందమూరి కళ్యాణ్‌రామ్‌లోని ఓ కొత్త కోణాన్ని



ఎలివేట్ చేయ నుందనే విషయం తెలుస్తోంది.. రీసెంట్‌గా విడుద లైన టీజర్‌తో ఈసినిమాపై అంచనాలు పెరిగాయి.. నవంబర్ 24న ఈచిత్రా న్ని ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. తాజాగా ఈచిత్రం నుంచి మాయే చేసే... అనే పాటను ఈనెల 19న విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు..అభిషేక్ నామా ఈ మూవీని డైరెక్టుచేస్తూ నిర్మించారు.. ఈ పాటను ఈనెల 19న విడుదలచేస్తున్నామని తెలిపారు.. ఇది ప్రారంభం మాత్రమేనని, ప్రేక్షకులకు మంచి మ్యూజికల్ జర్నీని మరపురాని అనుభూతిని ఇస్తుందని మేకర్స్ తెలిపారు.నందమూరి కళ్యాణ్‌రామ్, సంయుక్త అద్భుతమైన పెర్ఫామెన్స్ చేశారు. అభిషేక్ పిక్చర్స్ సంస్థ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.

# మ్యాడెస్ట్ ఎంటర్‌టైనర్ 'మ్యాడ్' సాంగ్



సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మునుపెన్నడూ చూడని తరహాలో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ 'మ్యాడ్' తో అలరించటానికి రెడీ అవుతోంది.. సూర్యదేవర నాగవంశీ సమర్పిస్తున్నారు.. ఈసినిమాతో సూర్యదేవర హారిక నిర్మాతగా పరిచయం అవుతున్నారు. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌పై సాయి సౌజన్య సహనిర్మాతగ వ్యవహరిస్తున్నారు. ఈ వినోదాత్మక చిత్రంలో నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్, శ్రీ గౌరీ ప్రియా రెడ్డి, అవంతిక సనీల్ కుమార్, గోపికా ఉద్యాన్ నటిస్తున్నారు.. భీమ్స్ సిసిరో లియో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నుంచి గురువారం 'ప్రౌడ్సే బోలో. ఐయామ్ సింగిల్' అనే గీతాన్ని విడుదల చేశారు. సాహిత్యం ఆకట్టుకుంది.. ఈచిత్రంతో కళ్యాణ్ శంకర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'హాయ్ నాన్న' మ్యూజికల్ ప్రమోషన్స్

నాచురల్‌స్టార్ నాని పాన్‌ఇండియా చిత్రం హాయ్ నాన్న.. మ్యూజికల్ ప్రమోషన్స్ గ్రాండ్‌గా ప్రారంభం కానున్నాయి..గురువారం మొదటి పాట సమయమా...ను విడుదల తేదీని అనౌన్స్‌చేశారు.. ఈనెల 16న ఈపాట విడుదల కానుంది. ఈసందర్భంగా ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. నాని చిరునవ్వుతో తన చేతులను విప్పి ఆనందంగా కన్పిస్తున్నారు. అందమైన పాటగా మ్యాజికల్ మెలోడీగా ఉంటుందని తెలుస్తోంది. నూతన దర్శకుడు శౌర్యువ్ దర్శకత్వం వహిస్తున్నారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల నిర్మిస్తు న్నారు..మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.బేబీ కియారా ఖన్నా కీలకపాత్రలో కన్పించ నుంది. ఈచిత్రం ఈ ఏడాది డిసెంబర్ 21న తెలుగు,తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.



# జిమ్‌లో బ్యూటీ లెగ్‌వర్కవుట్స్

కన్నడ హాట్‌బ్యూటీ రష్మిక మందన్న... తెలుగులో 'చలో' మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆపై వరుస ఆవకాశాలతో వెండితెరపై దూసుకు పోతున్న సంగతి తెలిసిందే. ఇపుడు ఆమె కు బాలీవుడ్ ఆఫర్లు కూడ వస్తున్నాయి. ఆయా సినిమాల కోసం ఆమె చాలా కష్టపడుతోందని తెలుస్తోంది. ఈ భామ ఫిట్నెస్ విషయంలో ఒకింత ఎక్కువ శ్రద్ధ చూపుతూనే ఉంది.. దీనికి సంబంధించిన ఒక వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ముఖ్యంగా జిమ్‌లో లెగ్‌వర్క వుట్స్ చేస్తూ కన్పించింది. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది..చెమటలు చిందించేందుకు ఆమె పడుతున్న కష్టం చూసి అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.





బ్యూటీ లవర్స్‌కి అన్నింటి కంటే అతిపెద్ద సమస్య అవాంఛితరోమాలే. నెలకోసారి పార్లర్‌కి వెళ్లి వాక్సింగ్ చేయించుకోవడం..

# పదినిమిషాల్లో బాడీ క్లీనింగ్..

**లేదంటే ఇంట్లోనే రకరకాల సాధనాలతో అవాంఛిత రోమాలను తొలగించుకోవడం.. తప్పించుకోలేని సమస్యగా మారుతుంది.**



అదంతా ఓ విసుగు వ్యవహారం. ఆ సమస్య.. విసుగును కట్ చేస్తుంది. ఈ హెయిర్ రిమూవల్ డివైస్. నొప్పి తెలియకుండా.. సమయమూ ఎక్కువ తీసుకోకుండా శాశ్వత పరిష్కారాన్ని అందిస్తుంది. ఈ లేజర్ హెయిర్ రిమూవల్ డివైస్.. అప్‌గ్రేడ్ వైర్షన్స్‌లో అందుబాటులోకి వచ్చింది. ఇది కేవలం 10 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతను మాత్రమే విడుదల చేయడంతో చర్మం కందిపోదు, ఎరుపెక్కదు. వీనిలో 5 లెవెల్స్ ఉంటాయి. అయితే సున్నితమైన భాగాలను బట్టి ఆ లెవెల్స్‌ని పెంచుకోవడం, తగ్గించుకోవడం మన చేతుల్లోనే ఉంటుంది. ఇందులో మాన్యువల్ మోడ్‌ని.. ప్రధానంగా బికినీ లైన్, అండర్ ఆర్మ్స్, వేళ్లు, పై పెదవి.. భాగాల్లో రోమాలను తొలగించడానికి ఉపయోగించాలి. దీనిలోని ఆటో మోడ్‌ని. చేతులు, కాళ్లు, పొట్ట, వీపు వంటి ఏరియాల్లో వెంట్రుకలను తొలగించడానికి యూజ్ చేయాలి. ఇది ఎరుపు, తెలుపు, గ్రే కలర్ వెంట్రుకలను తీయడానికి పనిచేయదు. ఇదికేవలం ఎనిమిది నిమిషల్లో మొత్తం బాడీని క్లీన్ చేయగలదు. అయితే ముందుగా షేవ్ చేసుకుని. ఆ తర్వాత ఈ డివైస్‌తో ట్రీట్‌మెంట్ తీసుకోవాలి. దీని వినియోగించే సమయంలో మెషిన్‌తో పాటు వచ్చే ప్రత్యేకమైన కళ్లజోడును ధరించడం మంచిది. సరిగ్గా నాలుగు వారాలపాటు.. దీని మెనూ బుక్‌ని ఫాలో అవుతూ ట్రీట్‌మెంట్ తీసుకుంటే సరిపోతుంది. ఈ డివైస్ ధర సుమారు 7,829 రూపాయలు, ఇలాంటి లేటెస్ట్ మోడల్స్‌ని కొనుగోలు చేసే ముందు రివ్యూలు చదివి.. ఆర్డర్ చేయడం మంచిది. ❑

# చిట్టితల్లి పెద్దరికం

**విన్నీ వాళ్లమ్మ ముఖంలో కంగారు, చిరు చెమటలు. ఆనందించాల్సిన సమయంలో ఎందుకా ఆందోళన? విసుగ్గానే అడిగాడు విన్నీ తండ్రి. 'ఆడదయి పుడితే తెలిసేది నా బాధ ఏంటో' విసురుగా వచ్చిన సమాధానం అర్థం కాక అయోమయంగా చూసాడు.**

విన్నీ రజస్వల అయ్యింది. మూడో తరగతి చదువుతున్న ఎనిదేళ్ళ విన్నీ రజస్వల అయ్యింది. ఇంత చిన్న వయస్సులో యుక్త వయస్సు రావడం.. విన్నీ తల్లికి మతిపోయింది. ఒకప్పుడు ఆడపిల్లలు 14 నుండి 16 సంవత్సరాలవయస్సు వస్తేనే చాపమీద కూర్చునే వాళ్లు, క్రమేపీ ఆ సగటు వయస్సు 13, అక్కడ నుండి 10 నుండి 8 సవత్సరాలు అయ్యింది. సరే, ఇప్పుడేంటి సమస్య? ఆడపిల్ల పెద్ద పిల్ల అయితే ఆనందించాలి కదా.

మరి ఎందుకు గగ్గోలు పెట్టడం అంటారా? విన్నీ అమ్మ గారి మాటల్లో విందాం. రండి.

'స్వయంగా బట్టలే సరిగ్గా వేసుకోవడమే చేతకాని చిన్నారికి ఒక్కసారిగా తన శరీరంలో వచ్చిన మార్పులు ఎలా అర్థం అవుతాయి? నెలసరి సమయంలో ఎలా జాగ్రత్తలు తీసుకోగలదు? పిల్లలతో కలిసి ఆడే పాడే వయస్సులో తమ ఒక్కసారిగా సాటివారి నుంచి వేరు కావడం మానసికంగా ఎటువంటి సమస్యలు తెచ్చి పెడ్తుందో? గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తెలియనితనంతో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవాలో? కళ్ళ నీరు పెట్టుకుంది విన్నీ అమ్మగారు. తన స్నేహితులందరూ చక్కగా ఆడుకుంటుంటే తనను మాత్రమే ఎందుకు 'బయటకు వెళ్ళోద్దు, ఇంట్లోనే ఉండు' అని అమ్మ ఎందుకంటుందో తెలియని పని మనస్సులో అమ్మ మీద కోపం పెరిగిపోతుంది.



చక్కగా రోజూ స్కూల్‌కి వెళ్లి, అన్ని తరగతులు వినే తనను, ఇప్పుడు నెలలో మూడు, నాలుగు రోజులు స్కూల్ మాన్పించి, ఎందుకు ఇంట్లోనే ఉండమంటున్నారా? నిన్నటి వరకు భుజాలపై చేతులు వేసుకొని ఆడుకొనే పక్కింటి నానితో కాస్త దూరంగా కూర్చొని ఆడుకో అని అమ్మ ఎందుకు చెప్పిందో? తనను చూసి క్లాస్‌లో బాయ్స్ ఎందుకు పకపక నవ్వుతున్నారో? అయోమయం బుజ్జి పాపలో ఆటలాడుకొనే పసితనంలో పెద్దరికం వస్తున్న ప్రతీ అమ్మాయిలోనూ కలిగే అనేక సందేహాలు, ప్రశ్నలు. ఋతుస్రావం ప్రారంభమయ్యే వారం ముందునుండే కడుపు ఉబ్బరం, తలనొప్పి, ఒళ్ళునొప్పులు, వెన్ను నొప్పి, మానసికంగా అల్లకల్లోలం ఉంటాయి. ఇటువంటి 'ప్రీమెన్ స్ట్రర్ సింద్రోమ్' ఇబ్బదులను చిట్టితల్లి ఎలా తట్టుకుంటుంది? మానసికంగా పరిపక్వత రాకుండానే శారీరక ఎదుగుదల సమస్యలనే తెస్తుంది. పది ఏళ్ల లోపలనే పిల్లల రజస్వల అవుతున్నారు అంటే వారిలో అధిక శాతం ఏదో ఒక చిన్న ఆరోగ్య సమస్యతో ఉన్నవారే అనేది నిపుణుల మాట. పీరియడ్స్ తొందరగా మొదలయితే 'పాలి సైస్టిక్ ఒవేరియన్ డిసీజ్' (పిసిఒడి) ముప్పు పెరిగే అవకాశాలు ఎక్కువ రుతుక్రమ సమయంలో తీవ్రమైన తలనొప్పి, ఊబకాయం, మదుమేహం, రొమ్ము, మూత్ర నాళ క్యాన్సర్లు, గుండె జబ్బులూ లాంటి సమస్యలు భవిష్యత్తులో వచ్చే అవకాశం ఉంది. చిన్న వయస్సులోనే రజస్వల కావడం వలన కలిగే మొదటి నష్టం ఎముకల పెరుగుదల నెమ్మదించడం, ఎత్తుగా బలంగా ఎదగాల్సిన పిల్లలో వృద్ధి కుంటుపడటం.



ఒక పరిశోధన ప్రకారం గ్రామీణ ప్రాంత అమ్మాయిలు కంటే సిటిలలో పెరిగే ఆడపిల్లలే చిన్న వయస్సులోనే రజస్వల అవుతున్నారు. కారణాలు వెతికితే అడుగడునా కన్పిస్తున్నాయి. తినే ఆహారం, త్రాగే ద్రవాలు, ఆహారం నిల్వ చేసే బాక్సులు, ఇంటర్నెట్ ఇవన్నీ కూడా కారణాలే అంటే ఆశ్చర్యం కలుగుతుంది. పిసిబిడ్డల్లో నిద్రలేమి కూడా చిన్నారుల్లో ఈ సమస్యకు ఒక కారణం తెలిస్తే ముక్కున వ్రేలు వేసుకోవాలి. ప్రోటీన్ ఆహారం కోసం చికెన్ పై ఎక్కువ ఆధారపడి, వారానికి రెండుసార్లు కంటే ఎక్కువగా తీసుకోవడం మరొక కారణం బయటకు వెళ్లిన ప్రతిసారీ స్నాక్స్‌గానో, మెయిన్ కోర్స్‌గానో చికెన్‌ను పిల్లలు ఇష్టపడి తింటారు. పిల్లలు అడిగింది కొని ఇవ్వడం పెద్దల ఆనందం కూడా. అందేంటి చికెన్ మంచిదేగా? అంటారా! నిజమే, చికెన్ మంచిదే కానీ ఆ చికెన్ ఇచ్చే కోడిపిల్ల ఎదిగే క్రమంలోనే ఇబ్బంది. కోడి వేగంగా ఎదగడం కోసం ఇచ్చే మందులు ఆ చికెన్‌తో పాటే పిల్లల శరీరం లోనికి ప్రవేశిస్తున్నాయి. వాటి వలన ఈస్ట్రరోజన్ హార్మోన్స్‌లో అసమతుల్యత ఏర్పడి 'ఎండో క్రైన్ డిస్ రెప్టర్స్'కు కారణాలు అవుతున్నాయి. పాలు పరిపూర్ణ ఆహారం అని చిన్నప్పటి నుంచి చదివి, చదివి పిల్లల ఆరోగ్యం కోసం పాలు త్రాగిస్తూ ఉంటాం. కానీ ఆవులు, గేదెలకు పాలు పడటం కోసం 'ఆక్సిటోసిన్' అనే ఇంజెక్షన్ సాధారణంగా ఇస్తూ ఉంటారు. ఆ పాల ద్వారా ఆ మందు పాప శరీరంలో ప్రవేశించి హార్మోన్స్ వ్యవస్థను పాడు చేస్తుంది. స్కూల్‌కి వెళ్ళే పిల్లలకు లంచ్ బాక్స్ ఇవ్వడం సర్వసాధారణం. అయితే ఆ లంచ్ బాక్సే మన పిల్లల ఇబ్బందులకు కారణం అని ఊహించగలమా? Bisphenol-A సమ్మేళనాలు ఆ ప్లాస్టిక్ బాక్స్ తయారీలో ఉంటే ఆ ప్లాస్టిక్ బాక్స్ పెట్టిన ఆహారంలో బిపిఎ కెమికల్స్ చేరి, చిన్నారులు తక్కువ వయస్సులోనే ఋతుస్రావం అవడానికి అధికా కారణం అవుతుంది. ఆవుపాలు ఉత్పత్తికి కారణమయ్యే 'రీ కాంబినెంట్ బోవిన్ సోమా టోట్రరోపిన్ (ఆర్‌ఎస్‌బిటి) ప్రోటీన్ కూడా ఈ చిన్న వయస్సు రజస్వలకు కారణం అంటే నమ్మబుద్ధి కాదు. ఇప్పుడు నెట్ సహాయంతో ఫోన్ ద్వారా చదువుకోవడం, ఆన్లైన్ క్లాసులు వినడం కామన్ అయిపోయింది. కొన్ని సార్లు స్మార్ట్ ఫోన్ చేసే మాయాజాలం వలన తెలియకుండానే పసిపిల్లలు అడల్ట్ కంటెంట్ ఎక్కువగా చూడటం వలన పిట్యూటరీ గ్రంథిపై ప్రభావం చూపి, లైంగిక ప్రేరేపణకు గురి అవుతారు. అప్పుడు ఈ గ్రంథి హార్మోన్స్ విడుదల చెయ్యడం వలన కూడా యుక్త వయస్సు వేగంగా వచ్చేస్తుంది. నిజానికి పిల్లలలో ఈ చిన్న వయస్సు పెద్దరికాన్ని మనం కాస్త జాగ్రత్తగా గమనిస్తే ఈ సమస్యను అరికట్టవచ్చు. మనం మన చిన్నారులను గమనించాల్సిన విషయాలు. వారిలో ఆందోళన కనపడినా, చంకలలో రోమాలు పెరుగుదల చూసినా, ఒకసారిగా పొడుగు పెరిగిన, శరీర బరువు ఒక్కసారి పెరిగినా, తగ్గినా.. ఇటువంటి 'ప్రీ కోసియస్ ప్యూబర్టి' లక్షణాలను గమనించగానే వైద్యులను సంప్రదించడం వలన చిన్న వయస్సులోనే వచ్చే ఇబ్బందును అధిగమించవచ్చు. బిపిఎ రహిత బాక్సులు వాడడం, చిట్టిముత్యాలను జాగ్రత్తగా గమనించడం మర్చిపోవొద్దు. చిట్టితల్లులకు వారి బాల్యాన్ని జుర్రుకోనిద్దాం. భవిష్యత్తు మహారాణులను స్వేచ్ఛగా ఎగురనిద్దాం.

- జి.వి. శ్రీనివాస్

# జీవితం సంతృప్తిగా..



**బతకడం వేరు,** జీవించడం వేరు. బతకడంలో ప్రాణం మాత్రమే ఉంటుంది. సంతృప్తి చెందిన జీవితంలో అనుభూతి ఉంటుంది. ఒదిగి వుండటం తెలిసిన వాళ్లకే ఎలా అధిపత్యం చేయాలో తెలుస్తుంది. అన్నీ కోల్పోయినా ఆత్మ విశ్వాసం కోల్పోకూడదు. అదోక్కటే ఉంటేచాలు మనం కోల్పోయిన వాటన్నీంటిన తిరిగి దక్కించుకోవచ్చును. మనల్ని గుర్తించాల్సిన అవసరం ప్రపంచానికి లేదు. మనలో ఏముందో ప్రపంచం గుర్తించేలా చేసుకోవాల్సిన బాధ్యత మన మీదే వుంది. అపుడే అది మనకు జోహార్లు అర్పిస్తుంది. మీరు తప్పు చేసినపుడు మీ తప్పును ఒప్పుకోండి. ఆ విషయంలో ప్రశ్నించినపుడు వివరణ ఇవ్వండి. మీకు సందేహం ఏర్పడినపుడు విమర్శించకండి.

ఎదుటివారి ఆలోచనల్ని గౌరవించకపోయినా పరవాలేదు. కాని అపహాస్యం చేయకండి. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక గొప్పతనం ఉంటుంది. మనకు దాన్ని చేసే గుణం ఉండాలి. అభినందించే మంచి మనసు కూడ ఉండాలి.మీరు చేరే గమ్యం, మార్గంలో ఎవరిని పూర్తిగా నమ్మకండి నిన్నుతప్ప. ఎవరి మీద ఆధారపడకండి. మీ ఆత్మవిశ్వాసంతో నడిచే సామర్థ్యం కలిగివుండాలి. పగిలిన అద్దాన్ని అతికించలేని అసహాయతను తలచుకొని రోధించటం కంటే సంస్కృతి నుంచి విసిరేసిన అద్దం అందాన్ని బతుకునిండా నింపుకోవడమే జీవితం. జీవితమనే వృక్షానికి కాసే పండ్లు అధికారం, సంపద అయితే ఆత్మీయులు, స్నేహితులు ఆ వృక్షానికి వేర్లు లేకపోయినా చెట్టు బతుకుతుంది. కాని వేర్లు లేకపోతే బతకలేదు. విజయం గొప్పది కాదు. సాధించినవాడు గొప్ప, బాధపడటం గొప్పకాదు, బాధను తుట్టకోవడం గొప్ప, బాంధవ్వాలు గొప్పకాదు, వాటిని నిలబెట్టేవాడు గొప్ప. మీ కోసం బతకడంలో మీకొక్క ఆనందం మాత్రమే ఉంటుంది. మిమ్ము ప్రేమించే వారి కోసం బతకడంలో మీ జీవితమే ఉంది.మాట అనేది, కంటిలో నలుసు కంటిని నలపకుండా తీయాలి. మనిషిని బాధపెట్టకుండా మాట వుండాలి. చెప్పవలసినవి సున్నితంగా చెప్పాలి. మనిషి మనసు అద్దం లాంటిది. దుమ్ముపడితే తూడవచ్చు. మనసు, అద్దం పగిలితే ఎంత ప్రయత్నించినా అతకదు. మాట మనుషులను దగ్గరకు చేస్తుంది. అదే మాట మనిషికి దూరం చేస్తుంది. మరచిపో, క్షమించు అన్న సూత్రం మానసిక శాంతికి దివ్వఔషధంగా పనిచేస్తుంది.మనల్ని అవమాన పరచిన వ్యక్తిపట్ల, మనకు కీడు చేసిన వ్యక్తి పట్ల, మన మనసులో చెడుభావం మసలుతూ ఉంటుంది. సంతోషమనేది నీవు కొనసాగించే సంబంధాల నుండో, నీవు చేసే ఉద్యోగం నుండో, నీ దగ్గర ఉన్న డబ్బు నుండో రాదు. అదీ మీ వద్దనే ఉంటుంది. ❑

# మట్టి గణపతినే పూజిద్దాం!



**ఓంకార స్వరూపమే గణతి**

స్వరూపం. ఓంకారానికి మరోపేరు ప్రణవనాదం. ఆ ప్రణవనాద స్వరూపుడు విఘ్నేశ్వరుడు. నిందలను తొలగించి ముక్తిని ప్రసాదించే గణనాధుడిని భక్తిశ్రద్ధలతో కొలిస్తే ఆయన అనుగ్రహం తప్పకుండా లభిస్తుంది. విఘ్నగణాలను ఆయన తన ఆధీనంలో ఉంచుకొని భక్తుల అవిఘ్నములను తొలగించి శుభాలను ప్రసాదిస్తూ ఉంటాడు. త్రిమూర్తులు తరువాత విశేషంగా పూజలందుకునే దైవం వినాయకుడు, ఏ పూజయినా, ఏ కార్యక్రమమైనా నిర్విఘ్నంగా పూర్తి కావడానికి విఘ్నేశ్వర పూజతోనే ఆరంభమవుతుంది. ప్రతి శుభ కార్యంలోనూ తొలిసారిగా ఆరాధింపబడే దైవం వినాయకుడు. గణపతిని కొలిచేవారికి కార్యసిద్ధి అవుతుందని, గొప్పబుద్ధి కలుగుతుందని చెబుతారు. ఏ విధంగా చూసినా వినాయకుడు అందరికీ ఇష్టమైన దైవం. భాద్రపద శుక్లపక్షం చవితినాడు వినాయకుని ప్రతిమను ప్రతిష్ఠించి తొమ్మిది రోజులు భక్తిభావంతో పూజించిన తరువాత విగ్రహాలను నదులలో, చెరువులలో నిమజ్జనం చేయడం ఆనవాయితీ. ఈ విగ్రహాలను తయారుచేయడంలో రసాయనాలతో కూడిన రంగులు వాడడం వల్ల జలాశయాలు కలుషితం అవుతున్నాయి. దాంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించాలి. ఇళ్లలో, కాలనీలలో ప్రతిష్ఠించే వినాయక విగ్రహాలను సాధ్యమైనంత వరకు చిన్నవిగా ఉండేటట్లు చూడాలి. గణేష్ విగ్రహాలు పోటీపడి భారీస్థాయిలో ప్రతిష్టించి, మైకులలో చుట్టుపక్కలవారికి ఇబ్బంది కలిగించకుండా జాగ్రత్తలు తీసుకుంటే మంచిది. మట్టి విగ్రహాలను పసుపు, కుంకుమ, పూలతో అలంకరిస్తే అవి చూడముచ్చటగా ఉంటాయి. విగ్రహాలను నిమజ్జనం చేసినప్పుడు నీటిలో పూర్తిగా మునిగిపోవాలి. అప్పుడే నిమజ్జనకు అర్థం. పరమార్థం. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని రంగులు ఉపయోగించని విగ్రహాలను ప్రతిష్టించాలి. జలాశయాలు, నీటి వనరులు కలుషితం కాకుండా, ఆర్భాటాలకు దూరంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను సమృద్ధిగా పండుతాయని మన పురాణాలు చెబుతున్నాయి. అందుకే నీటిలో సులభంగా కరిగిపోయే మట్టి విగ్రహాలనే పూజించాలి. పర్యావరణాన్ని మనమే పరిరక్షించుకోవాలి. పోలీసు అధికారులు సూచించిన నియమనిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ వినాయకచవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి.



- కాయల నాగేంద్ర,

ఆధ్యాత్మికం

# నిమ్మకాయ బెల్లం పచ్చడి..

నిమ్మకాయలు- పది,
బెల్లం-అరకప్పు, జీలకర్ర-నాలుగు టీస్పూన్లు, ఎండుమిర్చి-ఇరవై,
ఉప్పు- రుచికిసరిపడా.

**తయారీ విధానమిలా!...**

- నిమ్మకాయలను నాలుగు ముక్కలుగా కట్‌చేయాలి. ముక్కల్లో ఉన్న గింజలన్నింటినీ తీసేయాలి (గింజలు ఉంటే పచ్చడి చేదుగా వస్తుంది).



- నిమ్మకాయ ముక్కలు, జీలకర్ర వేసికచ్చాపచ్చాగా పేస్టుచేయాలి.
- ఎండుమిర్చి, బెల ంను కలిపి పొడిచేయాలి.

ఇప్పుడు నిమ్మకాయ పేస్టులో ఎండుమిర్చి పొడి, రుచికి సరిపడా ఉప్పువేసి కలపాలి.

- తాలింపు కావాలంటే వేసుకోవచ్చు. తాలింపులేకపోయినాబావుంటుంది.
- ఈ చట్నీని వెంటనే కూడా తినవచ్చు. కానీ రెండుమూడు రోజులు మాగాక మరింత రుచిగా ఉంటుంది.
- ఇడ్లీ, దోశ, పరాటా, చపాతీ, అన్నంలోకి ఈ చట్నీ చాలా బావుంటుంది.

**చెలిచిట్కా**



లెదర్ బ్యాగులను అరటి తొక్కలతో రుద్ది పొడివస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# పిల్లలకు దాచడం నేర్పాలి

**పిల్లల్ని గారా బంగా చూసు కోవడమంటే అడిగిందల్లా కొనివ్వడం కాదు. ఆర్థిక క్రమశిక్షణ కూడా నేర్పాలి. పొదుపు, మదుపు అంటే ఏంటో చెప్పాలి. బళ్లో నేర్పని పాఠాలివి**



- చిన్న వయసులో డబ్బు విషయాలు పిల్లలకి అర్థం కాకపోవచ్చు. అయినా సరే, క్రమం తప్ప కుండా వారితో పొదుపు చేయించండి. అలవాటు పడతారు. బంధువులు, సన్నిహితులు డబ్బు రూపంలో ఇచ్చిన మొత్తాన్ని వారి అవసరాలకు ఎలా ఉపయోగించవచ్చో చెప్పాండి.
- పిల్లలకి డబ్బంటే ఏంటో తెలియకపోయినా దానికోసం ఆరాటపడుతుంటారు. అందుకే కాస్త ఊహ తెలిసినప్పటినుంచే కిడ్డీ బ్యాంకులో ఎలా దాచుకోవాలో చెప్పాలి. ఇంకాస్త పెద్దయ్యాక వీధి చివర పోస్టాఫీసులో పొదుపు ఎలా చేయొచ్చో చూపించొచ్చు. వారు దాచుకున్న మొత్తాలతోనే చిన్న చిన్న అవసరాలను తీర్చండి. అలా చేస్తే దీర్ఘకాలంలో తమకునచ్చినవి అలా కొనుక్కోవడానికి ప్రణాళిక వేసుకుంటారు. తమ అవసరాలు తామే తీర్చుకునేలా డబ్బుని రూపాయి రూపాయీ పోగేసుకునేలా ఉత్సాహపరచండి. వారికి అదెంతో సంతృప్తినిస్తుంది. పైగా ఎవరిమీదా ఆధారపడని వ్యక్తిత్వం అలవడుతుంది.
- పిల్లలకు ఖర్చు పెట్టడమే కాదు.. వాటిని ఆదా చేయడమూ తెలియజేయాలి. వారి స్థాయికి తగ్గ డబ్బులు ఇచ్చి.. కొన్ని వస్తువులు చెప్పి బడ్జెట్ వేయమనండి. దానిలో పొదుపుకీ స్థానం ఇవ్వమని చెప్పండి. దానికో ఖాతానూ రాసుకోమనండి. తేదీల వారీగా ఎంత మొత్తం దాస్తున్నారో లెక్కుంటుంది మరి. దీనివల్ల వారికి కచ్చితత్వం అలవడుతుంది. ❑

# హెన్నా ఎలా పెట్టుకుంటున్నారు?

**ఈ రోజుల్లో జుట్టు పోషణకు, తెల్ల వెంట్రుకలు కనిపించకుండా చేసేందుకు గోరింటాకుని తలకు ఎక్కువగా పెడుతున్నారు. ఇంతకీ దీన్నెలా పెట్టుకోవాలో తెలుసా?**

❖ తలస్నానం చేసి ఆరుబటెట్టుకున్న జుట్టుకే హెన్నాను పట్టించాలి. చాలామంది మురికి తలమీద ప్యాక్ వేస్తుంటారు. ఇలా చేయడం వల్ల ప్రయోజనాలకంటే సమస్యలే ఎక్కువగా వస్తాయి.

❖ ముందుగా టీ/కాఫీ డికాక్షన్‌ని మరిగించి పెట్టుకోవాలి. ఇప్పుడు కప్పు చొప్పున మెహెందీ పౌడర్, మందారాకుల పొడిని అందులో వేసి కలపాలి. రెండు గంటల తర్వాత దీనికి కోడిగుడ్డులోని తెల్లసొన చేర్చి బాగా గిలకొట్టి ఈ మిశ్రమాన్ని తలకు పట్టించాలి. అరగంటయ్యాక చల్లటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. మర్నాడు గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి. మీరు కోరుకున్న ఫలితం దక్కుతుంది.



❖ గోరింటాకు జుట్టుకి పోషణ అందిస్తుంది. రంగు మారకుండా, జుట్టు రాలకుండా చేస్తుంది. అలాగని దీన్ని నేరుగా తలకు పెడితే మాడు పొడిబారి, చుండ్రు సమస్య తలెత్తొచ్చు. అందుకే, కురులను మృదువుగా మార్చే మెంతులు, పెరుగు, మందారపొడి వంటివేటినైనా జత చేయండి.

❖ కప్పు బీట్‌రూట్ రసంలో పావు కప్పు హెన్నా పొడి,చెంచా ఆలివ్ నూనె, చెంచా నిమ్మరసం, అరచెంచా సెనగపిండి కలిపి మూడు గంటలు నానబెట్టండి. తర్వాత బాగా కలిపి తలకు పూత వేస్తే సరి. నలభై నిమిసాల త్వాత నీళ్లతో కడిగేసి గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఈ పదార్థాల్లో ఉండే పోషకాలు జుట్టుని ఆరోగ్యంగా ఉంచుతాయి. తగిన పోషణ అందించి నిగనిగలాడేలా చేస్తాయి. ❑




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-195/6, Kanteshwar, Nizamabad-503001, RNI No. 64862/96, Editor : *Damerla Sai Baba, *responsible for selection of news under the PRB Act.